


తెలుగు జాతీయ దినపత్రిక

# అక్షర విజేత

నిజం నిర్భయం నిష్పక్షం

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక




హైదరాబాద్ సంపుటి:05 సంచిక :01 ఎడిటర్ : బి. అనిల్ కుమార్ పేజిలు : 12, వెల. 6రూ/ బుధవారం- 03 - సెప్టెంబర్- 2025

## డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌కు మంత్రి నాదెండ్ల బర్త్‌డే విషెస్



- నేడు పవన్ కల్యాణ్ జన్మదినం
- సోషల్ మీడియాలో స్పందించిన మంత్రి నాదెండ్ల
- సమాజం పట్ల పవన్‌కు చెక్కుచెదరని బాధ్యత ఉందంటూ ప్రశంస
- రాష్ట్రాభివృద్ధి, యువత భవిష్యత్తు కోసం పవన్ తపన పడతారని వ్యాఖ్య
- పవన్‌కు ఆయురారోగ్యాలు ఇవ్వాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నానన్న మనోహర్

## అల్పపీడనం ఎఫెక్ట్.. తెలుగు రాష్ట్రాల్లో భారీ వర్షాలు

**వాయువ్య బంగాళాఖాతంలో అల్పపీడనం ప్రభావంతో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లోని పలు జిల్లాల్లో భారీ వర్షాలు పడే అవకాశం ఉందని వాతావరణ శాఖ అధికారులు తెలిపారు.**

**భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు జాగ్రత్తగా ఉండాలని అధికారులు సూచించారు.**



అమరావతి, హైదరాబాద్, : వాయువ్య బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడిందని.. దీంతో రాబోయే 24 గంటల్లో అదే ప్రాంతంలో మరింతగా బలపడే అవకాశం ఉందని ఆంధ్రప్రదేశ్ విపత్తుల నిర్వహణ సంస్థ ఎండీ ప్రఖర్ జైన్ తెలిపారు. ఆ తర్వాత 24 గంటల్లో పశ్చిమ వాయువ్య దిశ నుంచి ఒడిశా మీదుగా అల్పపీడనం కదిలే అవకాశం ఉందని.. దీని ప్రభావంతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో భారీ వర్షాలు పడే అవకాశం ఉందని తెలిపారు. ఇవాళ(మంగళవారం) శ్రీకాకుళం నుంచి ఏలూరు జిల్లా వరకు అక్కడక్కడ మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వెల్లడించారు ప్రఖర్ జైన్. కృష్ణా, ఎన్టీఆర్, గుంటూరు, బాపట్ల, పల్నాడు జిల్లాల్లో అక్కడక్కడ తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని వివరించారు.

## చనిపోయిన నా తల్లిని రాజకీయాల్లోకి లాగారు

- కాంగ్రెస్ నీచమనస్తత్వంపై ఆగ్రహం వ్యక్తం చేసిన ప్రధాని
- చనిపోయిన తన తల్లిని కూడా రాజకీయాల్లోకి లాగారని, తన తల్లికి రాజకీయాలతో ఎలాంటి సంబంధం లేదన్నారు.
- మీ ఆశీర్వాదంతో ఆ బాధ నుంచి బయటపడగలను."




ఢిల్లి : తన తల్లిపై చేసిన రాజకీయ విమర్శలపై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఆవేదన వ్యక్తం చేశారు. చనిపోయిన తన తల్లిని కూడా రాజకీయాల్లోకి లాగారని, తన తల్లికి రాజకీయాలతో ఎలాంటి సంబంధం లేదన్నారు. ప్రతి తల్లినీ కాంగ్రెస్, ఆర్‌జేడీ అవమానించిందని ప్రధాని మోదీ దుయ్యబట్టారు. మిగతా..2లో

## పవన్ కల్యాణ్ కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన విజయసాయిరెడ్డి



- నేడు పుట్టినరోజు జరుపుకుంటున్న పవన్ కల్యాణ్
- సోషల్ మీడియా వేదికగా స్పందించిన మాజీ ఎంపీ విజయసాయి
- ఆయురారోగ్యాలతో దేశానికి సేవ చేయాలని ఆకాంక్ష

జనసేన అధినేత, ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ పుట్టినరోజు సందర్భంగా రాజకీయాలకు అతీతంగా

# రేవంత్ రెడ్డికి హైకోర్టులో ఊరట

- 2021 నాటి రాజ్‌భవన్ ముట్టడి కేసులో కీలక పరిణామం
- వ్యక్తిగత హాజరు నుంచి మినహాయింపు ఇస్తూ హైకోర్టు ఆదేశాలు
- కేసు కొట్టివేయాలంటూ హైకోర్టును ఆశ్రయించిన రేవంత్
- కౌంటర్ దాఖలు చేయాలని పబ్లిక్ ప్రాసిక్యూటర్‌కు ఉన్నత న్యాయస్థానం సూచన
- తదుపరి విచారణ అక్టోబర్ 7వ తేదీకి వాయిదా




తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి హైకోర్టులో పెద్ద ఊరట లభించింది. నాలుగేళ్ల క్రితం నమోదైన ఒక కేసులో వ్యక్తిగతంగా కోర్టుకు హాజరుకావాల్సిన అవసరం లేదని న్యాయస్థానం స్పష్టం చేసింది. ఈ మేరకు ఆయనకు మినహాయింపు ఇస్తూ మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. వివరాల్లోకి వెళితే, 2021లో ఏఐసీసీ ఇచ్చిన పిలుపు మేరకు అప్పటి పీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ శ్రేణులు రాజ్‌భవన్ ముట్టడి కార్యక్రమం చేపట్టాయి. ఈ ఘటనపై సైఫాబాద్ పోలీసులు రేవంత్ రెడ్డితో పాటు పలువురిపై వివిధ సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు. అప్పటి నుంచి ఈ కేసు నాంపల్లిలోని ప్రజాప్రతినిధుల కోర్టులో విచారణ దశలో ఉంది. ప్రస్తుతం ముఖ్యమంత్రిగా ఉన్న రేవంత్ రెడ్డి,

## బీఆర్ఎస్ నుంచి కవిత సస్పెన్షన్

- బీఆర్ఎస్ నుంచి కవిత సస్పెన్షన్
- కవిత తీరు పార్టీకి నష్టం కలిగిస్తోందని ప్రకటన



హైదరాబాద్: భారత రాష్ట్ర సమితి సంచలన నిర్ణయం తీసుకుంది. పార్టీ అధినేత, మాజీ సీఎం కేసీఆర్? కుమార్తె ఎమ్మెల్సీ కవితను పార్టీ నుంచి సస్పెండ్? చేస్తున్నట్లు ప్రకటించింది. పార్టీ వ్యతిరేక కార్యకలాపాలను తీవ్రంగా పరిగణిస్తూ ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపింది. ఈ మేరకు బీఆర్?ఎస్? ప్రధాన కార్యదర్శులు సోమ భరత్?కుమార్?, మిగతా..2లో

## పాకిస్థాన్‌కు మద్దతిచ్చినందుకు భారత్ మమ్మల్ని అడ్డుకుంటోంది

- భారత్‌పై తీవ్ర ఆరోపణలు చేసిన అజర్‌బైజాన్
- ఎస్సీఓలో పూర్తి సభ్యత్వాన్ని భారత్ అడ్డుకుంటోందని ఆరోపణ
- పాకిస్థాన్‌తో స్నేహం వల్లే భారత్ ప్రతీకార చర్యలు
- భారత్‌పై పాక్ విజయం సాధించిందన్న అజర్‌బైజాన్ అధ్యక్షుడు
- 'ఆపరేషన్ సిందూర్' సమయంలో పాకిస్థాన్‌కు బాకు మద్దతు



ఢిల్లి : భారతదేశం తమపై ప్రతీకార చర్యలకు పాల్పడుతోందని అజర్‌బైజాన్ సంచలన ఆరోపణలు చేసింది. పాకిస్థాన్‌తో తమకున్న సన్నిహిత సంబంధాల కారణంగానే అంతర్జాతీయ వేదికలపై భారత్ తమను లక్ష్యంగా చేసుకుంటోందని ఆరోపించింది. షాంఘై సహకార సంస్థ (ఎస్సీఓ)లో తమ పూర్తిస్థాయి సభ్యత్వాన్ని భారత్ ఉద్దేశపూర్వకంగా అడ్డుకుంటోందని అజర్‌బైజాన్ మీడియా పేర్కొంది. మిగతా..2లో

## వాయువ్య బంగాళాఖాతంలో అల్పపీడనం... రానున్న 24 గంటల్లో మరింత బలపడే అవకాశం

- ఒడిశా మీదుగా పశ్చిమ వాయువ్య దిశగా పయనించే అవకాశం
- ఉత్తరాంధ్ర జిల్లాల్లో నేడు మోస్తరు నుంచి భారీ వర్షాల అంచనా
- సముద్రంలోకి వేటకు వెళ్లవద్దని మత్స్యకారులకు సూచన
- లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని హెచ్చరిక



ఆంధ్రప్రదేశ్‌కు వాతావరణ శాఖ కీలక హెచ్చరిక జారీ చేసింది. వాయువ్య బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడిందని వెల్లడించింది. దీని ప్రభావంతో రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో, ముఖ్యంగా ఉత్తర కోస్తా జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది. ప్రజలు, అధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచించింది. వాయువ్య బంగాళాఖాతంలో కేంద్రీకృతమైన ఈ అల్పపీడనం రానున్న 24 గంటల్లో అదే ప్రాంతంలో మరింత బలపడనుందని వాతావరణ నిపుణులు అంచనా వేస్తున్నారు. ఆ తదుపరి 24 గంటల్లో ఇది పశ్చిమ-వాయువ్య దిశగా కదులుతూ ఒడిశా మీదుగా ప్రయాణించే అవకాశం ఉందని పేర్కొన్నారు. మిగతా..2లో

## రూ.2 కోట్ల వ్యయంతో 136 పాఠశాలలకు నాణ్యమైన భోజనం



- డిసెంబర్ నాటికి జిల్లాలో 33 కిచెన్లు ఏర్పాటు చేస్తామని వెల్లడి
- పనితీరును బట్టి రాష్ట్రవ్యాప్తంగా అమలు చేస్తామన్న మంత్రి
- విద్యార్థులతో నేరుగా మాట్లాడి సమస్యలు తెలుసుకున్న లోకేశ్

అమరావతి : ఆంధ్రప్రదేశ్‌లో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు అందించే మధ్యాహ్న భోజన పథకంలో సరికొత్త శకం మొదలైంది. దేశంలోనే తొలిసారిగా కడప జిల్లా, కమలాపురం నియోజకవర్గంలోని సీకే దిన్నె మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల మిగతా..2లో

## అమరావతి పనులు వేగవంతం..

# రాజధాని ప్రాజెక్టులకు ఎస్పీవీ ఏర్పాటు

- రాజధాని ప్రాజెక్టులకు ఎస్పీవీ ఏర్పాటు
- అర్బన్ డిజైన్లు, ఆర్కిటెక్చరల్ గైడ్ లైన్స్ నోటిఫికేషన్ కు ఆమోదం
- కన్వెన్షన్ సెంటర్లకు భూమి ఇచ్చేందుకు అంగీకారం
- సీఎం చంద్రబాబు నేతృత్వంలో 52వ సీఆర్డీఏ అథార్టీ సమావేశం
- క్యాట్ ఉత్తర్వులు అమలు.. ఎట్టకేలకు శివశంకర్ రిలీవ్




అమరావతి : రాజధానిలో కీలక నిర్మాణాలను త్వరితగతిన పూర్తి చేసేలా దృష్టి సారించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధికారులను ఆదేశించారు. మంగళవారం సీఎం క్యాంప్ కార్యాలయంలో ముఖ్యమంత్రి నేతృత్వంలో 52వ సీఆర్డీఏ అథార్టీ సమావేశం జరిగింది. ఏడు అంశాలకు ఈ సమావేశంలో ఆమోదం లభించింది. రాజధాని పరిధిలో చేపట్టే కీలక ప్రాజెక్టులు కార్యరూపం దాల్చేలా స్పెషల్ పర్పస్ వెహికల్ (ఎస్?పీవీ) ఏర్పాటుకు ఆమోదం తెలిపింది. గ్రీన్ ఫీల్డ్ ఎయిర్ పోర్టు, ఎన్టీఆర్ విగ్రహం ఏర్పాటు, స్మార్ట్ ఇండస్ట్రీస్, ఐకానిక్ బ్రిడ్జ్, స్పోర్ట్స్ సిటీ, రివర్ ఫ్రంట్, రోప్ వే, ఇన్నర్ రింగ్ రోడ్ వంటి ప్రాజెక్టుల

## నల్లపురెడ్డిపల్లెలో పర్యటించిన మాజీ సీఎం జగన్



- ఓటర్ల స్వేచ్ఛను చంద్రబాబు హరించారంటూ ప్లకార్డులు ప్రదర్శించిన స్థానికులు
- ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేశారని ప్రభుత్వంపై జగన్ ఆగ్రహం

అమరావతి : కూటమి ప్రభుత్వం ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసిందని వైసీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి జగన్ విమర్శించారు. పోలీసులను అడ్డుపెట్టుకుని దౌర్జన్యాలకు పాల్పడుతూ, ప్రజల ఓటు హక్కును కూడా కాలరాస్తున్నారని ఆయన మండిపడ్డారు. కడప జిల్లా నల్లపురెడ్డిపల్లెలో పర్యటించిన సందర్భంగా మిగతా..2లో

మొదటి పేజి తరువాయి

## నల్లపురెడ్డిపల్లెలో పర్యటించిన మాజీ సీఎం జగన్

ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. ఈ సందర్భంగా, ఇటీవల జరిగిన జడ్పీటీసీ ఉప ఎన్నికల్లో అధికార టీడీపీ నేతలు అరాచకాలకు పాల్పడ్డారంటూ పలువురు గ్రామస్థులు ఆయన వద్ద తమ ఆవేదన వ్యక్తం చేశారు. కూటమి ప్రభుత్వం ఓటర్లపై కుట్రలు పన్నుతోందని ఆరోపించారు. "ఓటర్ల స్వేచ్ఛను హరించిన చంద్రబాబు" అంటూ ప్లకార్డులు ప్రదర్శించి తమ నిరసనను తెలిపారు. గ్రామస్థులు చెప్పిన విషయాలపై జగన్ స్పందిస్తూ ప్రభుత్వంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. "ప్రజాస్వామ్య పద్ధతిలో ఎన్నికలు నిర్వహించే ధైర్యం తెలుగుదేశం పార్టీకి లేదు. ప్రజలు స్వేచ్ఛగా ఓటు వేసే అవకాశాన్ని కూడా ఇవ్వకుండా అడ్డుకున్నారు. పోలీసుల సాయంతో దౌర్జన్యాలు చేశారు" అని జగన్ ఆరోపించారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన 'సూపర్ సిక్స్' హామీలతో ప్రజలను మోసం చేశారని కూడా ఆయన విమర్శించారు.

## పాకిస్థాన్‌కు మద్దతిచ్చినందుకు భారత్ మమ్మల్ని అడ్డుకుంటోంది

ఇటీవల చైనాలోని టియాంజిన్‌లో పాకిస్థాన్ ప్రధాని షెహబాజ్ షరీఫ్‌తో అజర్‌బైజాన్ అధ్యక్షుడు ఇల్హామ్ అలియేవ్ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఈ ఏడాది సైనిక ఘర్షణలో భారత్‌పై పాకిస్థాన్ విజయం సాధించిందని, ఇందుకు ఇస్లామాబాద్‌కు అభినందనలు అని వ్యాఖ్యానించారు. అంతర్జాతీయ వేదికలపై న్యూఢిల్లీ ఎన్ని అడ్డంకులు సృష్టించినా, పాకిస్థాన్‌తో తమ సోదరభావానికే తొలి ప్రాధాన్యత ఇస్తామని అలియేవ్ స్పష్టం చేసినట్టు టర్కీకి చెందిన 'డైలీ సబా' పత్రిక వెల్లడించింది. ఎస్సీఓలో అజర్‌బైజాన్ సభ్యత్వ దరఖాస్తును భారత్ మరోసారి నిరోధించిందని 'ఏన్యూజెడ్' అనే స్థానిక టీవీ ఛానల్ ఆరోపించింది. బహుపాక్షిక దౌత్య సూత్రాలను భారత్ ఉల్లంఘిస్తోందని విమర్శించింది. పాకిస్థాన్‌తో తమకు రాజకీయ, సాంస్కృతిక, వ్యూహాత్మక సంబంధాలు ఉన్నాయని, ఇరు దేశాల మధ్య వాణిజ్య, ఆర్థిక సహకారాన్ని మరింత విస్తరిస్తామని అలియేవ్ తెలిపారు. పహల్గామ్ ఉగ్రదాడి తర్వాత పాకిస్థాన్, పాక్ ఆక్రమిత కశ్మీర్‌లోని ఉగ్ర స్థావరాలపై భారత్ 'ఆపరేషన్ సిందూర్' చేపట్టిన విషయం తెలిసిందే. ఆ సమయంలో అజర్‌బైజాన్ బహిరంగంగా పాకిస్థాన్‌కు మద్దతు ప్రకటించింది. భారత్, పాకిస్థాన్ మధ్య ఉద్రిక్తతలు పెరగడంపై ఆందోళన వ్యక్తం చేస్తూ అప్పట్లో ఓ ప్రకటన విడుదల చేసింది. ఇటీవలి కాలంలో పాకిస్థాన్‌తో రక్షణ, వాణిజ్యం, ప్రాంతీయ భద్రత వంటి రంగాల్లో అజర్‌బైజాన్ సహకారాన్ని గణనీయంగా పెంచుకుంది.

## వాయవ్య బంగాళాఖాతంలో అల్పపీడనం... రానున్న 24 గంటల్లో మరింత బలపడే అవకాశం

దీని కారణంగా సముద్రం అల్లకల్లోలంగా ఉంటుందని, తీరం వెంబడి గాలుల తీవ్రత కూడా పెరగవచ్చని తెలిపారు. ఈ అల్పపీడనం ప్రభావంతో ఇవాళ ఉత్తరాంధ్రలోని శ్రీకాకుళం నుంచి ఏలూరు జిల్లా వరకు పలుచోట్ల మోస్తరు నుంచి భారీ వర్షాలు పడతాయని అధికారులు వెల్లడించారు. కృష్ణా, ఎన్టీఆర్, గుంటూరు, బాపట్ల, పల్నాడు జిల్లాల్లో అక్కడక్కడా తేలికపాటి నుంచి మోస్తరు జల్లులు కురిసే సూచనలున్నాయి. రాష్ట్రంలోని మిగిలిన జిల్లాల్లో కొన్నిచోట్ల తేలికపాటి వర్షాలు పడవచ్చని అంచనా వేశారు. ఈ నేపథ్యంలో అధికారులు మత్స్యకారులకు ప్రత్యేక హెచ్చరికలు జారీ చేశారు. సముద్రం అల్లకల్లోలంగా ఉండే ప్రమాదం ఉన్నందున ఎవరూ వేటకు వెళ్లవద్దని స్పష్టం చేశారు. అదేవిధంగా, నదులు, వాగుల సమీపంలోని లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండి, సురక్షిత ప్రాంతాలకు వెళ్లేందుకు సిద్ధంగా ఉండాలని సూచించారు.

## పవన్ కల్యాణ్ కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన విజయసాయిరెడ్డి

శుభాకాంక్షలు వెల్లువెత్తుతున్నాయి. ఈ క్రమంలో మాజీ ఎంపీ విజయసాయిరెడ్డి ఆయనకు ప్రత్యేకంగా పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. ఒకప్పుడు రాజకీయ ప్రత్యర్థులుగా ఉన్న ఇరువురు నేతల మధ్య ఈ రకమైన అభినందనలు చోటుచేసుకోవడం సోషల్ మీడియాలో ఆసక్తికర చర్చకు దారితీసింది. మంగళవారం పవన్ కల్యాణ్ పుట్టినరోజు సందర్భంగా విజయసాయి రెడ్డి సోషల్ మీడియా వేదికగా స్పందించారు. "ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి, జనసేన అధ్యక్షులు పవన్ కల్యాణ్ గారికి పుట్టినరోజు శుభాకాంక్షలు. మీరు మంచి ఆరోగ్యంతో, దేశానికి సేవ చేసే శక్తితో ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను" అని తన పోస్టులో పేర్కొన్నారు. ఈ మేరకు చ%ఎదీణూఖుఖుఅఖుశ్రీఖుఅ% అనే హ్యాష్‌ట్యాగ్‌ను కూడా జత చేశారు. ఏపీలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక విజయసాయి వైసీపీకి గుడ్ బై చెప్పిన సంగతి తెలిసిందే. రాజ్యసభ సభ్యత్వాన్ని కూడా ఆయన వదులుకున్నారు. తాను ఏ రాజకీయ పార్టీలో చేరబోనని విజయసాయి చెప్పినప్పటికీ, భవిష్యత్తులో ఆయన ఏం చేస్తారన్నది ఆసక్తికరంగా మారింది. ఇప్పుడు పవన్ కు విషెస్ తెలపడం ద్వారా మరోసారి ఆయన తన రాజకీయ భవితవ్యంపై చర్చకు అవకాశం ఇచ్చారు.

## రేవంత్ రెడ్డికి హైకోర్టులో ఊరట

తనపై నమోదైన ఈ కేసును పూర్తిగా కొట్టివేయాలని కోరుతూ ఇటీవల హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్‌పై విచారణ చేపట్టిన ఉన్నత న్యాయస్థానం, కింది కోర్టులో విచారణకు వ్యక్తిగతంగా హాజరుకావడం నుంచి ఆయనకు మినహాయింపు ఇచ్చింది. ఈ వ్యవహారంపై కౌంటర్ అఫిడవిట్ దాఖలు చేయాలని పబ్లిక్ ప్రాసిక్యూటర్ నాగేశ్వరరావును హైకోర్టు ఆదేశించింది. అనంతరం తదుపరి విచారణను వచ్చే నెల, అనగా అక్టోబర్ 7వ తేదీకి వాయిదా వేసింది.

## డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌కు మంత్రి నాదెండ్ల బర్త్‌డే విషెస్

అమరావతి : జనసేన అధినేత, ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ జన్మదినం (సెప్టెంబరు 2) సందర్భంగా రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి, జనసేన అగ్రనేత నాదెండ్ల మనోహర్ ఆయనకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ మేరకు మంగళవారం నాడు ఎక్స్ వేదికగా ఓ ప్రత్యేక పోస్ట్ చేశారు. పవన్ కల్యాణ్ నాయకత్వ లక్షణాలను, సమాజం పట్ల ఆయనకున్న బాధ్యతను నాదెండ్ల మనోహర్ తన సందేశంలో కొనియాడారు. పవన్ కల్యాణ్‌ను ప్రజల పట్ల అమితమైన ప్రేమ, సమాజంపై అచంచలమైన బాధ్యత కలిగిన నాయకుడిగా నాదెండ్ల అభివర్ణించారు. రాష్ట్ర అభివృద్ధి కోసం, కొత్త తరం యువత ఆకాంక్షలను నెరవేర్చి వారికి ఉజ్వల భవిష్యత్తును అందించాలనే తపనతో ఆయన నిరంతరం పనిచేస్తారని ప్రశంసించారు. అటువంటి గొప్ప నాయకుడికి మనస్ఫూర్తిగా జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతున్నట్లు పేర్కొన్నారు. సమాజానికి మరింత సేవ చేసే శక్తిని, సంపూర్ణ ఆయురారోగ్యాలను పవన్ కల్యాణ్‌కు ప్రసాదించాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నట్లు నాదెండ్ల మనోహర్ తన ట్వీట్‌లో పేర్కొన్నారు.

## అల్పపీడనం ఎఫెక్ట్..తెలుగు రాష్ట్రాల్లో భారీ వర్షాలు

మిగతా జిల్లాల్లో కొన్నిచోట్ల తేలికపాటి వర్షాలకు అవకాశం ఉందని తెలిపారు. మత్స్యకారులు వేటకు వెళ్లవద్దని సూచించారు. లోతట్టు ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మార్గ నిర్దేశం చేశారు ప్రఖర్ జైన్. గోదావరి స్వల్పంగా తగ్గుముఖం పట్టిందని.. ధవళేశ్వరం వద్ద ఇన్ ఫ్లో, ఔట్ ఫ్లో 10.78 లక్షల క్యూసెక్కులు చేరుకుందని వెల్లడించారు. ప్రకాశం బ్యారేజి వద్ద కృష్ణానది ప్రవాహం 3.42 లక్షల క్యూసెక్కులు ఉందని.. పూర్తి స్థాయిలో వరద తగ్గే వరకు ప్రజలు జాగ్రత్తలు తీసుకోవాలని ప్రఖర్ జైన్ సూచించారు.

### తెలంగాణలో రెండు రోజుల పాటు భారీ వర్షాలు..

అల్పపీడన ప్రభావంతో తెలంగాణ రాష్ట్రంలోని పలు జిల్లాల్లో భారీ నుంచి అతిభారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ శాఖ అధికారులు వెల్లడించారు. ఇవాళ(మంగళవారం), రేపు(బుధవారం) రెండు రోజుల పాటు వర్షాలు పడతాయని తెలిపారు. అలాగే మరికొన్ని జిల్లాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వానలు కురిసే అవకాశం ఉందని వివరించారు. భారీ వర్షాల నేపథ్యంలో ఆరెంజ్ అలర్ట్ జారీ చేశారు. ఇవాళ(మంగళవారం) భద్రాద్రి కొత్తగూడెం, హన్మకొండ, జగిత్యాల, భూపాలపల్లి, కరీంనగర్, ఖమ్మం, మహబూబాబాద్, ములుగుతో పాటు పలు జిల్లాల్లో భారీ నుంచి అతిభారీ వర్షాలు కురుస్తాయని హైదరాబాద్ వాతావరణ శాఖ అధికారులు వెల్లడించారు.

## ప్రపంచమంతా ఆర్థిక మందగమనం ఉన్నా భారత్ 7.8 శాతం వృద్ధిరేటు

దిల్లీలో యశోభూమిలో సెమీకాన్ సదస్సును ప్రారంభించిన ప్రధాని మోదీ

భారత్?లో తయారయ్యే చిన్న చిప్?లను ప్రపంచ వ్యాప్తంగా భారీ మార్పును తీసుకొచ్చే రోజులు అతి త్వరలోనే రానున్నాయని ప్రధాని మోదీ అన్నారు. సెమి కండక్టర్ రంగాన్ని ఆలస్యంగా ప్రారభించిన భారత్?ను, ఏ దేశం ఆపలేకపోతుందని పేర్కొన్నారు. ప్రపంచ వ్యాప్తంగా అనిశ్చితి నెలకొన్నప్పటికీ భారత్? మాత్రం స్థిరంగా వృద్ధి రేటు సాధించిందని చెప్పారు. అందుకు అందుకు ఈ ఆర్థిక సంవత్సరం తొలి త్రైమాసిక ఫలితాలే నిదర్శనంగా నిలుస్తున్నాయని అన్నారు. దిల్లీలో సెమికాన్-ఇండియా సదస్సును ప్రారంభించిన తర్వాత ప్రధాని మోదీ ఈ మేరకు ప్రసంగించారు. 'సదస్సులో 40 దేశాల ప్రతినిధులు పాల్గొనడం సంతోషకరం. భారత్ ఆవిష్కరణలు, యువ శక్తి కూడా సదస్సులో ఉంది. ప్రపంచ దేశాలకు భారత్‌పై నమ్మకం పెరిగింది. పోటీ పెరిగిన తరుణంలోనూ భారత్‌కు ఆదరణ తగ్గలేదు. సెమీ కండక్టర్ల రంగంలో ప్రపంచ దేశాలు భారత్‌తో కలిసి వస్తున్నాయి. ఆత్మనిర్భర్ భారత్ యాత్రలో దేశానికి కీలక భాగస్వాములున్నారు. ఈ ఏడాది తొలి త్రైమాసికంలో భారత్ జీడీపీ గణనీయ వృద్ధి సాధించింది. ప్రపంచవ్యాప్తంగా ఆర్థిక మందగమనం ఉన్నా, భారత్ పురోభివృద్ధి సాధిస్తోంది. ఆర్థిక మందగమనంలోనూ భారత్ 7.8 శాతం వృద్ధిరేటు సాధించింది. అన్ని రంగాల్లోనూ భారత్ గణనీయ పురోభివృద్ధి సాధిస్తోంది. భారత్ త్వరితగతిన సరికొత్త శిఖరాలు అధిరోహిస్తోంది. మేం పెట్టుబడుదారులను స్వాగతించడానికి సిద్ధంగా ఉన్నాం.

## రూ.2 కోట్ల వ్యయంతో 136 పాఠశాలలకు నాణ్యమైన భోజనం

మొదటి పేజి తరువాయి

ఆవరణలో పూర్తి సౌరశక్తితో పనిచేసే 'సెంట్రలైజ్డ్ అడ్వాన్స్‌డ్ స్మార్ట్ కిచెన్'ను రాష్ట్ర ఐటీ, ఎలక్ట్రానిక్స్, విద్యాశాఖల మంత్రి నారా లోకేశ్ మంగళవారం లాంఛనంగా ప్రారంభించారు. రూ.2 కోట్ల వ్యయంతో నిర్మించిన ఈ ఆధునిక వంటశాల ద్వారా వేలాది మంది విద్యార్థులకు పరిశుభ్రమైన, రుచికరమైన, పౌష్టికాహారాన్ని అందించే బృహత్తర కార్యక్రమానికి ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. ఈ సందర్భంగా సీకే దిన్నెతో పాటు కమలాపురం, జమ్మలమడుగు నియోజకవర్గాల్లో రెండేసి చొప్పున, కడపలో ఒకటి... మొత్తం ఐదు స్మార్ట్ కిచెన్‌లను మంత్రి లోకేశ్ వర్చువల్ విధానంలో ప్రారంభించారు. 'డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం' కింద ఈ ఐదు వంటశాలల ద్వారా 136 పాఠశాలలకు చెందిన 10,332 మంది విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించనున్నారు. ఇందుకోసం ప్రత్యేకంగా రూపొందించిన 13 వాహనాల ద్వారా ఆహారాన్ని పాఠశాలలకు సరఫరా చేస్తారు. ఈ వాహనాలను, వంట కోసం ఏర్పాటు చేసిన ప్రత్యేక ఆర్వో ప్లాంట్‌ను కూడా మంత్రి జెండా ఊపి ప్రారంభించారు. న్యూట్రిషనిస్ట్ పర్యవేక్షణలో, అత్యున్నత నాణ్యతా ప్రమాణాలతో, ఆర్వో నీటిని మాత్రమే ఉపయోగిస్తూ ఇక్కడ వంట చేస్తారు. ప్రభుత్వ మెనూ ప్రకారం రుచి, శుచితో కూడిన భోజనాన్ని నిర్దేశిత సమయానికి అందిస్తామని సిబ్బంది మంత్రికి వివరించారు.

### రాష్ట్రవ్యాప్తంగా విస్తరిస్తాం: మంత్రి లోకేశ్

ఈ కార్యక్రమం పనితీరును సమీక్షించిన అనంతరం రాష్ట్రవ్యాప్తంగా అమలుచేసే ఆలోచన ఉందని మంత్రి లోకేశ్ స్పష్టం



చేశారు. "సీకే దిన్నె స్మార్ట్ కిచెన్ ఒక పైలట్ ప్రాజెక్ట్. దీని పనితీరును నిశితంగా పరిశీలిస్తాం. తల్లిదండ్రుల నుంచి కూడా ఫీడ్‌బ్యాక్ తీసుకుని, అవసరమైన మార్పులు చేసి మరింత మెరుగ్గా తీర్చిదిద్దుతాం. ఈ ఏడాది డిసెంబర్ నాటికి కడప జిల్లాలోని 11 మండలాల్లో 33 స్మార్ట్ కిచెన్‌లను ఏర్పాటు చేసి, 1,24,689 మంది విద్యార్థులకు నాణ్యమైన ఆహారం అందించడమే మా లక్ష్యం" అని తెలిపారు. అనంతరం స్మార్ట్ కిచెన్‌ను సందర్శించిన ఆయన, వంటకు ఉపయోగిస్తున్న సరుకుల నాణ్యతను, తయారీ విధానాన్ని క్షుణ్ణంగా పరిశీలించారు.

### విద్యార్థులతో ముఖాముఖి... ఈసారి నాకూ పరీక్షే!

అనంతరం మంత్రి లోకేశ్ పదో తరగతి క్లాస్ రూంను సందర్శించి విద్యార్థులతో నేరుగా మాట్లాడారు. గత ఏడాది కాలంగా విద్యావ్యవస్థలో తెచ్చిన సంస్కరణలపై వారి అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు. సెమిస్టర్ విధానంలో పాఠ్యపుస్తకాలు ఇవ్వడం వల్ల పుస్తకాల మోత బరువు తగ్గిందని విద్యార్థినులు సంతోషం వ్యక్తం చేశారు. సన్నబియ్యంతో భోజనం పెట్టడం వల్ల అన్నం చాలా రుచిగా ఉంటోందని క్లాస్ లీడర్ జాస్మిన్ చెప్పింది. ఈ సందర్భంగా పాఠశాలకు కంప్యూటర్ ల్యాబ్, కొత్త బెంచీలు కావాలని, కాంపౌండ్ వాల్ ఎత్తు పెంచాలని విద్యార్థులు కోరగా, త్వరలోనే వాటిని ఏర్పాటు చేస్తామని లోకేశ్ హామీ ఇచ్చారు. కొత్తగా ఇచ్చిన యూనిఫాంలు, బ్యాగుల నాణ్యత బాగుందని, అయితే బ్యాగుల సైజు కొంచెం పెంచాలని సూచించారు. ఈ సందర్భంగా ఓ విద్యార్థిని తాను గీసిన లోకేశ్ ముఖచిత్రాన్ని ఆయనకు బహూకరించింది. విద్యార్థులను ఉద్దేశించి లోకేశ్ మాట్లాడుతూ, "డిసెంబర్ నాటికి సిలబస్ పూర్తవుతుంది. మీరంతా కష్టపడి చదివి మంచి ఫలితాలు సాధించాలి. ఈసారి పరీక్ష మీకు మాత్రమే కాదు, నాకు కూడా. విద్యార్థులకు మెరుగైన భవిష్యత్తును అందించడమే మా ప్రభుత్వ ధ్యేయం" అని అన్నారు. తరగతి గదులను పరిశీలిస్తున్న సమయంలో గంగిరెడ్డి గణేశ్ రెడ్డి అనే విద్యార్థి నోట్‌బుక్‌లోని చేతిరాతను చూసి ముగ్ధుడైన లోకేశ్, ఆ విద్యార్థిని ప్రత్యేకంగా అభినందించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శోభారాణితో సమావేశమైన మంత్రి, విద్యా ప్రమాణాల మెరుగుదలకు సూచనలు కోరారు. ఉపాధ్యాయులపై పీటీఎం మినహా మరే ఇతర అదనపు భారాన్ని మోపడం లేదని, విద్యార్థులను కన్నబిడ్డల్లా చూసుకుని నాణ్యమైన విద్యను అందించాలని కోరారు. అక్కడికక్కడే పాఠశాలలో ఆర్వో తాగునీటి సౌకర్యం కల్పించాలని అధికారులను మంత్రి లోకేశ్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మంత్రి లోకేశ్ వెంట జిల్లా ఇన్‌చార్జి మంత్రి సవిత, కలెక్టర్ చెరుకూరి శ్రీధర్, జాయింట్ కలెక్టర్ అదితి సింగ్, ఎమ్మెల్యేలు చైతన్య రెడ్డి, మాధవీరెడ్డి, ఎమ్మెల్సీ రాంభూపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## చనిపోయిన నా తల్లిని రాజకీయాల్లోకి లాగారు

మొదటి పేజి తరువాయి

ఆర్జేడీ పాలనలో మహిళలు ఇబ్బందులకు గురయ్యారని గుర్తు చేశారు. కాంగ్రెస్ నీచమనస్తత్వం మరోసారి బయటపడిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. మంగళవారం బిహార్ రాజ్య జీవికనిధి శాఖ సహాయ సంఘ్ లిమిటెడ్‌ను వర్చువల్‌గా ప్రారంభించిన అనంతరం, బిహార్? స్వయం సహాయక సంఘాల మహిళలతో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మోదీ మాట్లాడారు. "అమ్మే మన ప్రపంచం, ఆత్మగౌరవం. అలాంటి సంప్రదాయం కలిగిన బిహార్‌లో కొన్ని రోజులక్రితం ఘటనను నేను కానీ బిహార్ ప్రజలు కానీ దేశ ప్రజలు కానీ ఊహించలేదు. బిహార్‌లోని ఆర్జేడీ-కాంగ్రెస్ కూటమికి చెందినవారు నా తల్లిని దూషించారు. ఆ దూషణలతో కేవలం నా తల్లిని మాత్రమే కాదు దేశంలోని తల్లులు, సోదరీమణులు, కుమార్తెలను అవమానించారు. ఆ మాటలు విని మీ అందరికీ చాలా బాధ కలిగిందని నాకు తెలుసు. నా మనసులో ఎంత బాధ ఉందో, బిహార్ ప్రజలకు కూడా అంతే బాధ ఉంది. అందువల్ల మీ అందరి ముందు నా బాధ చెప్పుకుంటున్నాను. మీ ఆశీర్వాదంతో ఆ బాధ నుంచి బయటపడగలను."

**నరేంద్రమోదీ, ప్రధానమంత్రి**

### 'వారంతా గోల్డెన్ స్పూన్‌తో పుట్టారు'

రాజ కుటుంబాల్లో పుట్టిన యువరాజులు పేద తల్లి బాధలు, ఆమె కుమారుడు చేసే పోరాటాలను అర్థం చేసుకోలేరంటూ రాహుల్, ఆర్జేడీ నేత తేజస్వీ యాదవ్‌ను ఉద్దేశిస్తూ మోదీ విమర్శించారు. వారంతా గోల్డెన్ స్పూన్‌తో పుట్టారని, బిహార్‌లో అధికారం తమ కుటుంబాలకే దక్కాలనే స్వార్థంతో ఉన్నారని ఆరోపించారు. కానీ, ప్రజలు ఈ పేద తల్లి కుమారుడిని ఆశీర్వదించి, ప్రధానిని చేశారని గుర్తు చేశారు. దీన్ని నామ్‌దార్లు జీర్ణించుకోలేకపోతున్నారని మోదీ దుయ్యబట్టారు.

"పేద, గిరిజన కుటుంబం నుంచి వచ్చిన రాష్ట్రపతి ద్రౌపదీ ముర్మును కూడా కాంగ్రెస్? అగౌరవపరిచింది. మహిళలపై విద్వేషం చిమ్మే ఈ రాజకీయాలనకు అంతం పలకాలి. అసలు మనం ఎలాంటి బాష మాట్లాడుతున్నాం? అమ్మలపై ఇలాంటి వ్యాఖ్యలు చేసేవారిని భారత్ ఎప్పుడూ క్షమించదు. ఆర్జేడీ, కాంగ్రెస్? ఈ వ్యాఖ్యలపై క్షమాపణలు చెప్పాలి. దివంగత మాతృమూర్తి హీరాబెన్ మోదీ తనను, తోబుట్టువులను పెంచేందుకు ఎంతో కష్టపడ్డారని ప్రధాని మోదీ గుర్తు చేసుకున్నారు. 'అమ్మ అనారోగ్యంతో ఉండేది. అయినా మమ్మల్ని పెంచేందుకు పనిచేస్తూనే ఉండేది. మాకు దుస్తులు కొనేందుకు ప్రతి పైసా ఆదా చేసేది. మన దేశంలో అలాంటి తల్లులు కోట్లాది మంది ఉన్నారు. దేవతల కంటే తల్లి స్థానం చాలా గొప్పది"



నరేంద్ర మోదీ, ప్రధానమంత్రి

కాగా, ఇటీవల బిహార్‌లో కాంగ్రెస్ నిర్వహించిన ఓ సభలో కొందరు కాంగ్రెస్ కార్యకర్తలు ప్రధానమంత్రి మోదీ, ఆయన తల్లిని దూషిస్తూ వ్యాఖ్యలు చేశారని బీజేపీ ఆరోపించింది. దీనికి సంబంధించి పార్టీ నేతలు పట్నాలోని కొత్వాలి పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా ఓ వ్యక్తిని కూడా అరెస్టు చేశారు. మరోవైపు ఈ వ్యాఖ్యలపై కేంద్ర హోంమంత్రి అమిత్‌షా స్పందిస్తూ దీనిపై రాహుల్ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.

## అమరావతి పనులు వేగవంతం.. రాజధాని ప్రాజెక్టులకు ఎస్పీవీ ఏర్పాటు

మొదటి పేజి తరువాయి

నిమిత్తం స్పెషల్ పర్పస్ వెహికల్ దోహద పడుతుంది. అయితే ఎస్పీవీ పరిధిలోకి బయో డిజైన్ ప్రాజెక్టును కూడా తీసుకురావాలని ముఖ్యమంత్రి అధికారులకు సూచించారు. స్పోర్ట్స్ సిటీ తరహాలోనే హెల్త్ సిటీ కూడా అమరావతిలో ఏర్పాటు కానుందని.. దాని పరిధిలో బయో డిజైన్ ప్రాజెక్టు ఏర్పాటు చేయాలని సీఎం చెప్పారు. ప్రజారోగ్య సేవల నిమిత్తం బయో డిజైన్ ప్రాజెక్టులో భాగస్వాములుగా ఉండేందుకు ఏడు దేశాలకు చెందిన నిపుణులు, సంస్థలు సిద్ధంగా ఉన్నాయని సీఎం తెలిపారు. ఎస్పీవీ పరిధిలోని ప్రాజెక్టుల డిజైన్, రెవెన్యూ జనరేషన్ మొదలు నిర్మాణం పూర్తి అయ్యేంత వరకు ఎస్పీవీనే పూర్తి బాధ్యత వహించనున్నట్టు అధికారులు సీఎంకు వివరించారు.

### ఫ్రీ బస్సు స్కీం ఎఫెక్ట్: రోడ్డున పడ్డ ఆటో డ్రైవర్ గవర్నమెంట్ కాంప్లెక్స్ కు మౌలిక సదుపాయాలపై ఫోకస్

అమరావతిలో ప్రభుత్వ భవనాల సముదాయం కోసం అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనకు సంబంధించిన పనులు త్వరలో ప్రారంభం కానున్నాయి. దీనికి సంబంధించిన టెండర్ కు సీఆర్డీఏ అథార్టీ ఆమోదించింది. అమరావతి గవర్నమెంట్ కాంప్లెక్స్ భవనాలకు అనుసంధానంగా రోడ్లు, ఫుట్ పాత్ ల నిర్మాణానికి సంబంధించిన పనులు ఇకపై మొదలు కానున్నాయి. దీంట్లో భాగంగా 53.68 కిలోమీటర్ల మేర రోడ్ల నిర్మాణం చేపట్టనున్నారు. రోడ్ల నిర్మాణమే కాకుండా... ఏడేళ్లపాటు రోడ్ల నిర్వహణ బాధ్యతను కూడా టెండర్ దక్కించుకున్న సంస్థే చేపట్టేలా నిబంధనలు పెట్టినట్టు అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. ఇక రాజధాని ప్రాంతంలో అర్బన్ డిజైన్లు, ఆర్కిటెక్చరల్ గైడ్ లైన్స్ కు సం బంధించిన నోటిఫికేషన్ జారీకి అథార్టీ ఆమోదించింది. డిజైన్లను ఆమోదించే సందర్భంలో జాగ్రత్తలు తీసుకోవాలని.. అమరావతి నగరం మొత్తంగా ఆకర్షణీయంగా కన్పించేలా ఉండాలని చంద్రబాబు సూచించారు. ప్రతి కట్టడమూ ప్రజలను ఆకర్షించేలా ఉండాలని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. సీఆర్డీఏ పరిధిలో చేపడుతున్న ప్రాజెక్టులతో కార్యాకలాపాలు పెరిగాయని అధికారులు చెప్పగా... ఈ మేరకు అవసరమైన సిబ్బందిని డిప్యుటేషన్, ఆన్ డ్యూటీ విధానంలో నియమించుకునేందుకు సీఎం అనుమతిచ్చారు.

పవన్ ఒక ప్రభంజనం.. మాట ప్రకంపనం: మంత్రి దుర్గేశ్ ప్రశంసలు

కన్వెన్షన్ సెంటర్లకు భూములు

రాజధాని పరిధిలో కన్వెన్షన్ సెంటర్ల నిర్మాణం కోసం కొన్ని ప్రముఖ హోటళ్లు ముందుకు వచ్చాయని అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. రాజధాని పరిధిలో ఇప్పటికే కొన్ని ప్రముఖ హోటళ్లకు భూములు కేటాయించామని.. వాటికి అనుబంధంగా కొందరు కన్వెన్షన్ సెంటర్ల నిర్మాణం చేపట్టాలని భావిస్తున్నారని... అయితే అందుకు భూములు ఇవ్వాలని ప్రతిపాదించాయని చెప్పారు. నిర్మాణాలు ప్రపంచ ప్రమాణాలకు ధీటుగా ఉండాలని సూచిస్తూ... ముందుకొచ్చిన సంస్థలకు కన్వెన్షన్ సెంటర్ల నిమిత్తం భూములు ఇచ్చేందుకు ముఖ్యమంత్రి అంగీకరించారు. మాస్టర్ ప్లాన్ అవసరాలకు అనుగుణంగా ఏమైనా భూ సేకరణ చేపట్టాలంటే రైతులతో మాట్లాడి ఆ ప్రక్రియ చేపట్టనున్నట్టు అధికారులు సీఎం దృష్టికి తెచ్చారు. రైతులతో మాట్లాడి... వారికి ఎలాంటి ఇబ్బంది కలిగించకుండా ప్రక్రియను చేపట్టాలని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. ఐకానిక్ బ్రిడ్జి నిర్మాణానికి సంబంధించిన పవర్ పాయింట్ ప్రజెంటేషన్ అధికారులు ఇచ్చారు. కృష్ణా నదిలోని ద్వీపాలను అభివృద్ధి చేసి టూరిజాన్ని ఆకర్షించేలా చూడాలని సీఎం సూచించారు. ఈ సమావేశంలో మంత్రి నారాయణ, మున్సిపల్, సీఆర్డీఏ, ఏడీసీ సహా వివిధ శాఖలకు చెందిన అధికారులు పాల్గొన్నారు

## బీఆర్ఎస్ నుంచి కవిత సస్పెన్షన్

మొదటి పేజి తరువాయి

టి. రవీందర్?రావు పేరిట ప్రకటన విడుదల చేసింది. ఇటీవల కాలంలో కవిత ప్రవర్తిస్తున్న తీరు, కొనసాగిస్తున్న పార్టీ వ్యతిరేక కార్యకలాపాలు బీఆర్?ఎస్?కి నష్టం కలిగించేలా ఉన్నాయని, అధిష్ఠానం ఈ విషయాన్ని తీవ్రంగా పరిగణిస్తోందని లేఖలో పేర్కొన్నారు. కవితను పార్టీ నుంచి సస్పెండ్? చేస్తూ అధినేత కేసీఆర్? నిర్ణయం తీసుకున్నారని తెలిపారు. మండలి సభ్యత్వంపై ప్రకటన : రేపు మధ్యాహ్నం 12 గంటలకు కవిత మీడియా సమావేశం నిర్వహించనున్నారు. శాసనమండలి సభ్యత్వాన్ని వదులుకునే యోచనలో ఆమె ఉన్నట్లు తెలుస్తోంది. మండలి సభ్యత్వంపై కవిత రేపు నిర్ణయం ప్రకటించే అవకాశం ఉంది. పార్టీ కంటే ఎవరూ పెద్ద కాదు : ఈ ఘటనపై బీఆర్ఎస్ నేతలు స్పందించారు. కేసీఆర్ నిర్ణయాన్ని స్వాగతిస్తున్నామని, కవిత పనుల వల్ల పార్టీకి నష్టం జరుగుతోందని గుర్తించారని బీఆర్ఎస్ ఎమ్మెల్యే వివేకానంద తెలిపారు. కన్నబిడ్డ కంటే కష్టంలో పార్టీకి అండగా ఉన్నవారే ముఖ్యమని చాటారని, పార్టీ కంటే ఎవరూ పెద్ద కాదన్న విషయం స్పష్టమైందని పేర్కొన్నారు. కుటుంబ కలహాలు సృష్టించడం కాంగ్రెస్‌కు అలవాటు : పార్టీ కార్యకర్తల అభిప్రాయం మేరకే కవితపై చర్యలు తీసుకున్నారని ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి తెలిపారు. 60 లక్షల పార్టీ కార్యకర్తల మనోభావాల మేరకు నిర్ణయమని, పార్టీకి వ్యతిరేకంగా ఎవరు మాట్లాడినా చర్యలు తప్పవని స్పష్టం చేశారు. కన్నబిడ్డకంటే పార్టీ శ్రేయస్సే ముఖ్యమని కేసీఆర్ తెలియజేశారని స్పష్టం చేశారు. కాంగ్రెస్ ఉచ్చులో పడి ఆ పార్టీ చెప్పినట్లు కవిత నడుచుకుంటున్నారని, ప్రాంతీయపార్టీల్లో కుటుంబ కలహాలు సృష్టించడం కాంగ్రెస్‌కు అలవాటని ఆరోపించారు. హరీశ్?రావు, సంతోష్?కుమార్?లపై కవిత ఆరోపణలు : కాళేశ్వరం అక్రమాలపై సీబీఐ విచారణ జరపాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిన నేపథ్యంలో సోమవారం తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కవిత స్పందించారు. ఎవరి వల్ల, ఎందుకోసం మాజీ సీఎం కేసీఆర్?కు అవినీతి మరక అంటిందో గుర్తించాలని ఆమె సూచించారు. కాళేశ్వరం విషయంలో ఐదేళ్లు ఇరిగేషన్? మంత్రిగా ఉన్న హరీశ్?రావు పాత్ర లేదా అంటూ ఆమె ప్రశ్నించారు. అలాగే మాజీ ఎంపీ సంతోష్? కుమార్, హరీశ్?రావు, మేఘా ఇంజినీరింగ్? వల్లే కేసీఆర్?కు చెడ్డపేరు వచ్చిందని ఆమె తీవ్రస్థాయిలో ఆరోపించారు. కేసీఆర్? జనం



కోసం పని చేస్తే వాళ్లు సొంత ఆస్తులు పెంపు కోసం పని చేశారని ఆమె మండిపడ్డారు. హరీశ్?రావు, సంతోష్? తనపై ఎన్నోసార్లు కుట్రలు చేశారని కవిత ఆరోపించారు. హరీశ్?రావు, సంతోష్? వెనుక సీఎం రేవంత్? రెడ్డి ఉండి అంతా నడిపిస్తున్నారని విమర్శించారు. కేసీఆర్ మీద సీబీఐ దర్యాప్తు వేశాక పార్టీ ఉంటే ఏమిటీ? లేకపోతే ఏంటీ? కేసీఆర్? దాకా వచ్చాక పార్టీ ఉంటే ఏంటి? పోతే ఏంటీ? అని ఆమె ప్రశ్నించారు. ఇది తన తండ్రి పరువుకు సంబంధించిన విషయం అని అన్నారు. తన లేఖ బయటకు వచ్చినా తాను ఎవరి పేర్లు బయటపెట్టలేదని స్పష్టంగా చెప్పారు. తెలంగాణ జాగృతికి అంకురార్పణ : తెలంగాణ కళలు, సంస్కృతిపై జరుగుతున్న అన్యాయాన్ని ఎదురించడం, స్వాభిమానాన్ని చాటడమే లక్ష్యంగా తెలంగాణ జాగృతి సంస్థను 2006లో కవిత ఏర్పాటు చేశారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం జరుగుతున్న ప్రజా ఉద్యమం నుంచి ప్రేరణ పొంది ఈ సంస్థను నెలకొల్పారు. దశాబ్దంపాటు తెలంగాణతోపాటు, ప్రపంచవ్యాప్తంగా బతుకమ్మ వేడుకలను నిర్వహించారు. ఉమ్మడిరాష్ట్రంలో బతుకమ్మ పండుగ నిర్వహణకు ప్రభుత్వం ప్రత్యేకంగా నిధులు విడుదల చేసేందుకు కృషి చేశారు. కోటిలింగాల గుడి పరిరక్షణలో : కవిత ఒకప్పుడు శాతవాహనుల రాజధానిగా వెలుగొందిన కోటిలింగాలతోపాటు అక్కడి ఆలయ పరిరక్షణకు పాటుపడ్డారు. శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్ట్ నిర్మాణంతో కోటిలింగాలు ముంపునకు గురయ్యే ప్రమాదం తలెత్తడంతో కోటి లింగాలను రక్షించేందుకు ఉద్యమాన్ని నిర్వహించారు. దీంతో గోదావరి నదికి అడ్డుగా ప్రభుత్వం ప్రొటెక్షన్వాల న్ను నిర్మించింది. స్కౌట్స్ అండ్ గైడ్స్ కమిషనర్ : కవిత భారత్ సౌట్స్ అండ్ గైడ్స్ తెలంగాణ రాష్ట్ర చీఫ్ కమిషనర్గా 2015లో తొలిసారి ఎన్నికయ్యారు. దేశంలోనే ఈ హోదా పొందిన అత్యంత పిన్న వయస్కురాలిగా, యావత్ భారత్లోనే రెండో మహిళగా రికార్డు నెలకొల్పారు. ఆ తర్వాత 2021 ఏప్రిల్ 2న రెండోసారి ప్రధాన కమిషనర్గా ఎన్నికయ్యారు. మహిళా ఉద్యమ దివిటీ : చట్టసభల్లో మహిళలకు రిజర్వేషన్ కల్పించాలన్న ఉద్యమం మరుగనపడ్డ దశలో కల్వకుంట్ల కవిత మరోసారి ఊపిరులూదారు. ఢిల్లీ వేదికగా ఉద్యమాన్ని తీవ్రతరం చేశారు. 18 పార్టీలతో ఢిల్లీలో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించడం, దేశంలోని వర్సిటీలు, కాలేజీల్లో రౌండ్ టేబుల్ సమావేశాలు, చర్చలు నిర్వహించడం, ఆ తర్వాత విద్యావేత్తలు, ప్రొఫెసర్లు, ఆలోచనలపరుల చేత పోస్టుకార్డులు రాయించడం, ఢిల్లీలో నిరాహారదీక్ష చేపట్టడం ద్వారా కేంద్ర ప్రభుత్వంలో కదిలిక తెచ్చారు. నిజామాబాద్ నుంచి 2014లో అప్పటి టీఆర్ఎస్ ఎంపీగా గెలిచి, పార్లమెంటులో ఎస్టిమేట్స్ కమిటీ, వాణిజ్యంపై స్టాండింగ్ కమిటీ, కన్సల్టేటివ్ కమిటీల్లో సభ్యురాలిగా పని చేశారు. 2019 పార్లమెంట్ ఎన్నికల్లో పోటీ చేసి భారతీయ జనతా పార్టీ అభ్యర్థి ధర్మపురి అరవింద్ పై ఓడిపోయారు. 2020 అక్టోబరులో జరిగిన తెలంగాణ శాసనమండలి ఎన్నికల్లో నిజామాబాద్, కామారెడ్డి జిల్లాల స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఉపఎన్నికలో పోటీ చేసి 672 ఓట్ల మెజారిటీతో ఎమ్మెల్సీగా గెలిచారు.

# గ్రామీణ ప్రాంత విద్యార్థులు క్రీడల్లో రాణించాలి..

గ్రామీణ క్రీడాకారులను ప్రోత్సహించడానికి 20 వేలు సొంత నిధులు అందజేసిన పిఎసిఎస్ చైర్మన్ !

చింతల వెంకటరామిరెడ్డి!!





**అక్షర విజేత ,శివంపేట :** శివంపేట్ మండలం గోమారం గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మండల స్థాయి క్రీడా పోటీలు నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా శివంపేట మండల పిఎసిఎస్ చైర్మన్ చింతల వెంకటరామిరెడ్డి హాజరయ్యారు. కీడాకారుల్లో ప్రతిభ కనబరిచి జిల్లా స్థాయికి ఎంపికైన విద్యార్థులను ప్రోత్సహిస్తూ, వారి ప్రయాణ ఖర్చుల కోసం తన సొంత నిధుల నుండి అక్షరాలా 20,000 వేలు రూపాయలు అందజేశారు.ఈ సందర్భంగా పిఎసిఎస్ చైర్మన్ చింతల వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల విద్యార్థులు క్రీడలలో రాణించడం గర్వకారణం. క్రీడల ద్వారా క్రమశిక్షణ, ఆరోగ్యం, జట్టు భావన పెంపొందుతాయి. రాష్ట్ర, జాతీయ స్థాయికి వెళ్లేలా మన విద్యార్థులు కష్టపడాలిఅని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎంఈఓ బుచ్చ నాయక్, మాజీ మార్కెట్ కమిటీ వైస్ ప్రెసిడెంట్ మాధవ రెడ్డి, పాఠశాల సిబ్బంది, మాజీ ఎంపీటీసీ నరసింహారెడ్డి, మాజీ ఉప సర్పంచ్ శ్రీనివాస్, వార్డ్ మెంబర్ ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# కోదండ రామస్వామి దేవాలయంలో..

బొజ్జ గణపయ్యకు ప్రత్యేక పూజలు!!





**అక్షర విజేత, శివంపేట :** శివంపేట మండల కేంద్రంలోని శ్రీ కోదండరామస్వామి దేవాలయంలో శ్రీరామ్ నగర్ కాలనీ చిన్నారులు ఏర్పాటు చేసిన వినాయక నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని బొజ్జ గణపయ్యకు ప్రత్యేక పూజలు భక్తిశ్రద్ధలతో చిన్నారులు నిర్వహించారు. ప్రత్యేక పూజ కార్యక్రమంలో శివంపేట గ్రామ మాజీ ఉపసర్పంచ్ రాజి పేట పద్మా వెంకటేశ్వర్, మరియు రాజిపేట సద్గుణ, నాగేష్, మరియు బొజ్జ గణపయ్య ఉత్సవ కమిటీ చిన్నారులు తదితరులు ప్రత్యేక పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# తెలుగువారి గుండెల్లో చిరకాలం కొలువుండే రైతుబాంధవుడు



టిపిసిసి రాష్ట్ర నాయకులు కొత్త కుర్మ శివకుమార్.

**అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :-** ఆరోగ్యశ్రీ ప్రదాత చెరగని చిరునవ్వుల మరపురాని మహానేత, తెలుగువారి గుండెల్లో చిరకాలం కొలువుండే రైతుబాంధవుడు స్వర్గీయ డా.వైయస్ రాజశేఖర్ రెడ్డి 16వ వర్ధంతి సందర్భంగా ఆయన పవిత్రస్మృతికి టిపిసిసి రాష్ట్ర నాయకులు కొత్త కుర్మ శివకుమార్, తుర్కయంజాల్ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు, (మాజీ సర్పంచ్) కౌన్సిలర్ కొత్త కుర్మ మంగమ్మ శివకుమార్ తమ నివాసంలో వైయస్ రాజశేఖర్ రెడ్డి కి ఘనంగా నివాళులర్పించడం జరిగింది.

# కేసీఆర్ నిర్ణయాన్ని స్వాగతిస్తున్నాం ఎమ్మెల్యే కెపి.వివేకానంద్




**అక్షర విజేత, కుత్బుల్లాపూర్ :-** గత కొద్దిరోజులుగా బిఆర్ఎస్ పార్టీ నాయకులను, కార్యకర్తలను అయోమయానికి గురిచేస్తూ ఎమ్మెల్సీ కవిత చేసే పనుల వలన పార్టీకి నష్టం జరుగుతుందని గుర్తించి, పార్టీకి నష్టం కలిగించే వ్యక్తి ఎవరైనా ఉపేక్షించేది లేదని కఠిన సస్పెండ్ చేస్తూ బిఆర్ఎస్ అధినేత కేసీఆర్ తీసుకున్న నిర్ణయాన్ని స్వాగతిస్తున్నామని బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీఆర్ఎస్ అంటే నాలుగు కోట్ల తెలంగాణ ప్రజల ఇంటి పార్టీ, 60 లక్షల మంది సైనికులు, నాయకులు, కార్యకర్తలు ఉన్న సైన్యం.కేసీఆర్ గతంలోనే చెప్పారు తప్పు చేస్తే కుటుంబ సభ్యులైనా సహించనని చెప్పారు.కన్నకూతురు కంటే కూడా కష్టం లో పార్టీకి అండగా ఉన్న కార్యకర్తల భవిష్యత్తు ముఖ్యమని తీసుకున్న నిర్ణయం హర్షించదగ్గ విషయం.పార్టీ కంటే ఎవరు పెద్ద వారు కాదనే విషయం ఈ నిర్ణయంతో స్పష్టమైంది అనాడు తెలంగాణ రాష్ట్రం కోసం ప్రాణ త్యాగానికి సిద్ధపడ్డారు,ఈ రోజు పార్టీ కోసం కన్న బిడ్డను కూడా వదులుకున్న గొప్ప నాయకుడు కేసీఆర్ అన్నారు

# కాంగ్రెస్ నిరాధార ఆరోపణలకు వ్యతిరేకంగా బిఆర్ఎస్ ర్యాలీ..!

కాంగ్రెస్ ప్రభుత్వం కాళేశ్వరంపై ఆరోపణలు చేస్తూ సిబిఐకి అప్పగించి కొత్త కుట్ర చేస్తుంది.

రంగారెడ్డి జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మంచిరెడ్డి కిషన్ రెడ్డి.



**అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :-** కాంగ్రెస్ ప్రభుత్వం కాళేశ్వరం ప్రాజెక్టుపై నిరాధార ఆరోపణలు చేస్తూ విచారణ పేరుతో సిబిఐ కి అప్పగించి కొత్త కుట్రలకు పాల్పడుతోందని నిరసనగా మంచిరెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ సాగర్ రహదారిపై భారీ ర్యాలీ నిర్వహించారు. రంగారెడ్డి జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మంచిరెడ్డి కిషన్ రెడ్డి, రాష్ట్ర నాయకులు కాసు మహేష్, మంచిరెడ్డి ప్రశాంత్ కుమార్ రెడ్డి (బంటి), నేతృత్వంలో ఇబ్రహీంపట్నం నియోజకవర్గ కేంద్రంలోని బీఆర్ఎస్ కార్యాలయం నుండి అంబేద్కర్ చౌరస్తా వరకు కార్యకర్తలతో ర్యాలీ నిర్వహించిన అనంతరం చౌరస్తాలో రోడ్డుపై బైఠాయించి రాస్తారోకో, ధర్నా చేసి, కాంగ్రెస్ వైఖరి నిరసిస్తూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ గ్రంథాలయ జిల్లా చైర్మన్ సత్తు వెంకటరమణారెడ్డి, మాజీ ఎంపీపీ కృపేష్, వివిధ మండలాల అధ్యక్షులు, నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజరయ్యారు.

# 91 కళ్యాణలక్ష్మి షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ





**అక్షర విజేత, హైదరాబాద్ బ్యూరో:** కూకట్పల్లి నియోజకవర్గం బాలానగర్ మండల కార్యాలయంలో కళ్యాణలక్ష్మి %ం% షాదీ ముబారక్ పథకాల కింద మొత్తం 91 చెక్కులు లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, మండల రెవెన్యూ అధికారి శ్రీనివాస్, ఆర్ఐ నాగమణి పాల్గొన్నారు. ఓల్డ్ బోయినపల్లి 119వ డివిజన్‌లోని లబ్ధిదారులకు (47 చెక్కులు) స్థానిక కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్ తో కలిసి చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో బాలానగర్ కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి, బేగంపేట్ కార్పొరేటర్ మహేశ్వరి శ్రీహరి, 119వ డివిజన్ జనరల్ సెక్రటరీ హరినాథ్, ఎస్సీ సెల్ అధ్యక్షులు బుర్ర యాదగిరి, మోహన్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# నీటి సమస్యను తీర్చడానికి సొంత నిధులతో బోరు మోటర్ అందజేసిన అపర భగీరథుడు!

తాజా మాజీ జెడ్పిటిసి పబ్బా మహేష్ గుప్తా!!





**అక్షర విజేత ,శివంపేట :** శివంపేట మండల కేంద్రంలోని ఐదు రోజుల నుండి 2,7.8.9.వార్డుల ప్రజలు కు నీటి సమస్య తో బాధపడుతున్నారు. ఆ విషయమును పబ్బ మహేష్ గుప్తా యువసేన సభ్యులు శివంపేట మండల ఆపద్బాంధవుడు ,సంఘ సేవకులు తాజా మాజీ జెడ్పిటిసి పబ్బ మహేష్ గుప్తా దృష్టికి తీసుకువెళ్లారు. తక్షణమే వారి కోరిక మేరకు బట్ పంపు కొత్త బోరు మోటర్ ను, సొంత నిధుల నుండి 15000.వేలు విలువచేసే నూతన బోరు మోటర్ ను అందజేశారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ ఉప సర్పంచ్ రాజి పేట పద్మా వెంకటేశ్వర్,గ్రామ శాఖ అధ్యక్షులు ముద్దగాళ్ల లక్ష్మి నరసయ్య, వార్డు సభ్యులు బికలిపురం కృష్ణ,వంజరి కొండల్, మరియు సీనియర్ నాయకుడు,బానంపల్లి రామాగౌడ్ దయ్యె అశోక్,దొడ్డ అశోక్,కమలయ్య గారి యాదగిరి, గొడిగాంపు నర్సింలు, కొత్తపేట రాములు,బండ అంజయ్య,శ్యాసని,వెంకటేష్,కమలయ్య గారి నర్సింలు,శేషని లచ్చయ్య, వజ్జ వెంకటేష్ వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రాథమిక పాఠశాలకు డిజిటల్ టీవీని బహుకరించిన పూర్వ విద్యార్థి



**అక్షరవిజేత మహబూబాబాద్ :** శివకోటి నర్సయ్య జ్ఞాపకార్థం కుమారుడు పాఠశాల పూర్వ విద్యార్థి శివకోటి వెంకటాచారి రామా సహాయం శ్రీధర్ రెడ్డి చొరవతో కొలిశెట్టి సత్యనారాయణ,శ్రీధర్ రెడ్డి చేతుల మీదుగా ప్రాథమిక పాఠశాల కంబాలపల్లి ప్రధానోపాధ్యాయులు గుగులోత్ లక్ష్మికి డిజిటల్ టీవీని అందించడం జరిగింది.ఈ సందర్భంగా కంబాలపల్లి కాంప్లెక్స్ హెడ్మాస్టర్ దోలి గిరిజ మాట్లాడుతూ...పాఠశాలలో ఏఐ తరగతులకు డిజిటల్ తరగతుల బోధనకు ఉపయోగపడే స్మార్ట్ టీవీ ని బహుకరించడం ఆదర్శనీయం అని.ఇది పాఠశాల విద్యార్థిని విద్యార్థులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని స్మార్ట్ టీవీ ద్వారా పిల్లలు స్క్రీన్ పైనే మెథడ్ విధానంలో పాఠ్యాంశాలను సులభంగా అర్థం చేసుకుంటూ నేర్చుకోగలరని,డిజిటల్ తరగతుల ద్వారా పాఠ్యాంశాలను క్షుణ్ణంగా స్పష్టంగా అర్థం చేసుకోగలరని ప్రభుత్వము ప్రాథమిక పాఠశాలలో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఏఐ తరగతులకు కూడా స్మార్ట్ టీవీ ఎంతో ఉపయోగపడుతుందని అన్ని తరగతులకు సంబంధించిన గణిత,భాషా సామర్థ్యాలను సాధించగలరు.తరగతి సామర్థ్యాలను సంపూర్ణంగా సాధించగలరని అన్నారు.అంతేకాకుండా పరిసరాల విజ్ఞానమును సంబంధించిన కీలక అంశాలను దృశ్య రూపంలో చూపించడం ద్వారా విద్యార్థులు సులభంగా పాఠ్యాంశాలను అర్థం చేసుకుంటారని అన్నారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి లక్ష్మి మాట్లాడుతూ డిజిటల్ స్మార్ట్ టీవీని బహుకరించిన శివకోటి వెంకటాచారికి ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలియజేస్తూ వారిని అభినందించారు.ఈ కార్యక్రమంలో కంబాలపల్లి ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు ఉప్పలయ్య,వెంకటేశ్వర్లు,ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు ఆవునూరి రవి,సిహెచ్ శ్రీజ,అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ అలివేలు,విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే శ్రీగణేష్ ఆధ్వర్యంలో సంకే రవీందర్ పుట్టినరోజు వేడుకలు







**అక్షర విజేత, హైదరాబాద్ బ్యూరో :** కాంగ్రెస్ నేత సంకె రవీందర్ పుట్టిన రోజు సందర్భంగా ఎమ్మెల్యే శ్రీగణేష్ శుభాకాంక్షలు తెలిపారు. కంటోన్మెంట్ ఎమ్మెల్యే పార్టీ కార్యాలయంలో కేక్ కట్ చేసి రవీందర్ కు తినిపించారు. అనంతరం శాలువాతో సత్కరించారు. ఈ వేడుకల్లో కాంగ్రెస్ పార్టీ నేతలు జంపన ప్రతాప్, ముప్పిడి మధుకర్, దేవాలయ చైర్మన్ ప్రభాకర్ యాదవ్, మారుతీ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# తెలుగు ప్రజల సంక్షేమ చరిత్రలో డాక్టర్ వైయస్ఆర్ సంతకం శాశ్వతం

కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్







**అక్షర విజేత, హైదరాబాద్ బ్యూరో:** తెలుగు ప్రజలకు సంక్షేమ పథకాలను అందించి చరిత్రలో నిలిచిన నేత డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి అని ఎమ్మెల్యే శ్రీ గణేష్ కొనియాడారు. దివంగత సీఎం వైయస్ఆర్ 16 వ వర్ధంతి సందర్భంగా పికెట్ లోని ఆయన కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. పేద ప్రజల సంక్షేమం, అభివృద్ధి కోసం నిబద్ధతతో సేవలు అందించారని గుర్తు చేశారు. వైఎస్సార్ స్వయంగా డాక్టర్ కావడం తో పేద ప్రజల వైద్యం కోసం ఆరోగ్యశ్రీ పథకాన్ని అమలు చేసి ప్రజల గుండెల్లో దేవుడయ్యారని స్పష్టం చేశారు. రైతన్నల కోసం సంపూర్ణ రుణమాఫీ చేసిన చరిత్ర డాక్టర్ వైఎస్ఆర్ కే దక్కిందని వెల్లడించారు. విద్యార్థుల కోసం ఫీజు రియంబర్స్ మెంట్ పథకాన్ని అమలు చేసి పేద విద్యార్థులు సైతం ఇంజనీరింగ్, మెడిసిన్ చదివేలా అండగా నిలిచిన గొప్ప మహా నీయుడని పేర్కొన్నారు. ఆయన లేని లోటు కాంగ్రెస్ పార్టీతో పాటు యావత్ తెలుగు రాష్ట్రాలకు తీరని లోటన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నేతలు జంపన ప్రతాప్, ముప్పిడి మధుకర్,మారుతీ గౌడ్, గణేష్ దేవాలయ చైర్మన్ ప్రభాకర్ యాదవ్, కార్యకర్తలు, వైఎస్సార్ అభిమానులు పాల్గొన్నారు.

# పెన్షన్ దారుల మహా గర్జన విజయవంతం చెయ్యాలి

అర్హులైన అందరికీ నూతన పెన్షన్స్ ఇవ్వాలి





**అక్షర విజేత, గణపురం:** గణపురం మండల కేంద్రంలో పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాలమేరకు సెప్టెంబర్ 9న చలో హైదరాబాద్ వికలాంగుల చేయూత పెన్షన్ దారుల మహాగర్జన విజయవంతం చేయాలని గణపురం గ్రామపంచాయతీ ఆవరణలో ఎమ్మార్పీఎస్ గణపురం మండల ఇంచార్జ్ బొల్లి బాబు మాదిగ, అధ్యక్షతన సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది.ఈ కార్యక్రమానికి ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి భూపాలపల్లి జిల్లా ఇన్చార్జి ఎంఎస్పి ములుగు జిల్లా అధ్యక్షులు మడిపల్లి శ్యాంబాబు మాదిగ,ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి రాష్ట్ర నాయకులు అంబాల చంద్రమౌళి మాదిగ హాజరైనారు. ఈ సమావేశంలో వికలాంగులకు పెన్షన్ 4000 నుండి6000 పెంచాలని, వృద్ధులు, వితంతువు, బీడీ,చేనేత ,కల్లుగీత కార్మికుల పెన్షన్ 2000 నుండి 4000కు పెంచాలనిఅర్హులైన అందరికీ నూతన పెన్షన్లు మంజూరు చేయాలనిఆగస్ట 13 డిమాండ్ల సాధన కై సెప్టెంబర్ 9న హైదరాబాద్,పద్మశ్రీ మందకృష్ణ మాదిగఆధ్వర్యంలో పరేడ్ గ్రౌండ్ లోలక్షలాది మందితో జరగనున్న మహాగర్జనవిజయవంతానికై వికలాంగులు,వృద్ధులు, వితంతువులు చేయూత పెన్షన్ దారులందరూ తరలిరావాలని కోరడం జరిగింది.ఈ కార్యక్రమంలో నోముల శ్రీనివాస్ మాదిగ , ఎమ్మార్పీఎస్ ఎంఆర్పి జయశంకర్ భూపాలపల్లి జిల్లా సీనియర్ నాయకులు దోర్నాల రాజేందర్ మాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు ఎర్ర భద్రయ్య మాదిగ, ఎమ్మెస్పీ భూపాలపల్లి మండల అధ్యక్షులు భుజ్యహరిలాల్, విహెచ్ పిఎస్ మండల అధ్యక్షులు గణపురంఆలూరి పోశయ్య,ఆలూరి భద్రమ్మ, పల్లె నరసయ్య, ఆలూరి బాలమ్మ,పాయం మల్లయ్య, బైరపాక సాంబలక్ష్మి, ఆలూరి మొగిలి,ఆలూరి సార నరసయ్య, ఆలూరి లక్ష్మి ,కొంపెల్లి సాంబయ్య, సిలువేరి విద్యాసాగర్, విహెచ్పిఎస్ నాయకులు, వృద్ధులు వితంతులు, వికలాంగులుఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# వైభవంగా వినాయక నవరాత్రి ఉత్సవాలు

వినాయక మండపంలో సామూహిక కుంకుమార్చనలో పాల్గొన్న మహిళా మణులు



**అక్షర విజేత, పెద్ద శంకరంపేట్:** పెద్ద శంకరంపేట్ మండలంలో వినాయక నవరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నారు. వినాయక మండపాల వద్ద పూజలు భజనలతో భక్తులు వినాయకుని పూజిస్తున్నారు అన్నదాన కార్యక్రమాలతో మండపాల వద్ద భక్తుల సందడి నెలకొంది. ఈ సందర్భంగా మార్కండేయ మందిరంలో నెలకొల్పిన గణనాథుని వద్ద పురోహితులు కృష్ణ శర్మ ఆధ్వర్యంలో పద్మశాలి మహిళా మణులు సామూహిక కుంకుమార్చన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని కుంకుమార్చన గావించి లలిత సహస్రనామాలు పఠించారు. అనంతరం గుజ్జరి స్వప్న కనకరాజు ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.

# గుడుపల్లి గ్రామ శివారులో నాలా కబ్జా కథనానికి స్పందించిన డి ఈ

గుడుపల్లి గ్రామ శివారులో నాలా కబ్జా చేసిన వారికి త్వరలో నోటీసులు

ఇరిగేషన్ డీ ఈ రవికుమార్



**అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి :** వికారాబాద్ మున్సిపల్ పరిధిలోని గుడు పల్లి గ్రామ శివారులో నాలా కబ్జా కథనానికి ఇరిగేషన్ డీ ఈ రవికుమార్ స్పందించారు. మంగళవారం అక్షర విజేత దినపత్రికలో వెలువడిన కథనానికి ఇరిగేషన్ డి ఈ స్పందించి గుడుపల్లి గ్రామ శివారులోని సర్వే నంబర్ 104, 105లో నాలా కబ్జాకు గురైన ప్రదేశాన్ని ఇరిగేషన్ డి ఈ సందర్శించారు. కొందరు రియల్ ఎస్టేట్ వ్యాపారులు భూ కబ్జాలకు పాల్పడడమే కాకుండా, నాలాలను కబ్జా చేస్తున్నారు. నాలా కబ్జాకు గురైతే భవిష్యత్ తరాలకు చాలా ఇబ్బందికరంగా మారుతుంది. గుడుపల్లి గ్రామ శివారులో కబ్జాకు గురైన నాలను డి ఈ సందర్శించి ఆయన మాట్లాడుతూ, నాలా పరిసర ప్రాంతాలలో ఫామ్ హౌస్ లు కానీ, రిసార్ట్ లు నిర్మించే సమయంలో తప్పనిసరిగా ఇరిగేషన్ నుండి క్లియరెన్స్ తీసుకోవాలని అన్నారు. గుడుపల్లి గ్రామ శివారులో నాలా కబ్జాకు గురైన సందర్భంగా త్వరలో ఇరిగేషన్ కార్యాలయం తరఫున నోటీసులు అందజేస్తామని అన్నారు. ఎంతటి వారైనా నాలాను కబ్జా చేస్తే ఊరుకునే ప్రసక్తే లేదని అన్నారు.

# కాళేశ్వరంపై కాంగ్రెస్ చేస్తున్న కుట్ర వైఫల్యాలపై ధర్నాలో ఆసిఫాబాద్ ఎమ్మెల్యే

**అక్షర విజేత అదిలాబాద్ ప్రతినిధి:-** కొమరం భీమ్ ఆసిఫాబాద్ పట్టణ కేంద్రంలోని అంబేద్కర్ చౌక్ చౌరస్తా లో కాళేశ్వరం ప్రాజెక్టుపై కుట్రపూరిత ఆరోపణలు చేస్తూ తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కే. చంద్రశేఖర్ రావు పై మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు పై నిందలు వేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా మంగళవారం ఆసిఫాబాద్‌లో ఎమ్మెల్యే కోవ లక్ష్మి భారీ ధర్నా నిర్వహించారు బి.ఆర్.ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదేశాల మేరకు ఎమ్మెల్యే కోవ లక్ష్మి కలిసి ఆసిఫాబాద్ బి.ఆర్.ఎస్ శ్రేణులు నాయకులు కార్యకర్తలు ఈ నిరసనలో పెద్ద సంఖ్యలో పాల్గొని కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరిని తీవ్రంగా ఖండించారు ఈ ధర్నా లో ఎమ్మెల్యే కోవ లక్ష్మి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను తప్పుదోవ పట్టించడానికి డైవర్షన్ పాలిటిక్స్ కు పాల్పడుతోందని గత తొమ్మిదిన్నర సంవత్సరాలుగా అద్భుతంగా పనిచేసిన కాళేశ్వరం ప్రాజెక్టును ఇప్పుడు పలచటి పునాదులతో కూడిన ప్రాజెక్టుగా చిత్రీకరించడం వెనుక దుర్బుద్ధి ఉందని ఆరోపించారు కాళేశ్వరం ప్రాజెక్టును రాజకీయాలకు వాడుకుని తెలంగాణ రైతులకు అన్యాయం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నిలదీశారు ఓటుకు నోటు కేసులో దొరికిన దొంగ కాళేశ్వరం పై తప్పుడు ప్రచారాలు చేస్తూ రాసక్షానందం పండుతున్న రేవంత్ రెడ్డి అసెంబ్లీలో కూడా హరీష్ రావు కాళేశ్వరం ప్రాజెక్టు కోసం పవర్ పాయింట్ ప్రెసెంటేషన్ ఇస్తా అంటే అడ్డగోలుగా మంత్రులు పదే పదే అడ్డు రావడం ఇచ్చిన హామీలు పక్కకు పెట్టి ప్రజలను మోసం చేస్తూ అభివృద్ధి రాష్ట్ర





ప్రయోజనాలకోసం దృష్టి పెట్టకుండా రాహుల్ గాంధీ డబ్బు మూటలు పంపుతూ తెలంగాణ ప్రజలను పిడుస్తున్న మీ కాంగ్రెస్ ప్రభుత్వం కనీసం కాళేశ్వరం ప్రాజెక్టు పై మీకు అహగాహన ఉన్నదా కేసీఆర్ ఆనవాళ్లు లేకుండా చేస్తా అని పేర్లు మారిస్తే సరిపోదు మీకు స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని బుద్ధి చెప్తారని ప్రజా పాలన కాదు రాక్షస పాలన నడుస్తుంది ఎమ్మెల్యే ఆరోపించారు మీ కాంగ్రెస్ ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి కాళేశ్వరం ప్రాజెక్టు లో అవినీతి లేదు రేవంత్ రెడ్డి అడిస్తున్న డ్రామా అందుకే నేను అసెంబ్లీ కి రాలేదు అని స్పష్టంగా చెప్పాడు ని పార్టీ నేతలే నిన్ను నమ్మట్లేదు ఇకనైనా బుద్ధి తెచ్చుకో ఎలాంటి మచ్చలేని మా నాయకుడు కెసిఆర్ పై అబద్దాలు సృష్టిస్తు ఇబ్బంది పెట్టె ప్రయత్నం చేస్తున్నావు కబడ్దార్ రేవంత్ రెడ్డి మంగళవారం రోజు హైకోర్టు కూడా కెసిఆర్ గారిపై ఎలాంటి విచారణ చెయ్యద్దు అని తీర్పు వచ్చింది ఈ తీర్పు మీ ప్రభుత్వానికి ఒక చెంప పెట్టు లాంటిది కొమురం భీం వట్టివాగు ఆడా ప్రాజెక్టు లు కుంగి డ్యామేజ్ అయ్యాయి కవర్లతో కప్పి కవర్ చేస్తున్నారు మేము ఎవరి పై కేసు పెట్టాలి రేవంత్ చంద్రబాబు కు చంద్రబాబు మోడీ మెప్పు కోసం పాకులడుతూ బనకచర్ల కోసం కోసం ఆడుతున్న డ్రామాలు బి.ఆర్.ఎస్ పార్టీ తెలంగాణ ప్రజల పక్షాన పోరాడుతూనే ఉంటుందని, కాళేశ్వరం కుట్ర పై కాంగ్రెస్ విషం చిమ్ముతూ కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న కుట్రలను ప్రజలను ప్రజలు అన్ని గమనిస్తున్నారు అని అన్నారు ఈ నిరసన కార్యక్రమంలో పాల్గొన్న పార్టీ నాయకులకు కార్యకర్తలకు మరియు ప్రజలకు ఆమె ధన్యవాదాలు తెలిపారు ఈ కార్యక్రమం లో వివిధ మండలాల ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

# పరిసరాలలో మురుగునీటి గుంటలు లేకుండా చూసుకోవాలి

**ఇంటి చుట్టూ పరిసరాలను శుభ్రపరచుకోవాలి**

**ప్రజలు వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలి**

**మండల ప్రత్యేక అధికారి సాగర్,ఎంపీడీవో అశోక్ కుమార్**



**అక్షర విజేత గజ్వేల్ :** సిద్దిపేట జిల్లా మర్కూక్ మండలం శివార్ వెంకటాపూర్ గ్రామంలో ఫ్రైడే డ్రై డే, కార్యక్రమంలో భాగంగా మంగళవారం మండల ప్రత్యేక అధికారి సాగర్,ఎంపీడీవో అశోక్ కుమార్ గ్రామప్రత్యేక అధికారి డేబోరా రాణి గ్రామంలోని ప్రధాన వీధుల గుండా ఇంటింటికి తిరిగి సీజనల్ వ్యాధులతో జాగ్రత్తగా ఉండాలని,మన చుట్టూ ఉన్న పరిసరాలలో మురుగునీటి గుంటలు లేకుండా చూసుకోవాలని,ఇంటిని ఏప్పటికప్పుడు శుభ్రంగా ఉంచుకోవాలని,పగిలిన కుండలు,టైర్లు,కొబ్బరి చిప్పలు,లేకుండా నీటి నిలువ లేకుండా చూసుకోవాలని ప్రజలకు అవగాహన కల్పించడం జరిగింది.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి వారు మాట్లాడుతూ వర్షాకాలంలో ప్రజలందరూ అప్రమత్తంగా ఉండి ఇంటి పరిసరాలను మురికి నీటి గుంటలు లేకుండా చూసుకోవాలని,వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని,ప్రతి మంగళవారం,శుక్రవారం ఫ్రైడే డ్రైడే, పాటించి ఇంటిలో అపరిశుభ్రంగా ఉన్న పనికిరాని వస్తువులను బయటపడేసి,ఇంటిని,ఇంటి పరిసరాలను శుభ్రపరచుకోవాలన్నారు.ఇంటిలోకి దోమలు రాకుండా దర్వాజలకు,కిటికీలకు,జాలిలు బిగించుకోని దోమల నుండి రక్షణ పొందాలన్నారు,నిద్రిస్తున్న సమయంలో దోమతెరలు వాడాలని,వేడివేడి ఆహార పదార్థాలు తినాలని, గోరువెచ్చని నీళ్లు తాగాలని ఎవరికైనా జ్వరాలు,జలుబు,వాంతులు,విరోచనాలు,అయితే వెంటనే గ్రామంలో ఆశ వర్కర్స్ గాని,స్థానిక ఏఎన్ఎం కు గాని దగ్గరలో ఉన్న హాస్పిటల్లో సంప్రదించగలరని తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి నవ్య ఆశ వర్కర్ నవనీత తదితరులు పాల్గొన్నారు.

# నవచైతన్య యూత్ అధ్వర్యంలో గుండం గణపతి వద్ద అన్నదానం





**అక్షర విజేత, ఏర్గట్ల :** మండల కేంద్రంలోని నవచైతన్య యూత్ అధ్వర్యంలో గుండం గణపతి వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రసాద వితరణ చేసి అన్నదానం చేయడం జరిగింది.అన్నదానం కార్యక్రమంలో గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని గణేషుని దర్శించుకుని బోజనాలు ఆరగించడం జరిగింది. ప్రతీ సంవత్సరం లాగే ఈ ఏడాది కూడా ఘనంగా పూజలు,రుచి కరమైన వంటకాలతో అన్నదానం నిర్వహించడం జరిగిందని యూత్ అధ్యక్షులు పొతుకూరి మహేష్,ఉపాధ్యక్షులు మార మహిపాల్ తెలిపారు. ఈ కార్యక్రమంలో నవచైతన్య యూత్ సభ్యులు ,భక్తులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# కృష్ణయ్య కుటుంబానికి ఆర్థిక సాయం చేసిన గ్రామ యువత



**అక్షర విజేత, చిన్నంబావి :** చిన్నంబావి మండల పరిధిలోని బెక్కెం గ్రామానికి చెందిన పరిమళ కృష్ణయ్య గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతు మరణించడం జరిగింది.ఈ విషయం తెలుసుకున్న బెక్కెం గ్రామ ఎస్సీ కాలనీ యువకులు పెద్దలు అందరూ కలిసి పెద్ద మనసుతో తమకు తోచిన సాయంగా కాలనీలో ఉన్న అందరుకలసి పరిమళ కృష్ణయ్య, కుటుంబానికి తమ వంతు సాయం గా 30,000 రూపాయలు ఆర్థిక సహాయం చేశారు. గ్రామంలో ఎవరికైనా ఇబ్బంది కలిగినచో తమ దృష్టికి తీసుకువస్తే మాకు తోచిన సహాయం మేము చేస్తామని వారు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రాము,పవన్,శ్రీనివాసులు(టీచర్ వెంకటేష్,(పంచాయతీ సెక్రెటరీ),కురుమూర్తి, మహేష్ బాబు(కానిస్టేబుల్),కురుమూర్తి(మాజీ సర్పంచ్) రవి(టీచర్) స్వాములు, గోవిందు, రాజు,చరణ్, తేజ,చిన్న గట్టు (మాజీ సర్పంచ్)చిట్టమ్మ , భాను ప్రకాష్,శరత్, రాము,,రాంబాబు, శ్యాం ప్రసాద్, వీరందరు కలసి ఇక నుంచి ఆ కుట్టుభానికి అండగా ఉంటామని పరిమళ కృష్ణయ్య కుటుంబానికి భరోసానిచ్చారు.

# మాజి ఆర్మీ జవాన్ అంటూ సాగు బూముల కబ్జాకు యత్నం.....







**అక్షర విజేత, నందిపేట్ :** నిజామాబాద్ జిల్లా నందిపేట్ మండలం చిమ్రాజ్ పల్లి శివారులో అదే గ్రామానికి చెందిన జంజూర్ హరినారాయణ వారి కుటుంబ సభ్యుల భూమిని అదే గ్రామానికి చెందిన మాజీ ఆర్మీ ఉద్యోగి హనుమంత్ అతని బావమరిది తోట రాజేశ్వర్ తో కలిసి కబ్జాకు యత్నించారు విషయం తెలుసుకున్న బాధితులు హుటాహుటిన వారిని అడ్డుకోవడం తో కొంత సేపు వాగ్వాదం జరిగింది జర్నలిస్టు లు హనుమంత్ ను ప్రశ్నించగా తను మాజీ ఆర్మీ ఉద్యోగి అని తనకు ప్రభుత్వం భూమి ఇస్తుంది అని పొంతన లేని సమాధానాలు చెప్తున్నాడు వీడియో చిత్రీకరణ చేస్తుండగా ఫోన్ లాగుకొని బెదిరింపులు చేయడం జరిగింది.బాధితులు తమకు న్యాయం చేయాలని కోరుతున్నారు, దేవీపట్నం ఊర చెరువు శిఖం భూమి కూడా హనుమంత్ కుటుంబ సభ్యులు కబ్జా చేసినారు అని పట్టా కాగితాల్లో కంటే ఎక్కువ భూమి ఆక్రమించుకున్నారు అని గతంలో కూడా రాజేశ్వర్ పై పలు అవినీతి ఆరోపణలు ఉన్నాయి అని వారిపై చట్టరీత్య చర్యలు తీసుకోవాలని బాధితులు కోరుతున్నారు.

# యూరియా కొరతను తీర్చాలని



**అక్షర విజేత, చేవెళ్ల :** యూరియా బస్తాలు లేక రైతులు అల్లాడుతున్నారని బీఆర్ఎస్ పార్టీ రంగారెడ్డి జిల్లా మాజీ డీసీఎంఎస్ ఛైర్మెన్ పట్లోళ్ల కృష్ణారెడ్డి, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు దేశమొల్ల ఆంజనేయులు అన్నారు. యూరియా కొరతను తీర్చాలని మంగళవారం చేవెళ్ల మండలకేంద్రంలో నియోజకవర్గ బిఆరెస్ నాయకులు బీజాపూర్ జాతీయ రహదారిపై బైఠాయించి ధర్నా చేసి, నిరసన తెలిపారు. ముఖ్యమంత్రి దిష్టిబొమ్మ దగ్ధం చేసే ప్రయత్నాన్ని పోలీసులు భగ్నం చేశారు.బిఆరెస్ నాయకులను అరెస్ట్ చేసి స్టేషన్ కు తరలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యూరియా కొరుతతో రైతులు సొసైటీల వద్ద పడిగాపులు కాస్తుంటే పాలకులు కొరత లేదని చెప్పడం విడ్డూరమన్నారు. పదేళ్లలో లేని ఎరువుల కొరత ఇప్పుడు ఎందుకు వచ్చింది? అని ప్రశ్నించారు. వర్షంలో తడుస్తూ, అర్ధరాత్రులు ఎరువుల కోసం మహిళా రైతులు రోడ్ల మీద నిలబడి ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఎరువుల కొరతకు సంబంధించి కాంగ్రెస్ ప్రభుత్వమే కారణమంటూ నినాదాలు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత రైతులు అరిగోస పడుతున్నారన్నారు. సకాలంలో రైతుబంధు అందక ఎరువులు లేక అష్టకష్టాలు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రైతులు ఏ సమయంలో ఏమీ కావాలో అవగాహన లేక ప్రభుత్వం పని చేస్తుందని విమర్శించారు. అబద్దాల మాటలు, తప్పుడు ప్రచారాలు చేస్తూ పబ్బం గడుపుతున్నారని మండిపడ్డారు. రైతులకు యూరియా కొరత తీర్చాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీలు, మాజీ ఎంపీపీలు, మాజీ సర్పంచులు, పార్టీ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్మూర్ టౌన్

**రిజర్వేషన్ల పరిమితి ఎత్తివేతతో బీసీలకు న్యాయం....**



**అక్షర విజేత, అర్మూర్ :** ఆర్మూర్ పట్టణంలో రిజర్వేషన్ పరిమితిని ఎత్తివేస్తూ కేబినెట్ నిర్ణయం తీసుకోవడం హర్షనీయమని బీసీ సెల్ ఆర్మూర్ పట్టణ అధ్యక్షుడు దొండి రమణ. ప్రకటనలో అన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలతోపాటు విద్య, ఉద్యోగాలలో బీసీలకు 42 శాతం వర్తించేలా సామాజిక ఆర్థిక న్యాయం జరిగేలా అసెంబ్లీలో బిల్లు ప్రవేశపెట్టి గెజిట్ ఇవ్వాలని, బలహీన వర్గాలకు ఇచ్చిన మాటకు కట్టుబడి ప్రజాప్రభుత్వం అసెంబ్లీలో కేబినెట్ సమావేశం తీసుకుని చరిత్రలో నిలిచిందన్నారు. రిజర్వేషన్ల పరిమితి పెంచడంపై ఆర్మూర్ పట్టణ బీసీల తరపున సీఎం రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

# నవ యువ సేవా సంఘం గణేష్ వద్ద ఘనంగా గణపతి హొామం

**కుంకుమార్చనలు-విశేష పూజలు**



**అక్షరవిజేత,పాపన్నపేట :** గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మండల కేంద్రమైన పాపన్నపేట నవయువ సేవా సంఘం గణేష్ మండపం వద్ద మంగళవారం అత్యంత ఘనంగా గణపతి హొామం, కుంకుమార్చన, విశేష పూజలు జరిగాయి. అర్చకులు దిగంబర శర్మ, శేషాద్రి శర్మల ఆధ్వర్యంలో గణపతి హొామం నిర్వహించారు.అర్చకుల వేద మంత్రోచ్ఛరణల మధ్య పూజ అంగరంగ వైభవంగా పూజలు నిర్వహించారు. భక్తులు పెద్దఎత్తున భక్తిశ్రద్ధలతో గణేష్ మహారాజ్ ను దర్శించుకొన్నారు. పలు ప్రత్యేక పూజల అనంతరం అన్నప్రసాద కార్యక్రమం చేపట్టారు.గణపతి హొామం దాతగా లింగంపేట నరేందర్ గౌడ్, అన్నప్రసాద దాతగా గజవాడ రాజేశ్వర్ లు వ్యవహరించారు. నిర్వాహకులు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

# అన్ని దానాల కన్న అన్నదానం గొప్పది

**తోగటి వేలాద్రి హైమావతి.**



**అక్షర విజేత : మునగాల :** అన్ని దానాల కన్నా అన్నదానం చాలా గొప్పదని ఉత్తమ్ పద్మావతి యువసేన వ్యవస్థాపన అధ్యక్షుడు తోకటి వేలాద్రి హైమావతి అన్నారు. మండల కేంద్రము పోలీస్ స్టేషన్ ఆవరణలో సేవ యూత్ ఆధ్వర్యంలో గణపతి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ అన్నదాన కార్యక్రమమును అన్నదాతలైన వేలాద్రి హేమవతి దంపతులు, రాఘవేంద్ర కుమార్ మనోహర్ కుమార్.పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హిందూ పురాణాల ప్రకారం, దానాల్లో ఉత్తమమైన దానం అన్నదానమని పెద్దలు చెబుతారు. ఎందుకంటే ఒకపూట భోజనం పెట్టి ఆకలితో ఉన్న వారి కడుపు నింపొచ్చు. ఇలా ఇతరుల కడుపు నింపడం వల్ల ఎంతో పుణ్యం లభిస్తుందని చాలా మంది నమ్ముతారని ఈ సందర్భంగా తెలియజేశారు. గణపతి నవరాత్రుల సందర్భంగా అన్నదానం చేయడం నా పూర్వజన్మ సుకృతం అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకుడు గంధం సైదులు,సేవ యూత్ సభ్యులు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# సీనియర్ జర్నలిస్టు కర్రె ప్రకాష్ అనారోగ్యంతో మృతి: సంతాపం తెలియజేసిన మాసాయి పేట మండల ప్రెస్ క్లబ్ జర్నలిస్టులు



**అక్షర విజేత మాసాయిపేట :** చేగుంట మండల కేంద్రానికి చెందిన సీనియర్ జర్నలిస్టు దిశ రిపోర్టర్ కర్రె ప్రకాష్ అనారోగ్యంతో చికిత్స పొందుతూ మంగళవారం ఆసుపత్రిలో మృతి చెందాడు. ఆయన గత కొద్ది రోజులుగా అనారోగ్యంతో బాధపడుతుండగా చికిత్స నిమిత్తం కుటుంబ సభ్యులు హైదరాబాదులోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చేర్పించగా, పరిస్థితి విషమించి మృతి చెందాడు. ప్రకాష్ ప్రజాశక్తి, ఆంధ్రజ్యోతిలో పనిచేశారు. ప్రస్తుతం దిశ రిపోర్టర్ గా పనిచేస్తున్నారు. ప్రకాష్ కు భార్య పుష్పలత, ఇద్దరు కుమారులు విక్కి, సాకేత్ కుమార్తె వైష్ణవి ఉన్నారు. సీనియర్ జర్నలిస్టు కర్రె ప్రకాష్ మృతి పట్ల మసాయి పెట జర్నలిస్టులు తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు.

# ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపరిచే దిశగా కళాకారులు ఉండాలి

**జిల్లా మదనపు కలెక్టర్ లింగ్యా నాయక్**





**అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి :** ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలతో పాటు ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపరిచే దిశగా కళారూపాలు ఉండాలని జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్ సూచించారు. జిల్లాలో తెలంగాణ సాంస్కృతిక సారధి లో పనిచేస్తున్న గారెపాక బిక్షపతి, చింతల స్వప్న లు రంగారెడ్డి జిల్లాకు బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ ఛాంబర్ లో ఇరువురికి జిల్లా పౌర సంబంధాల అధికారి ఆకుల చెన్నమ్మ, సిబ్బందితోపాటు జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్ శాలువాలతో సన్మానం చేసి శుభాకాంక్షలు తెలిపారు. జిల్లాలో కళారూపాల ద్వారా ప్రభుత్వ సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాల ప్రచారంతోపాటు పరిసరాల పరిశుభ్రత, ప్రజల వ్యక్తిగత ఆరోగ్యలపై తీసుకోవాల్సిన జాగ్రత్తలు, అంటువ్యాధులు తదితర అంశాలపై ప్రజల్లో చైతన్యం తీసుకోవడానికి కళారూపాలు ఎంతగానో దోహద పడ్డాయన్నారు. బదిలీపై వెళ్తున్న కళాకారులు ఆయా జిల్లాలో తమ వృత్తి ధర్మాన్ని పాటిస్తూ, సాంస్కృతి కార్యక్రమాల్లో తమ నైపుణ్యాన్ని పెంచుకుంటూ ప్రజల్లో వివిధ అంశాలపై అవగాహన కల్పిస్తూ అధికారుల మన్ననలను పొందాలని అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్ సూచించారు.

# నూతన యం.ఈ.ఓ.కు శుభాకాంక్షలు తెలిపిన వడుప్స వరంగల్ జోన్ ప్రతినిధులు



**అక్షర విజేత వరంగల్ ప్రతినిధి :** మంగళవారం రోజున ఉదయం వరంగల్ మండల ఎంఈఓ గా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ఎస్. వెంకటేశ్వర్ ని మట్టేవాడ లోని కార్యాలయంలో వడుప్సా (ట్రస్మా ) వరంగల్ జోన్ అధ్యక్షులు కూచన క్రాంతి కుమార్ ఆధ్వర్యంలో మర్యాదపూర్వకంగా కలిసి బొకే ఇచ్చి శాలువాతో సత్కరించడం జరిగింది బడ్జెట్ ప్రైవేట్ పాఠశాలలు ఎదుర్కొంటున్న సమస్యల గురించి చర్చించడం జరిగింది ఎంఇఓ తగు సూచనలు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో వడుప్సా (ట్రస్మా )వరంగల్ జిల్లా కోశాధికారి ఠాగూర్ జ్ఞానేశ్వర్ సింగ్, జిల్లా సలహాదారులు పొన్నోజు చక్రపాణి, జిల్లా అకాడమిక్ కన్వీనర్ మడిపల్లి రాజు,వరంగల్ జోన్ కార్యదర్శి వేల్పుగొండ శ్రీనివాస్, కోశాధికారి కూరపాటి మోహన్, సలహాదారులు కొడిమెల రవి,జోన్ ప్రతినిధులు నందాల చందర్ బాబు,మార్త. యుగంధర్ రాజు, కూచన విశ్వేశ్వర్, చెన్నూరి అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మాజీ ముఖ్యమంత్రి వర్యులు డాక్టర్ వై ఎస్ ఆర్ వర్ధంతి



**అక్షర విజేత ఆలేరు :** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం మంతపురి గ్రామంలో మంగళవారం రోజున పాఠశాలలో పిల్లలకు పండ్లు పంపిణీ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో టిపిసిసి ప్రధాన కార్యదర్శి పల్లె శ్రీనివాస్ గౌడ్ బండి నాగన్న గ్రామ శాఖ అధ్యక్షులు నోముల చందు కస్తూరి వెంకటేష్ గుమ్మడి సోములు కొరుటూరి సిద్ధులు పల్లె రాజ్యాలు ఐలి శ్రీను కొరటూరి సతీష్ మారగాని నరసయ్య ఎండి షరీఫ్ బిట్కూరి మల్లయ్య తదితరులు పాల్గొన్నారు

## జర్నలిస్టుల కాలనీలో మౌలిక సదుపాయాలు విద్యుత్ పోల్స్ ను ఏర్పాటు చేయాలి

మాజీ ఎమ్మెల్యే పట్లోళ్ల శశిధర్ రెడ్డి





**అక్షరవిజేత, పాపన్నపేట :** జర్నలిస్టుల కాలనీలో కనీస మౌలిక సదుపాయాలను- విద్యుత్ పోల్స్ ను ఏర్పాటు చేయాలని మెదక్ మాజీ శాసనసభ్యులు పట్లోళ్ల శశిధర్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మెదక్ పట్టణంలోని జర్నలిస్టుల కాలనీలో అంతా కలియతిరిగారు. అనంతరం శశిధర్ రెడ్డి మాట్లాడుతూ జర్నలిస్టుల కాలనీలోకి వెళ్లేందుకు రోడ్లు సైతం లేవని, వర్షపు నీరు వెళ్లేందుకు డ్రైన్స్ ను నిర్మించాలని, కొందరు జర్నలిస్టుల ఇళ్ళ ముందు విద్యుత్ స్తంభాలు లేవని అధికారులు ఏర్పాటు చేయాలని కోరారు. కాలనీ మొత్తం పిచ్చి మొక్కలతో పూర్తిగా నిండిపోయి చిట్టడవిగా మారిందని, అందరి వార్తలు రాసే వారి కాలనీలో మౌలిక వసతులు కరువయ్యాయని శశిధర్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. కాలనీలో నెలకొన్న సమస్యలన్నింటినీ ముఖ్యమంత్రి- ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని శశిధర్ రెడ్డి తెలిపారు.

## శ్రీరామ యూత్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం



**అక్షర విజేత,చిన్నంబావి :** చిన్నంబావి మండల పరిధిలోని గూడెం గ్రామంలో శ్రీరామ యూత్ ఆధ్వర్యంలో గూడెం పాత గ్రంథాలయం దగ్గర సోమవారం ఏర్పాటు చేసిన విగ్నేశ్వరుని పూజ మరియు అన్నదాన కార్యక్రమానీ నిర్వహించారు. శ్రీరామ యూత్ తరుపున విగ్నేశ్వరుని పూజలో పాల్గొన్న దంపతులు శోభ ధర్మారెడ్డిలు వేద పండితులచే పూజా కార్యక్రమాన్ని చేయించారు తదనంతరం వివిధ దంపతులు కూడా ఈపూజా కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది. శ్రీరామ యూత్ ఆధ్వర్యంలో మహిళలు ఉదయం నుంచి అనేక కార్యక్రమాల్లో పాల్గొంటూ వీరికి తోడు గా మాజీ సర్పంచ్ మావిలపల్లి చక్రవర్తి ,గ్రామస్తులు సహాయ సహకారాలు అందిస్తూ అన్నదాన కార్యక్రమంలో పాల్గొని గ్రామంలో 500 మందికి పైబడి అన్నదానాన్ని చేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమానికి గ్రామస్తులు చేసిన సహకారానికి శ్రీరామ యూత్ అసోసియేషన్ తరుపున అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో శ్రీ రామా యూత్ సభ్యుల తో పాటు, మాజీ సర్పంచ్ మావిళ్ళపల్లి చక్రవర్తి, మాజీ ఉపసర్పంచ్ మేకల చిట్టెమ్మ గోపాల్, ధర్మారెడ్డి, అంబయ్య గారి పెద్ద కురుమయ్య, షేర్ పల్లి నాగరాజు, మద్దూరి చిన్న కురుమయ్య, సింగోటం వెంకటేష్, మేకల బాలస్వామి తదితరులు పాల్గొన్నారు.

## ఒక రైతుకు ఒకటే బస్తా యూరియా

సరైన సమయానికి యూరియా అందక ఆవేదనలో రైతులు



**అక్షర విజేత పరకాల ప్రతినిధి :** సంగెం మండలం గవిచర్ల గ్రామంలో యూరియా కొరకు ఉదయం 7 గంటల నుండి బారులు తీరిన రైతులు గవి చర్ల గ్రామంలో యూరియా బస్తాల కొరకు రైతులు ఉదయం నుండి వేచి చూస్తుంటే ఒక్కొక్క రైతుకు ఒక బస్తానే ఇస్తామని అధికారులు చెప్పడంతో రైతులు ఆవేదన వ్యక్తం చెందారు. సరైన సమయానికి పంటలకు యూరియా అందకపోవడంతో తగిన దిగుబడి రాక మళ్ళీ అప్పుల పాలవ్వడం తప్ప ఇంకేమీ లేదు అని అన్నారు. ఈ ప్రభుత్వానికి రైతులు తాగిన గుణపాఠం చెప్తామని హెచ్చరించడం జరిగింది. ఇప్పటికైనా రైతుల ఆవేదన అర్థం చేసుకొని ప్రభుత్వం మరియు కాంగ్రెస్ నాయకులు కొరత లేకుండా యూరియా సరఫరా చేయాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు లేదంటే వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో ఓట్లు ఎలా అడుగుతారో చెప్పాలని ఓట్లకు వచ్చిన వారికి తగిన గుణపాఠం చెప్తామని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు.

## సంక్షేమ పథకాలను చూసి యువత భారతీయ జనతా పార్టీలో చేరికలు





**అక్షర విజేత మాసాయిపేట :** మెదక్ జిల్లాలో మాసాయిపేట మండలం లోని వివిధ గ్రామాలలో కేంద్ర ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను చూసి యువత భారతీయ జనతా పార్టీలో చేరుతున్నారని జిల్లా అధ్యక్షులు వాల్దాస్ వాళ్ళ మల్లేష్ గౌడ్ అన్నారు. మాసాయిపేట మండలం కొప్పులపల్లి గ్రామంలో మంగళవారం వివిధ పార్టీలకు చెందిన సుమారు 25 మంది యువకులు అగ్రవరం శ్రీకాంత్, దేవుని భాను ప్రసాద్, సందీప్ గౌడ్, అగ్రహారం గణేష్, అగ్రహారం రాజు, కర్రే రాజు, విగ్నేష్, దేవనూరి గణేష్, బాలయ్య, యాదగిరి, కొత్తూరు కిషన్ తదితరులు బిజెపిలో చేరారు. వారిని జిల్లా అధ్యక్షులు మల్లేష్ గౌడ్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా కార్యకర్తలు పని చేయాలని దిశా నిర్దేశం చేశారు. కేంద్ర ప్రభుత్వ నిధులతోనే గ్రామాలలో అభివృద్ధి కార్యక్రమాలు కొనసాగుతున్నాయని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు మొలుగు నాగేందర్ రెడ్డి, ఉపాధ్యక్షులు పాపని శ్రీకాంత్, శివకుమార్ గౌడ్ ఓబీసీ మోర్చా మండల అధ్యక్షుడు నగేష్ ఎస్సీ మోర్చా మండల అధ్యక్షుడు ఆకారం బాబు, సోషల్ మీడియా కన్వీనర్ దేవనూరి సాయి సీనియర్ నాయకులు ముక్క యాదగిరి ఆర్ ఎస్ ఎస్ పోచయ్య, రాజిరెడ్డి, ఇంద్రసేనారెడ్డి, భూత్ అధ్యక్షులు రాములు, రవి, శ్రీనివాస్ రెడ్డి, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు

## ఉపాధ్యాయులకు ఓరియంటేషన్ కార్యక్రమం



**అక్షర విజేత అదిలాబాద్ ప్రతినిధి:-** కొమురం భీమ్ కాగజ్ నగర్ జడ్పి ఉన్నత పాఠశాలలో మంగళవారం మండల గణిత భౌతిక జీవ శాస్త్ర ఉపాధ్యాయులకు ఖాన్ అకాడమీ ఓరియంటేషన్ కార్యక్రమం జరిగింది తెలంగాణ ప్రభుత్వ ఆదేశాల మేరకు ఖాన్ అకాడమీ షెడ్యూల్ ను ప్రతి పాఠశాలలో అనుసరించి బోధన చేయాలని మండల విద్యాధికారి వాసాల ప్రభాకర్ సూచించారు ఈ కార్యక్రమానికి రిసోర్స్ పర్సన్ గా మంచేర్ల రాజేశం వ్యవహరించారు మండలంలోని వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు

## ప్రశాంత వాతావరణంలో గణేష్ నిమజ్జనోత్సవానికి ఏర్పాటు



శోభాయాత్ర మార్గాన్ని పరిశీలించిన కలెక్టర్, సీపీ

అపశృతులకు తావులేకుండా ముందు జాగ్రత్తలు చేపట్టాలని ఆదేశం







**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** ప్రశాంత వాతావరణంలో ఆనందోత్సాహాల నడుమ గణేష్ నిమజ్జనోత్సవం జరుపుకోవాలని కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి పిలుపునిచ్చారు. పోలీస్ కమిషనర్ పి.సాయిచైతన్య, ఇతర అధికారులతో కలిసి ప్రత్యేక బస్సులో కలెక్టర్ మంగళవారం వినాయక శోభాయాత్ర కొనసాగే మార్గాలను పరిశీలించారు. జిల్లా కేంద్రంలోని దుబ్బ ప్రాంతం నుండి శోభాయాత్ర ప్రారంభం కానుండగా, భారీ విగ్రహాలను నిమజ్జనం చేసే యంచ శివారులోని గోదావరి బ్రిడ్జి వరకు గల మార్గాన్ని కలెక్టర్, సీ.పీ నిశితంగా పరిశీలన జరిపారు. అక్కడక్కడా చెడిపోయి ఉన్న రోడ్లను యుద్ధ ప్రాతిపదికన మరమ్మతులు చేయించాలని పంచాయతీరాజ్, ఆర్ అండ్ బీ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. శోభాయాత్రకు ఎలాంటి ఆటంకాలు తలెత్తకుండా రోడ్లకు ఇరువైపులా అడ్డంగా ఉన్న చెట్ల కొమ్మలను తొలగించాలని, తక్కువ ఎత్తులో ఉన్న విద్యుత్ తీగలను పైకి భిగించాలని సూచించారు. జానకంపేట్ రైల్వే క్రాసింగ్ మీదుగా ఎనిమిది అడుగులకు పైబడి ఎత్తు కలిగిన విగ్రహాలను తరలించే వీలు లేకపోవడంతో ప్రత్యామ్నాయ మార్గంగా నందిపేట మండలంలోని ఉమ్మెడ గోదావరి బ్రిడ్జి వద్ద భారీ విగ్రహాలను నిమజ్జనం చేయనున్నారు. ఈ నేపథ్యంలో ఉమ్మెడ మార్గాన్ని, బ్రిడ్జి వద్ద గోదావరి ప్రవాహాన్ని పరిశీలించారు. యంచ గోదావరి బ్రిడ్జి తో పాటు, ఉమ్మెడ వద్ద భారీ విగ్రహాల నిమజ్జనం కోసం సరిపడా క్రేన్లను అందుబాటులో ఉంచాలని, తగిన లైటింగ్ వ్యవస్థను ఏర్పాటు చేసుకోవాలని, గజ ఈతగాళ్లను సిద్ధంగా ఉంచాలని, జనరేటర్, అంబులెన్సు, మెడికల్ క్యాంపు లను ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. నిమజ్జనోత్సవంలో ఏ చిన్న అపశ్రుతి జరగకుండా ముందస్తుగానే అన్ని జాగ్రత్త చర్యలు చేపట్టాలని సూచించారు. కాగా, నిజామాబాద్ నగరంలో శోభాయాత్ర కొనసాగే దుబ్బా ప్రాంతం నుండి వినాయక బావి వరకు గల ప్రాంతాలను సైతం కలెక్టర్, సీ.పీలు సందర్శించారు. వినాయక బావి వద్ద అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ, సార్వజనిక్ గణేష్ మండలి ప్రతినిధులతో కలిసి నిమ్మజన ఏర్పాట్ల విషయమై కలెక్టర్, సీ.పీ సమాలోచనలు జరిపారు. వినాయక నిమజ్జన శోభాయాత్రకు అవసరమైన అన్ని సదుపాయాలు అందుబాటులో ఉండేలా జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో చర్యలు తీసుకుంటున్నామని ఈ సందర్భంగా కలెక్టర్ వెల్లడించారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు ఆస్కారం లేకుండా ప్రశాంత వాతావరణంలో ఆనందోత్సాహాల నడుమ శోభాయాత్ర నిర్వహించుకోవాలని సూచించారు. ప్రధానంగా విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా, నీటిలో మునిగి గల్లంతు కావడం, రోడ్డు ప్రమాదాలకు గురి కావడం వంటి ఘటనలు ఎక్కువగా జరిగేందుకు ఆస్కారం ఉన్నందున అన్ని జాగ్రత్తలు తీసుకుంటూ అప్రమత్తంగా వ్యవహరించాలని సూచించారు. పోలీస్, ఫైర్, ఆర్ అండ్ బీ, ట్రాన్స్కో, పంచాయతీరాజ్, ఫిషరీస్, రెవెన్యూ తదితర శాఖలన్నీ సమన్వయంతో పని చేస్తున్నాయని తెలిపారు. జానకంపేట్ రైల్వే క్రాసింగ్ వద్ద హై వోల్టేజ్ విద్యుత్ లైన్ ఉన్నందున ఎనిమిది అడుగుల కంటే ఎక్కువ ఎత్తు కలిగిన భారీ విగ్రహాలను ప్రత్యామ్నాయ మార్గం ద్వారా నిమజ్జనానికి ఉమ్మెడ గోదావరికి తరలించాలని సూచించారు. ఈ మేరకు ఉమ్మెడ వద్ద కూడా నిమజ్జనానికి అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని అన్నారు. పోలీసులతో సమన్వయం చేసుకుని, వారి సూచనలు పాటిస్తూ, నిర్దేశించిన మార్గం మీదుగా శోభాయాత్ర జరపాలని గణేష్ మండపాల నిర్వాహకులను కలెక్టర్ కోరారు. కలెక్టర్ వెంట అదనపు కలెక్టర్ అంకిత్, కిరణ్ కుమార్, ఆర్మూర్ సబ్ కలెక్టర్ అభిజ్ఞాన్ మాల్వియా, భైంసా డివిజన్ సబ్ కలెక్టర్ సంకేత్ కుమార్, అదనపు డీసీపీ బస్వారెడ్డి, నిజామాబాద్ ఆర్డీఓ రాజేంద్రకుమార్, నగర పాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్, ఏసీపీలు రాజా వెంకట్ రెడ్డి, వెంకటేశ్వర్ రెడ్డి, మస్తాన్ రావు, మున్సిపల్, ఆర్ అండ్ బీ, అగ్నిమాపక, ఫిషరీస్, పంచాయతీరాజ్, రెవెన్యూ తదితర శాఖల అధికారులు ఉన్నారు.

## ట్రాన్స్ఫార్మర్ లో కాపర్ వైర్ దొంగతనం చేస్తున్న 4గురు దొంగలను అరెస్టు చేసిన మునగాల పోలీసులు

రైతులకు నష్టం జరిగేలా చర్యలకు పాల్పడితే చట్టపరమైన కఠిన చర్యలు తప్పవు.

డిఎస్పి శ్రీధర్ రెడ్డి. సీఐరామకృష్ణారెడ్డి

ఎస్సై ప్రవీణ్ కుమార్







**అక్షర విజేత సూర్యాపేట ప్రతినిధి :** కోదాడ సబ్ డివిజన్ పోలీస్ కార్యాలయం నందు కేసు వివరాలు వెల్లడించిన కోదాడ డిఎస్పి శ్రీధర్ రెడ్డి. సీఐ రామకృష్ణారెడ్డి మునగాల ఎస్సై ప్రవీణ్ కుమార్ పోలీసు సిబ్బంది ఉన్నారు.

**కేసు వివరాలు :**

ఈ సంవత్సరం మార్చి నెల మరియు మే నెలలో మునగాల గ్రామ పరిధిలోని నాగార్జునసాగర్ కెనాల్ పై లిఫ్టుల కోసం అమర్చిన విద్యుత్ ట్రాన్స్ఫామర్ ల నుండి కాపర్ వైర్ దొంగతనం చేయడం జరిగిందని సంబంధిత అధికారులు రైతులు ఫిర్యాదు చేయడం జరిగింది దీనిపై మునగాల స్టేషన్ నందు కేసు నమోదు చేయడం జరిగింది. రైతులకు నష్టం జరగకుండా ఉండాలి నిందితులను అరెస్టు చేయాలని జిల్లా ఎస్పీ నరసింహ ఐపిఎస్ గారి ఆదేశాల మేరకు నిరంతరం ఎన్ఎస్పీ కెనాల్ పై పోలీస్ పెట్రోలింగ్ నిర్వహిస్తూ స్థానిక ప్రజలను అప్రమత్తం చేయడం జరిగినది. కేసు దర్యాప్తులో ఉండగా ఈరోజు ఉదయం నమ్మదగిన సమాచారంపై బరాఖతగూడెం వద్ద నాగార్జునసాగర్ కెనాల్ పై అనుమానాస్పదంగా వ్యక్తులు ఉన్నారని సమాచారం రాగా మునగాల ఎస్సై తన టీం తో కలిసి అక్కడికి వెళ్లి అక్కడ అనుమానాస్పదంగా ఉన్న నలుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకొని పోలీస్ స్టేషన్ కు తరలించడం జరిగినది. వీరిని విచారించగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఒంగోలు పట్టణానికి చెందిన పాలకుర్తి వెంకటరామయ్య వయసు 26 సంవత్సరాలు, గుంటకళ్ళ కాజేశ్వరరావు 27 సంవత్సరాలు, బోయపాటి అశోక్ కుమార్ 27 సంవత్సరాలు, దేవరకొండ ఇషాంక్ 29 సంవత్సరాలు, పరారీలో ఉన్న వ్యక్తి బలిగా శ్రీకాంత్ 28 సంవత్సరాలు గా గుర్తించడం జరిగినది. విచారించగా మునగాల, నడిగూడెం మండలాల పరిధిలో ఎన్ఎస్పీ కెనాల్ పై ట్రాన్స్ఫార్మర్లలో కాపర్ వైర్ దొంగతనం చేసినట్లు వర్తించడం జరిగినది. వీరు నుండి 2 లక్షల 50 వేల రూపాయల నగదు స్వాధీనం చేసుకోవడం జరిగింది. నిందితుడు వెంకటరామయ్య గతంలో కాపర్ వైర్ దొంగతనాలు చేసిన కేసులో నిందితుడిగా ఉన్నాడు. దొంగతనం చేసిన కాపర్ వైర్ ను ఒంగోలు నెల్లూరు తిరుపతి ప్రాంతాల్లో గుర్తు తెలియని వ్యక్తులకు ఫ్యాక్టరీ ఏజెంట్లకు కిలో రూ.400 చొప్పున అమ్ముతున్నట్లు గుర్తించడం జరిగినది. అరెస్ట్ చేయబడిన నిందితులు అందరూ స్నేహితులు. అంతా చెడు తిరుగుళ్ళు, దుర్వ్యసనాలు కు బానిస అయినారు, వీరందరికీ నేర చరిత్ర ఉన్నది. వీరంతా సులభంగా డబ్బు సంపాదించాలనే దురుద్దేశ్యంతో పాలపర్తి వెంకట్రామయ్య కి గతం లో కాపర్ వైర్ లు దొంగతనం చేసి అమ్ముకునే చరిత్ర ఉన్న నేపథ్యంలో వీరంతా కలసి ఒంగోల్ సిటి నందు సెల్ఫ్ డ్రైవ్ పేరుతో గుర్తు తెలియని కార్ లను కిరాయికి తీసుకుని వచ్చి ఇక్కడ దొంగతనాలకు పాల్పడ్డారు. విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ ల నుండి అర్ధరాత్రి వేళ ట్రాన్స్ఫార్మర్ టాప్ పైకి లేపి దానిలో గల కాపర్ వైర్ ను దొంగతనం చేసి ఒంగోల్, నెల్లూర్ మరియు తిరుపతి ఏరియాల యొక్క ఫ్యాక్టరీ లకు సంభందించిన గుర్తు తెలియని ఏజెంట్ కు కిలో ఒక్కంటికి రూ. 400 చొప్పున అమ్ముకుంటూ వచ్చిన డబ్బుతో జల్సాలు చేస్తూ రైతుల లిఫ్ట్ లు డ్యామేజీ చేయటంతో పాటు ఎలక్ట్రిసిటీ డిపార్ట్మెంట్ ఆస్తులకు నష్టం కలిగించారు. వీరంతా కలసి మొత్తం సుమారు (5) క్వింటాళ్ల కాపర్ వైర్ ను దొంగతనం చేసినారు. వీరి అరెస్ట్ లో కీలకంగా వ్యవహరించిన మునగాల సీఐ డి. రామకృష్ణ రెడ్డి, సీసీస్ ఇన్స్పెక్టర్ శివ కుమార్, ఎస్సై బి. ప్రవీణ్ కుమార్, ఎస్సై , ఐడి పార్టీ స్టాఫ్ రామారావు, కొండలు, అదే విధంగా సూర్యాపేట సీసీస్ ఎస్సై హరికృష్ణ, యాదవేంద్ర రెడ్డీ, సిబ్బంది మల్లేశ్, శివ, ఆనంద్, శ్రీను లను కోదాడ డీస్పీ ఎం. శ్రీధర్ రెడ్డి ఈ సందర్భంగా అభినందించినారు.

## 5న జరిగే టీజేఎఫ్ నగర మహాసభలను జయప్రదం చేయండి




నగర మహాసభలకు మంత్రి తుమ్మల రాక

జర్నలిస్టులు పెద్ద ఎత్తున తరలిరండి

టియుడబ్ల్యూజే టీజేఎఫ్ జిల్లా అధ్యక్షులు ఆకుతోట ఆదినారాయణ పిలుపు



**అక్షర విజేత ఖమ్మం:** ఈనెల 5వ తేదీన జరిగే తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ (టి జె ఎఫ్) ఖమ్మం నగర మహాసభలను విజయవంతం చేయాలని, ఈ సభలకు రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ముఖ్య అతిథిగా హాజరుకానున్నారని టి యు డబ్ల్యూ జే (టి జే ఎఫ్) జిల్లా అధ్యక్షులు ఆకుతోట ఆదినారాయణ, ప్రధాన కార్యదర్శి చిర్రా రవి లు పిలుపునిచ్చారు. ఖమ్మం ప్రెస్ క్లబ్ లో మంగళవారం ఖమ్మం నగర కమిటీ, ప్రెస్ క్లబ్ కమిటీ, ఎలక్ట్రానిక్ మీడియా కమిటీ ముఖ్య నేతల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో యూనియన్ జిల్లా అధ్యక్షులు ఆకుతోట ఆదినారాయణ, ప్రధాన కార్యదర్శి చిర్రా రవి లు మాట్లాడుతూ.. జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం తెలంగాణ జర్నలిస్టు ఫోరం ముందుండి పోరాడుతుందని, ప్రధానంగా ఇళ్ల స్థలాల సమస్య పరిష్కారం కోసం దశల వారి ఆందోళనలకు సిద్ధం కావాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. అక్రిడేషన్ ల ప్రక్రియకు కాలయాపన చేయకుండా త్వరితగతిన అక్రిడేషన్లు ఇవ్వాలని, అదే విధంగా హెల్త్ కార్డులను అర్హులైన జర్నలిస్టులకు అందే విధంగా చూడాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇళ్ల స్థలాల సాధన కోసం ఎంతటి త్యాగానికైనా సిద్ధమని, యూనియన్ పక్షాన చేపట్టే ఆందోళనలో ప్రతి జర్నలిస్టు భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈనెల 5 న ఐఎంఏ హాల్లో జరిగే యూనియన్ నగర మహాసభలను విజయవంతం చేయాలని ఈ కార్యక్రమానికి జర్నలిస్టులు పెద్ద ఎత్తున తరలిరావాలని వారు పిలుపునిచ్చారు. ఈ మహాసభలకు రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ముఖ్య అతిథిగా హాజరుకానున్నారని కావున ఈ సభలను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టి యు డబ్ల్యూ జె (టి జె ఎఫ్) ఎలక్ట్రానిక్ మీడియా ప్రధాన కార్యదర్శి శెట్టి రజినీకాంత్, జిల్లా ఉపాధ్యక్షులు వెలుగు ప్రశాంత్ రెడ్డి, మందుల ఉపేందర్, వనం నాగయ్య, సీనియర్ జర్నలిస్ట్ రామిశెట్టి విజేత, మందటి రమణ,చక్రవర్తి, ఖమ్మం ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గుద్దేటి రమేష్ బాబు, కార్యదర్శి కొరకొప్పుల రాంబాబు, నగర ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షులు యలమందల జగదీష్, కార్యదర్శి కర్రిషా అశోక్, నాయకులు సంతోష్, పి.పానకాల రావు, మీడియా ఇంచార్జ తిరుపతిరావు, అప్పారావు, ఇసాంపల్లి వెంకటేశ్వర్లు, మోహన్, వెంకటకృష్ణ, గోవింద్, పులి శ్రీను, నల్లమోతు శ్రీనివాస్ , వెంకటరెడ్డి , ప్రభాకర్ రెడ్డి,రోజా, పెంటి వెంకటేశ్వర్లు, కుమార్, ఉపేందర్, ఎస్ డి యాదగిరి, శ్రీధర్, నున్న నాగేశ్వరరావు, రాయల వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## నవరాత్రి ఉత్సవాలు శోభయమానంగా జరుపుకోవాలని



**అక్షర విజేత సూర్యాపేట ప్రతినిధి :** గణేష్ నవరాత్రి ఉత్సవాలను భక్తులు శోభయ మానంగా జరుపుకోవాలని 45 వ వార్డు కౌన్సిలర్ గండూరి పావని కృపాకర్ అన్నారు. జిల్లా కేంద్రంలోని 45వ వార్డు గండూరి జానకమ్మ వాటర్ ప్లాంట్ వద్ద గణేష్ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వినాయక విగ్రహం వద్ద మంగళవారం లంబోదరుడికి ప్రత్యేక పూజలు చేసిన అనంతరం వారు అన్నప్రసాద వితరణ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించి మాట్లాడారు. గణేష్ నవరాత్రి ఉత్సవాలను అత్యంత భక్తిశ్రద్ధలతో భక్తులు నవరాత్రులు నిర్వహించుకోవడం అభినందనీయం అన్నారు. మూడు వేల మందికి అన్నదానం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. విఘ్నేశ్వరుని కి నవరాత్రులు పూజిస్తూ స్వామివారి కృపకు పాత్రులు కావాలని ఆకాంక్షించారు. పోలీస్ శాఖ ఆదేశాల ప్రకారం నిమజ్జనం ను ప్రశాంతంగా నిర్వహించాలని చెప్పారు. విగ్నేశ్వరుని ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని పేర్కొన్నారు. నిమజ్జన కార్యక్రమానికి వార్డు నుంచి అత్యధికంగా మహిళలు, పెద్దలు, అధిక సంఖ్యలో హాజరు కావాలని కోరారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ జిల్లా నాయకులు, పట్టణ క్లాత్ మర్చంట్ అసోసియేషన్ అధ్యక్షులు గండూరి కృపాకర్, గణేష్ నవరాత్రి యూత్ ఉత్సవ కమిటీ సభ్యులు తల్లాడ ప్రసన్న, కుక్కడపు భిక్షం, కుక్కడపు కృష్ణ, కొప్పు సందీప్, ఉపేందర్, శంకర్, సాయి, వేణు, శివ, శ్రీకాంత్, కార్తీక్, ఉప్పి, తదితరులు పాల్గొన్నారు..

# యూరియా కోసం రోడ్డెక్కిన అన్నదాతలు

**యూరియా కోసం బారులు దీరిన రైతన్నలు**
**మహబూబాబాద్ ఇల్లందు ప్రధాన రహదారిపై రైతుల ధర్నా**
**గణపతి బప్పా మోరియా కావాలయ్య యూరియా అంటూ నినాదాలు**
**ప్రజా పాలనలో అన్నిటికి అరిగోస పడుతున్నామంటున్న రైతులు**



**అక్షరవిజేత బయ్యారం :** యూరియా కోసం అన్నదాతలకు కష్టాలు తప్పడం లేదు.యూరియా కొరత కారణంగా రైతులకు సమస్యగా మారింది.నిత్యం యూరియా దుకాణాల వద్ద రైతులు ఆరా తీస్తున్నారు.మంగళవారం బయ్యారం మండల కేంద్రాలకు యూరియా వస్తుందన్న విషయం తెలుసుకున్న రైతులు ఉదయం నుంచి బారులు తీరారు.ఒక బస్తా యూరియా కోసం రైతులు గంటల తరబడి క్యూలో వేచి ఉండాల్సిన దుస్థితి నెలకొన్నది.బయ్యారంలోని పీఏసీఎస్ కార్యాలయంలో యూరియా వచ్చింది అంటూ యూరియా కోసం వేకువజాము నుంచి రైతులు పడిగాపులు కాశారు.దీంతో చాలామంది రైతులకు యూరియా లభించక నిరాశతో వెనుదిరిగారు.రైతులు తప్పని పరిస్థితిలలో రోడ్డుపై బేటాయించి డౌన్ డౌన్ నినాదాలతో హోరెత్తించారు. విషయం తెలుసుకున్న బయ్యారం ఎస్సై తిరుపతి తన సిబ్బందితో వచ్చి రైతులను నచ్చచెప్పే ప్రయత్నం చేశారు.అయినప్పటికీ వినకపోవడంతో తహసిల్దార్,వ్యవసాయ శాఖ అధికారిని పిలిపిచ్చి యూరియా ఎక్కడ ఆలస్యం అవుతుందో రైతులకు వివరించే ప్రయత్నం చేశారు.ఇటీవల కురిసిన వర్షాలకు వానకాలం సీజన్లో సాగు చేసిన వరి,మొక్కజొన్న తదితర పంటలు ఎదిగేందుకు యూరియా అవసరం ఉండడంతో రైతులు ఇబ్బందులు పడుతున్నారు.ఈ సీజన్లో యూరియా కొరత ఉందంటూ ప్రభుత్వం ముందస్తుగా మాకు చెప్పి పంటలు వేసే వాళ్ళమే కాదు అని దేశానికి అన్నం పెట్టే రైతన్నకు సరైన సమయంలో ఎరువులు సరఫరా చేయకపోవడంతో ఇక మాకు యూరియా లభించదేమోనని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

# వినాయక నిమజ్జనానికి భారీ బందోబస్తు



**అక్షర విజేత ఆలేరు :** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణ కేంద్రంలో జరుగునున్న గణేష్ నిమజ్జనం ఉత్సవాలకు సంబందించి అన్నీ ఏర్పాట్లు పూర్తి చేస్తున్నట్టు పట్టణ సీఐ తెలిపారు ఆలేరు పట్టణ కేంద్రంలో కేంద్రంలోని గ్రామాలను కలిపి చిన్న పెద్ద కలిసి దాదాపు 150 వినాయకుల విగ్రహాలు ఉన్నాయని వాటిని నిమజ్జనం బాహుపేట స్టేజీ దగ్గర లో ఉన్న గోధుమ కుంటలో క్రేన్ లైటింగ్స్ ఏర్పాటు చేశామని వివరించారు కొలనుపాకలోని కాశీపురం చెరువు వద్ద బందోబస్తు ఏర్పాట్లు చేశామని తరలించే అంశంపై నిర్వాహకులకు ఇప్పటికే తగు సూచనలు ఇచ్చినట్లు ఆయన పేర్కొన్నారు నిర్మజనం కట్టుదిట్టమైన భద్రత చర్యలు ఎలాంటి ఆవాంఛనీయ సంఘటనలు గొడవలు కాకుండా చేపట్టామని అనుకున్న సమయానికి నిమజ్జనం పూర్తయ్యేలా పకడ్బందీగా ఏర్పాట్లు చేస్తున్నట్లు సీఐ యాలాద్రి తెలిపారు ఈ సందర్భంగా సుమారు 200 మంది పోలీసు సిబ్బందిని నియమించి భద్రత ఏర్పాట్లు చేస్తున్నట్లు ఆయన వెల్లడించారు

# కాగజ్ నగర్ బస్ స్టాండ్ వద్ద భారీగా విదేశీ మద్యం సీసాలు స్వాధీనం



**అక్షర విజేత కాగజ్ నగర్ ప్రతినిధి :** కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా టాస్క్ ఫోర్స్ పోలీసులు మంగళవారం కాగజ్ నగర్ బస్ స్టాండ్ వద్ద ఒక కారును తనిఖీ చేయగా, 1,050 సీసాల (90 మి.లీ) నిషేధిత దేశీ మద్యం, సుమారు రూ. 63 వేల విలువైనది, స్వాధీనం చేసుకున్నారు. ఈ ఘటనలో మహారాష్ట్రకు చెందిన విశాల్, దినేష్ మిత్ర, కాగజ్ నగర్కు చెందిన జె. శ్రీకాంత్ను అదుపులోకి తీసుకున్నారు. అక్రమ మద్యం రవాణా, విక్రయాలపై కఠిన చర్యలు తప్పవని ఎస్పీ కాంతిలాల్ పాటిల్ హెచ్చరించారు.

# గణేష్ నవరాత్రి ఉత్సవాలలో పాల్గొన్న ఏఐసీసీ రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి







**అక్షర విజేత సూర్యాపేట ప్రతినిధి :** శ్రీశ్రీశ్రీ గణేష్ నవరాత్రోత్సవాలలో భాగంగా సూర్యాపేట పట్టణంలోని ఆంజనేయ స్వామి గుడి వద్ద డీసీసీ ప్రధాన పొలగాని బాలు గౌడ్ ఆహ్వానం మేరకు గణనాథుడు వద్ద ఏర్పాటు చేసిన అన్నప్రసాదం వితరణ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి తదితరులు పాల్గొన్నారు

# కాగజ్ నగర్లో బీఆర్ఎస్ రాస్తా రోకో



**అక్షర విజేత కాగజ్ నగర్ ప్రతినిధి :** కాగజ్ నగర్లో మంగళవారం బీఆర్ఎస్ నేతలు రాస్తారోకో నిర్వహించి, కాంగ్రెస్ కుట్రలు, పిసి ఘోష్ కమిషన్ నివేదికపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. నియోజకవర్గ కన్వీనర్ లెండుగురే శ్యామ్ రావు ఆధ్వర్యంలో జరిగిన ఈ నిరసనలో, కేసీఆర్, హరీష్ రావుపై జరుగుతున్న రాజకీయ కుట్రలను తిప్పికొడతామని నాయకులు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున కార్యకర్తలు పాల్గొన్నారు.

# పేదవాడి గుండెల్లో కొలువైన మహానేత వైఎస్ఆర్





**అక్షర విజేత ఎర్రుపాలెం:** ప్రజా సేవకే తన జీవితాన్ని అంకితం చేసిన మహానేత డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డిని మండల అధ్యక్షుడు వేమిరెడ్డి సుధాకర్ రెడ్డి పేర్కొన్నారు.ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి దివంగత వైయస్ రాజశేఖర్ రెడ్డి 16వ వర్ధంతి సందర్భంగా స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మంగళవారం మండల అధ్యక్షులు వేమిరెడ్డి సుధాకర్ రెడ్డి, ఏఎంసీ చైర్మన్ బండారు నరసింహారావు పార్టీ నాయకులు సమక్షంలో ఆయన చిత్రపటానికి పూలమాలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఏఎంసీ చైర్మన్ బండారు నరసింహారావు మాట్లాడుతూ ప్రతి పేదవాడి గుండెల్లో చిరస్మరణీయమైన స్థానాన్ని నిలుపుకున్న ఘన పాటి వైయస్సార్ కొనియాడారు.ఆయన చూపిన మార్గంలోనే మనమందరం పయనించాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని అప్పుడే ఆయనకు మనం నిజమైన నివాళులు అర్పించిన వారమవుతామన్నారు.మరో ప్రాముఖ్యమైన విషయం ఏమనగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బీసీలకు 42% రిజర్వేషన్ కల్పించి అసెంబ్లీలో తీర్మానం చేసిన సందర్భంగా ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి,ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క చిత్రపటాలకి పాలాభిషేకం చేసి స్వీట్లు పంచి సంబరాలు జరుపుకున్నారు.అనంతరం వేమిరెడ్డి సుధాకర్ రెడ్డి, ఏఎంసీ చైర్మన్ నరసింహ రావు,మండల బీసీ సెల్ అధ్యక్షులు కోటపాటి పాండురంగారావు మాట్లాడుతూ ఎన్నో సవాళ్లను, అవాంతరాలను ఎదుర్కొని బీసీ బిల్లును అమలు చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీ దేనని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కకు ప్రభుత్వ అధిష్టానానికి కృతజ్ఞతలు తెలియజేశారు.10 ఏళ్ల కేసీఆర్ పాలనలో బీసీలను అనగదొక్కటం వలన ఆ బిల్లుకు ఆమోదము లభించక మరణ శాసనం అయిందని మండిపడ్డారు. రాహుల్ గాంధీ మల్లికార్జునఖర్గే ఆశయాల మేరకు ఎవరి జనాభా ప్రకారం వారి వాటా దక్కాలన్న కృత నిశ్చయంతో కార్యచరణ రూపొందించారని పేర్కొన్నారు.20 నెలల కాంగ్రెస్ పాలనలో ప్రభుత్వం చేసిన ప్రజా పాలన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు బిసి రిజర్వేషన్ పథకం పై పెద్ద ఎత్తున కిందిస్థాయి వరకు తీసుకెళ్లాలని స్పష్టం చేశారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీని బలోపేతం చేసే దిశలో కార్యకర్తలు,మండలాల్లో, పట్టణాలలో,గ్రామాలలో విస్తృతంగా ప్రచారం చేయాల్సిన ఆవశ్యకత ఉందన్నారు.కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, వివిధ అనుబంధం సంఘ నాయకులు, క్లస్టర్ ఇంచార్జిలు, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, మరియు ఆత్మ కమిటీ డైరెక్టర్లు, యూత్ కాంగ్రెస్ నాయకులు,కాంగ్రెస్ అభిమానులు తదితరులు పాల్గొన్నారు

# శాలివాహన వెల్ఫేర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో అన్నదానం







**అక్షర విజేత ఖమ్మం:-** ఓం శ్రీ మహాగణాధిపతయే నమ: జోరు వానలో సైతం భక్తిశ్రద్ధలతో శ్రీ దక్ష ప్రజాపతి మరియు శాలివాహన వెల్ఫేర్ ట్రస్టు ఆధ్వర్యంలో అన్నదానం.ఖమ్మం నగరంలోని మయూరి సెంటర్లో ఎస్ వి కంటి ఆసుపత్రి వద్ద శ్రీశ్రీశ్రీ దక్ష ప్రజాపతి శాలివాహన సొసైటీ మరియు శాలివాహన వెల్ఫేర్ ట్రస్ట్ వారి ఆధ్వర్యంలో గణేష్ నిమజ్జన కార్యక్రమం సందర్భంగా అన్నదానం నిర్వహించారుఎంత భక్తిశ్రద్ధలతోటి నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో మయూరి సెంటర్లోని పలువురు అన్న దానం స్వీకరించారు.అన్నదానం అనంతరం కంటి ఆసుపత్రిలో ప్రతిష్ట చేసుకున్న మహాగణపతిని భక్తిశ్రద్ధలతోని ఖమ్మం సమీపంలోనిపుణ్యక్షేత్రమైన తీర్దాల కూడలి సంగమేశ్వరుని ఆలయ మున్నేరు గంగా ప్రవాహంలో భక్తిశ్రద్ధలతో నిమజ్జనం గావించారు ఈ కార్యక్రమంలో శ్రీ దక్ష ప్రజాపతి శాలివాహన సొసైటీ మరియు శాలివాహన వెల్ఫేర్ ట్రస్ట్ సభ్యులు భక్తులు పాల్గొని నిమజ్జన కార్యక్రమం అనంతరం సంగమేశ్వరుని దర్శించుకున్నారు.


# యూరియా కోసం రోడ్డెక్కిన అన్నదాతలు

**యూరియా కోసం బారులు దీరిన రైతన్నలు**
**మహబూబాబాద్ ఇల్లందు ప్రధాన రహదారిపై రైతుల ధర్నా**
**గణపతి బప్పా మోరియా కావాలయ్య యూరియా అంటూ నినాదాలు**
**ప్రజా పాలనలో అన్నిటికి అరిగోస పడుతున్నామంటున్న రైతులు**



**అక్షరవిజేత బయ్యారం :** యూరియా కోసం అన్నదాతలకు కష్టాలు తప్పడం లేదు.యూరియా కొరత కారణంగా రైతులకు సమస్యగా మారింది.నిత్యం యూరియా దుకాణాల వద్ద రైతులు ఆరా తీస్తున్నారు.మంగళవారం బయ్యారం మండల కేంద్రాలకు యూరియా వస్తుందన్న విషయం తెలుసుకున్న రైతులు ఉదయం నుంచి బారులు తీరారు.ఒక బస్తా యూరియా కోసం రైతులు గంటల తరబడి క్యూలో వేచి ఉండాల్సిన దుస్థితి నెలకొన్నది.బయ్యారంలోని పీఏసీఎస్ కార్యాలయంలో యూరియా వచ్చింది అంటూ యూరియా కోసం వేకువజాము నుంచి రైతులు పడిగాపులు కాశారు.దీంతో చాలామంది రైతులకు యూరియా లభించక నిరాశతో వెనుదిరిగారు.రైతులు తప్పని పరిస్థితిలలో రోడ్డుపై బేటాయించి డౌన్ డౌన్ నినాదాలతో హోరెత్తించారు. విషయం తెలుసుకున్న బయ్యారం ఎస్సై తిరుపతి తన సిబ్బందితో వచ్చి రైతులను నచ్చచెప్పే ప్రయత్నం చేశారు.అయినప్పటికీ వినకపోవడంతో తహసిల్దార్,వ్యవసాయ శాఖ అధికారిని పిలిపిచ్చి యూరియా ఎక్కడ ఆలస్యం అవుతుందో రైతులకు వివరించే ప్రయత్నం చేశారు.ఇటీవల కురిసిన వర్షాలకు వానకాలం సీజన్లో సాగు చేసిన వరి,మొక్కజొన్న తదితర పంటలు ఎదిగేందుకు యూరియా అవసరం ఉండడంతో రైతులు ఇబ్బందులు పడుతున్నారు.ఈ సీజన్లో యూరియా కొరత ఉందంటూ ప్రభుత్వం ముందస్తుగా మాకు చెప్పి పంటలు వేసే వాళ్ళమే కాదు అని దేశానికి అన్నం పెట్టే రైతన్నకు సరైన సమయంలో ఎరువులు సరఫరా చేయకపోవడంతో ఇక మాకు యూరియా లభించదేమోనని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.


# ఐ.డీ.ఓ.సీలో వినాయకునికి ప్రత్యేక పూజలు







**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** వినాయక చవితి వేడుకల్లో భాగంగా నిజామాబాద్ సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ ప్రాంగణం(కలెక్టరేట్)లో ప్రతిష్టించిన వినాయకుడికి మంగళవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. వివిధ శాఖల అధికారులు, ఉద్యోగులు భక్తి శ్రద్ధలతో పాల్గొన్నారు. వేద బ్రాహ్మణులచే సాంప్రదాయబద్ధంగా కుంకుమ పూజ నిర్వహించి ప్రసాద వితరణ గావించారు. రోజువారీగా వివిధ శాఖల ఆధ్వర్యంలో వినాయకుడికి భక్తి శ్రద్ధలతో పూజలు జరిపిస్తున్నారు. మంగళవారం నాటి పూజలో అధిక సంఖ్యలో మహిళా భక్తులు పాల్గొన్నారు.

# రాష్ట్ర బార్ కౌన్సిల్ ఎన్నికలు వెంటనే నిర్వహించాలి

**గోడ పత్రిక ఆవిష్కరణ**
**బార్ అసోసియేషన్ అధ్యక్షుడు తొండపు వెంకటేశ్వరరావు**




**అక్షర విజేత ఖమ్మం లీగల్:-** హైదరాబాద్ లోని తెలంగాణ హై కోర్ట్ అడ్వకేట్స్ అసోసియేషన్ హా ల్ లో బుధవారం అడ్వకేట్స్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో రాష్ట్ర స్థాయి న్యాయవాదుల సమావేశం నిర్వహించనున్నారు. దానికి సంబందించిన నో ఎలక్షన్స్ నో జస్టిస్ అనే గోడ పత్రిక ను తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ లీగల్ సెల్ చైర్మన్ న్యాయవాద వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు పొన్నం అశోక్ గౌడ్ ఆదేశాను సారం మంగళవారం కాంగ్రెస్ లీగల్ సెల్ కన్వీనర్ సింగం జనార్ధన్ ఆధ్వర్యంలో ఖమ్మం కోర్ట్ ఆవరణలో ఖమ్మం బార్ అసోసియేషన్ అధ్యక్షుడు తొండపు వెంకటేశ్వరరావు మరి కొంతమంది న్యాయవాదులతో కలిసి గోడ పత్రిక ను ఆవిష్కరించారు. దీని ముఖ్య ఉద్దేశం తెలంగాణ రాష్ట్ర న్యాయవాదుల సమస్యల పరిష్కారం కోసం న్యాయవాదులపై దాడులను అరికట్టాలని, అడ్వకేట్స్ రక్షణ చట్టంకు చేయవలసిన ఆవశ్యకత, జూనియర్ న్యాయవాదుల సంక్షేమం మరియు బార్ అసోసియేన్ల ఐక్యత అదేవిదంగా తెలంగాణ రాష్ట్ర బార్ కౌన్సిల్ ఎన్నికలు త్వరగా నిర్వహించాలని కోరుతూ బుధవారం హైకోర్టులో తలపెట్టిన సమావేశంకు ఖమ్మం న్యాయవాదులు హాజరై విజయవంతం చేయాలనీ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు తొండపు వెంకటేశ్వరరావు కోరారు. ఈ కార్యక్రమం లో , మాజీ అధ్యక్షులు మలీదు నాగేశ్వరరావు, కాంగ్రెస్ లీగల్ సెల్ కన్వీనర్ చంద్రశేఖర్ గుప్తా, జాయింట్ కన్వీనర్ కె .వి .వి లక్ష్మి, ఆవుల అనురాధ, న్యాయవాదులు మోజెస్ క్రిస్టఫర్, విప్లవ కుమార్, తౌఫిక్, హేమంత్, కరాటే రాము, శేఖర్ రాజు, ఎక్కిరాల రాంబాబు, మద్దెల వెంకటేశ్వర్లు, కొల్లి నాగేశ్వరరావు, అద్దంకి మధు , ప్రవీణ్ , రాము, ఎరుపుల ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# యూరియా కోసం బారులు తీరిన రైతులు




**అక్షర విజేత ,గణపురం:** గణపురం మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం లో గోదాం వద్ద లారీలోడు యూరియా నిలువ ఉందని రైతులకు యూరియా బస్తాలు ఇవ్వడం జరుగుతుందని తెలవడంతో రైతులు తెల్లవారుజాము నుంచే పెద్ద సంఖ్యలో అక్కడికి చేరుకొని చెప్పులను సైతం లైనులో ఉంచి రైతులు బారులు తీరారు. యూరియా బస్తాలు తక్కువగా ఉండడంతో రైతులు క్యూ లైన్ లో వేచి ఉండాల్సిన పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. రైతులకు సరిపడా యూరియాను అందించాలని ప్రభుత్వాన్ని కోరారు.

# “ఏక్ పేడ్ మాకే నామ్”

## అమ్మ(తల్లి) పేరు మీద మొక్కలు నాటుదాం



**అక్షర విజేత :** భారతదేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రవేశపెట్టిన(‘ఏక్ పేడ్ మాకేనామ్’ )పథకం అమ్మ పేరు మీద మొక్కలు నాటి సంరక్షించి భావితరాలకు బాసటగా నిలవాలని పలువురు అన్నారు.మంగళవారం రాయికల్ మండల వ్యాప్తంగా అమ్మ పేరు మీద మొక్కలు నాటే కార్యక్రమాన్ని ఘనంగా జరుపుకున్నారు.కాగా మండలంలోని వీరాపూర్ గ్రామంలో ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో అమ్మ పేరుతో మొక్కలు నాటే (ఏక్ పేడ్ మాకే నామ్) కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ సమాజంలో “తల్లిని మించినదైవం లేదు”, “మాతృదేవోభవ””అని నిత్యం కొలుస్తున్న అమ్మ అంటే అందరికీ ప్రేమ,ఆప్యాయత గౌరవమని,ఇలాంటి అమ్మ పేరుతో నాటిన మొక్కను అంతే గౌరవంగా పెంచితే అది వృక్షమై కొన్ని తరాలకు నీడను గాలిని అందిస్తుందని, పండ్ల మొక్క అయితే పండ్లతో కడుపు నింపుతుందని, మనిషి జీవితంలో అమ్మ మాదిరిగానే ప్రతి అవసరాన్ని తీర్చే మొక్కకు అమ్మకిచ్చినంత గౌరవం ఇవ్వాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆంజనేయులు,ఉపాధ్యాయులు హరికృష్ణ,పంచాయతీ కార్యదర్శి స్వర్ణ, ఫీల్డ్ అసిస్టెంట్ లక్ష్మణ్,కారోబార్ ఉరుమల్ల ప్రశాంత్, నాయకులు దిండిగాల రామస్వామి,మాద రాజేశం,ఉపాధి హామీ కూలీలు,గ్రామస్తులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# నేటి మొక్కలే రేపటి వృక్షాలు

## నాటిన ప్రతి మొక్కను సంరక్షించాలి

## భావితరాలను దృష్టిలో పెట్టుకొని మొక్కలు నాటాలి

## గజ్వేల్ ఇన్స్పెక్టర్ రవికుమార్,



**అక్షర విజేత గజ్వేల్ :** గజ్వేల్ పోలీస్ స్టేషన్ ఆవరణలో గజ్వేల్ ఇన్స్పెక్టర్ రవికుమార్, సిబ్బందితో కలసి వనమహోత్సవ లో భాగంగా మొక్కలు నాటారు.ఈ సందర్భంగా ఇన్స్పెక్టర్ రవికుమార్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా వన మహోత్సవ కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటడానికి ప్రత్యేక కార్యాచరణ రూపొందించడం జరిగింది.పరిశుభ్రత పచ్చదనము, ఆహ్లాదకరమైన వాతావరణము గురించి మొక్కలు చాలా ముఖ్యం నాటిన ప్రతి మొక్కను సంరక్షించాలని సిబ్బందికి సూచించారు.నేటి మొక్కలే రేపటి వృక్షాలని భావితరాలకు ఆహ్లాదకరమైన పరిశుభ్రమైన వాతావరణాన్ని అందించడానికి వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ యాదగిరి, హెడ్ కానిస్టేబుల్ జగన్మోహన్ రెడ్డి, గజ్వేల్ పోలీస్ స్టేషన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పదోన్నతిపై వెళ్లిన ఉపాధ్యాయునికి సన్మానం



**అక్షర విజేత,రాయికల్:** రాయికల్ మండలంలోని వీరాపూర్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల నందు ఎస్జీటీ టీచర్ గా విధులు నిర్వహించి ఇటీవల బయో సైన్స్ స్కూల్ అసిస్టెంట్ గా పదోన్నతిపై అల్లీపూర్ ఉన్నత పాఠశాలకు వెళ్లిన ఉపాధ్యాయులు కన్నవేణి మల్లారెడ్డి ని వీరాపూర్ పాఠశాల ఉపాధ్యాయులు శాలువాలతో సత్కరించి మేమెంటో అందజేసి ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా ఆయన వీరాపూర్ పాఠశాలకు చేసిన సేవలను కొనియాడారు.ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి శ్రీపతి రాఘవులు, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు బోగ రమేష్,తోటి సహచర పాఠశాలల ఉపాధ్యాయులు,అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ సభ్యులు, గ్రామస్తులు, యువకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఘనంగా ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు



**అక్షర విజేత బిచ్కుంద :** కామారెడ్డి జిల్లా జుక్కల్ నియోజకవర్గంలో జనసేన అధినేత, ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు జనసేన నాయకులు, అభిమానులు ఘనంగా నిర్వహించారు. అభిమానులు ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేయడం జరిగింది. అనంతరం కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జనసేన జుక్కల్ నియోజకవర్గ ఇన్చార్జ్ చింతల్ సుభాష్, యూత్ అధ్యక్షులు బాస పవన్, పోతుల అనిల్, పవన్ కళ్యాణ్ అభిమానులు, జనసేన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా స్థాయి యోగాలో మెరిసిన ప్రగతి స్కూల్ విద్యార్థి

## సాధియ విజయం విద్యార్థులకే గర్వకారణం

## ప్రగతి స్కూల్ విద్యా సంస్థల చైర్మన్ అంబాదాస్




**అక్షర విజేత గజ్వేల్:** సిద్దిపేటలో నిర్వహించిన 6వ జిల్లా స్థాయి యోగా పోటీలో గజ్వేల్ కు చెందిన ప్రగతి స్కూల్ విద్యార్థి సాధియ 2 రంగాల్లో జిల్లా స్థాయిలో ప్రతిభ కనబర్చారు. 1.ఆర్టిస్టిక్ సోలో 2.ట్విస్ట్ బాడీ సాధించి జిల్లాలోనే 3వ స్థానంలో నిలిచింది. మంగళవారం రోజు ప్రగతి స్కూల్ యాజమాన్యం ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా ప్రగతి స్కూల్ ప్రిన్సిపాల్ రహేమత్ సార్ మాట్లాడుతూ మా స్కూల్ విద్యార్థి ఇలాంటి ప్రతిభను జిల్లా స్థాయిలో సాధించడం గర్వకారణం అన్నారు. ముందు ముందు ఇలాంటి అవార్డులు మరెన్నో తెచ్చుకోవాలన్నారు. ఈ విద్యార్థిని ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలన్నారు. చదువుతో పాటు విద్యార్థులు తమకు నచ్చిన వివిధ రంగాల్లో ప్రతి ఒక్కరు ప్రతిభ కనబర్చాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రగతి స్కూల్ ప్రిన్సిపాల్ రహేమత్ సార్,కోచ్ ప్రసన్న, నర్సింలు సార్,లక్ష్మణ్ సార్ తో పాటు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# మహానేతకు ఘన నివాళి

## వైయస్ వర్ధంతి కార్యక్రమంలో డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్



**అక్షర విజేత ఖమ్మం:-** దివంగత ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి, ప్రజా హృదయ నేత వైయస్ రాజశేఖర్ రెడ్డి 16వ వర్ధంతి కార్యక్రమాలు కామేపల్లి మండలం పండితాపురం గ్రామంలో మల్లి బాబు యాదవ్ ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా బస్టాండ్ లో ప్రతిష్టించబడిన వైయస్సార్ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మల్లిబాబు యాదవ్ మాట్లాడుతూ డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి పరిపాలించిన కాలమును స్వర్ణ యుగము లాగా పరిపాలించారు. ఆ మహానుభావుడు ప్రవేశపెట్టిన ఆరోగ్యశ్రీ 108 పథకం వలన ఎంతోమంది జీవితాలు ప్రాణాపాయ స్థితి నుండి బయటపడ్డారు. ఫీజు రియంబర్స్మెంట్ పథకం వలన కొన్ని లక్షల మంది పేద విద్యార్థులు ఇప్పటివరకు ఇంజనీరింగ్, డాక్టర్లు కాగలిగారు. నాడు కిలో బియ్యం రూపాయి పథకం ప్రవేశపెట్టి పేదవారి గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారు. చిరస్మరణీయంగా నిలిచిపోయిన ఆ పథకాలు దేశవ్యాప్తంగా అమలవుతున్నాయని మల్లి బాబు యాదవ్ తెలిపారు. సెప్టెంబర్ 2, 2009 మంగళవారం నాడు అంటే ఇదే రోజున ప్రజా కార్యక్రమాల కొరకు రచ్చబండ కార్యక్రమానికి బయలుదేరినప్పుడు జరిగిన దుర్ఘటనలో మరణించినప్పుడు ఈ దేశంలో ఎవరికీ లేని విధంగా కొన్ని లక్షల మంది అన్నం తినకుండా, ఆర్తితో బాధతో తమ దగ్గర కుటుంబ సభ్యులు చనిపోతే ఎలా వేదనపడ్డారో, అలా బాధపడ్డారని, కొన్ని లక్షల కుటుంబాలలో ఈనాటికి ఆ మహానుభావుని చిత్రపటాలను పెట్టుకొని ఉన్నవాళ్లు ఎందరో ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. నిరంతరం పేదల కోసం పాటుపడిన ఆ మహానుభావుని ఆదర్శంగా తీసుకొని రాజకీయ నాయకులు ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోవడానికి ప్రయత్నం చేయాలని, వారి ఆశయాలను సాధించుకోవడానికి యువత ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బానోతు నరసింహ నాయక్, భూక్య నాగేంద్రబాబు,శీలం పుల్లయ్య,, దొడ్డ శ్రీను, జక్కంపూడి వెంకటేశ్వర్లు జక్కంపూడి కోటయ్య, కాంపాటి రామ్మూర్తి సురభి మంగయ్య, నాగండ్ల జగ్గయ్య, జొన్నలగడ్డ వెంకటాచారి,సాయి తదితరులు పాల్గొన్నారు.

# కాళేశ్వరం ప్రాజెక్టుపై కక్ష సాధింపు ధోరణి



## కెసిఆర్,హరీష్ రావులపై కాంగ్రెస్ కుట్ర పూరిత రాజకీయం





**అక్షరవిజేత, రాయికల్ :** కెసిఆర్ హరీష్ రావులపై కుట్రపూరితంగా కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవహరిస్తు కాళేశ్వరం ప్రాజెక్టు పై కాంగ్రెస్ ప్రభుత్వం వేసిన కమిటీ నివేదికవల్ల వారిని ఎదుర్కోలేక రేవంత్ రెడ్డి, బిజెపి కక్షపూరిత ధోరణి వల్ల ఉద్దేశ పూర్వకంగా సిబిఐకి అప్పజెప్పడాన్నీ తీరుకు నిరసనగా మంగళవారం రాయికల్ మండల కేంద్రంలో బి ఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదేశానుసారం పార్టీ పట్టణ,మండల అధ్యక్షులు, కోఆర్డినేటర్ ల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున్న కార్యకర్తలు నాయకులు రహదారిపై బైటాయించి రాస్తారోకో నిర్వహించారు. కాంగ్రెస్ ప్రభుత్వం పై వ్యతిరేకంగా నినాదాలు చేశారు దీంతో శివాజీ చౌరస్తా మెయిన్ రోడ్డు పై రాస్తారోకోతో ఎక్కడికక్కడ వాహనాలు స్తంభించిపోయాయి కొద్దిసేపు ప్రయాణికులు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. రాయికల్ ఎస్సై సి.హెచ్. సుధీర్ రావు సిబ్బందితో రాస్తారోకో చేస్తున్న స్థలానికి చేరుకొని ఆందోళనకారులతో మాట్లాడి అక్కడి నుండి పంపించేయడంతో తెలంగాణా తల్లి విగ్రహం వద్దకు ర్యాలీగావెళ్లి విగ్రహానికి కాళేశ్వరం నీళ్లతో జలాభిషేకం చేసి పూలమాలలు సమర్పించారు.ఈ కార్యక్రమంలో బి.ఆర్.యస్ పార్టీ మండల నాయకులు మాజీ వైస్ ఎంపీపీ మహేశ్వర్ రావు ,మైనార్టీ అధ్యక్షులు చాంద్ పాషా, మాజీ కౌన్సిలర్లు మారంపెల్లి సాయి కుమార్, శ్రీరాముల సత్యనారాయణ, కన్నక మహేందర్,నాయకులు ఎలుగందుల లింగం గౌడ్ , పోతనేని రాజేందర్ గౌడ్, డా.రఘునాథ్ ,రమాపతిరావు,ప్రశాంత్ రావు, నీలి రమేష్ , సుతారి తిరుపతి,సంతోష్ రావు, సత్యం గౌడ్, శివనీతి గంగారెడ్డి , తలారి బాబ్లు , రాంప్రసాద్ ,భానవత్ వెంకటేష్ , శ్రీనివాస్ రావు ,భూక్య లక్ష్మి, దారవత్ శ్రీను, భూక్యశంకర్ నాయక్,అలుపట్ల లక్ష్మణ్ , సింగిరెడ్డి జలపతి రెడ్డి, ఆకుల నరేష్, దువ్వక సురేష్, భూపతి హరీష్,అంబల్ల రాంరెడ్డి, బేతి లక్ష్మరెడ్డి ,రాజనర్సయ్య, రవీందరరావు, నర్సింగరావు , పెండెం గణేష్ ,నర్సయ్య,వినోద్, మహేష్ , రాంచంద్రం , నరేష్, ముత్యపు రాజు, అరికెల్ల రాజు, లింగన్న,గంగాధర్, నాగరాజు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఖమ్మం ఐడిఓసి వద్ద టిజిఇజెఎసి ఆధ్వర్యంలో పెన్షన్ విద్రోహ దినోత్సవం







**అక్షర విజేత ఖమ్మం:-** 2025 సెప్టెంబర్ 1న, తెలంగాణ ప్రభుత్వ ఉద్యోగుల జాయింట్ యాక్షన్ కమిటీ (టిజిఇజెఎసి) ఆధ్వర్యంలో ఖమ్మం జిల్లాలోని ఇంటిగ్రేటెడ్ డిస్ట్రిక్ట్ ఆఫీసెస్ కాంప్లెక్స్ (ఐడిఓసి) వద్ద పెన్షన్ విద్రోహ దినోత్సవం కార్యక్రమానికి ఉద్యోగులు పెద్ద ఎత్తున తరలివచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యాప్తంగా గెజిటెడ్, నాన్-గెజిటెడ్ ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పెన్షనర్లు పెద్ద సంఖ్యలో పాల్గొని, కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్ (సిపిఎస్) రద్దు చేసి, పాత పెన్షన్ స్కీమ్ (ఓపిఎస్) పునరుద్ధరణకు డిమాండ్ చేశారు. నిరసనకారులు సిపిఎస్కు వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ, కొత్త పెన్షన్ విధానం వల్ల ఉద్యోగులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను తెలియజేశారు. టిజిఇజెఎసి చైర్మన్ గుంటుపల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు వెంటనే పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. కొత్త పెన్షన్ విధానం వల్ల ఉద్యోగులు, పెన్షనర్లు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ప్రభుత్వం వెంటనే ఈ సమస్యలను పరిష్కరించాలని ఆయన అన్నారు. ప్రభుత్వం తమ హామీలను అమలు చేయకపోతే, రాష్ట్ర జేఏసి కమిటీ రూపొందించిన కార్యాచరణ మేరకు ఉద్యోగులు ఉద్యమ బాట పట్టి ఉద్యమాన్ని మరింత తీవ్రతరం చేస్తారని గుంటుపల్లి శ్రీనివాసరావు హెచ్చరించారు. ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పెన్షనర్లు తమ న్యాయమైన పెన్షన్ హక్కుల కోసం కొనసాగుతున్న ఈ ఉద్యమానికి మద్దతు ఇచ్చి, దీనిని విజయవంతం చేయాలని టిజిఇజెఎసి నాయకులు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో టిజిఓ సెక్రటరీ మోదుగు వేలాద్రి రెవిన్యూ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు తుంబూరు సునీల్ రెడ్డి పంచాయతీరాజ్ ఉద్యోగుల సంఘం నాయకుడు మల్లెల రవీంద్ర ప్రసాద్ యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి పారుపల్లి నాగేశ్వరరావు అధ్యక్షులు .రంజాన్ తెలంగాణ పెన్షనర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు కళ్యాణం కృష్ణయ్య, కార్యదర్శి సుబ్బయ్య ఫణి రాజ్. స్టేట్ గవర్నమెంట్ పెన్షనర్స్ అసోసియేషన్ అధ్యక్షులు పరిశ పుల్లయ్య రవి కుమార్ ఆల్ పెన్షనర్స్ యూనియన్ ప్రధాన కార్యదర్శి కళ్యాణం నాగేశ్వరరావు కార్యదర్శి బి,గోపీచంద్, టిఎస్జీవోస్ యూనియన్ జిల్లా కార్యదర్శి కొణిదెన శ్రీనివాస్, టీఎన్జీవోస్ రాష్ట్ర కార్యదర్శులు జెడ్ ఎస్ జైపాల్ ,గంగవరపు బాలకృష్ణ టీజీవో హౌస్ బిల్డింగ్ సొసైటీ కార్యదర్శి డాక్టర్ పి విజయ్ కుమార్ జిల్లా ట్రెజరర్ శేషు ప్రసాద్ జిల్లా కార్యవర్గ సభ్యులు మల్లెల రవీంద్ర ప్రసాద్ సూరంపల్లి రాంబాబు శ్రీనివాసరావు మధు పంచాయతీరాజ్ మినిస్టర్ సంఘం జిల్లా అధ్యక్షులు ఎం రాజేష్ ఖమ్మం జిల్లా సిపిఎస్ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు చంద్రకంటి శశిధర్ ఏపీటీఎఫ్ రాష్ట్ర బాధ్యులు విజయ్ జిల్లా బాధ్యులు నాగేశ్వరరావు వెంగళరావు మనోహర్ రాజు టీఎన్జీవో మాజీ అధ్యక్షులు పొట్ట పెంజర రామయ్య టీఎన్జీవో జిల్లా ట్రెజరర్ వెంకన్న జిల్లా కార్యవర్గ సభ్యులు తాళ్లూరి శ్రీకాంత్ దుర్గాప్రసాద్ ఎర్ర రమేష్ పెద్దినేని రాధాకృష్ణ మహిళా నాయకురాలు లలిత కుమారి రాధారెడ్డి విజయ సుమారుగా 300 మంది ఉద్యోగులు ఈ విద్రోహ దినంలో పాల్గొనడం జరిగింది.

# తెలంగాణ నీళ్లను ఆంధ్రాకు అప్పగించే కుట్రలు

## సీబీఐ పేరుతో కాళేశ్వరం మూసేసే పన్నాగాలు

## బీ ఆర్ ఎస్వీ జిల్లా అధికార ప్రతినిధి దత్తాత్రేయ రావు

## కేసీఆర్ పై కాంగ్రెస్, బీజేపీ కుట్రలో భాగమే సీబీఐ విచారణ

## కాంగ్రెస్ ప్రభుత్వం కుట్రలపై పోరాడుదాం.

**అక్షర విజేత, తాండూరు :** రాజకీయంఓటుకు నోటు దొంగలు రేవంత్ రెడ్డి, చంద్రబాబు, బీజేపీ డైరెక్షన్లో కేసీఆర్పై కుట్రకేసీఆర్ పై కుట్రలు చేస్తే ఊరుకునేది లేదు - దత్తాత్రేయ రావు కుట్రలో భాగం ఇదన్నారు. సీబీఐకి కాళేశ్వరం అప్పజెప్పడం అంటే ప్రాజెక్ట్ను పూర్తిగా మూసేయడమేనని బి ఆర్ ఎస్వీ నేత దత్తాత్రేయ రావు మండిపడ్డారు. నిన్నటిదాకా సీబీఐ పైన వ్యతిరేకంగా మాట్లాడిన రేవంత్ రెడ్డి ఒక్కరోజులోనే మాట ఎందుకు మార్చినట్లు అని ప్రశ్నించారు. దీని వెనుక ఉన్న శక్తులు, వాటి ఉద్దేశాలేమిటో ప్రజలకు తెలుపాలని డిమాండ్ చేశారు. బీజేపీ, కాంగ్రెస్ కలిసి చేస్తున్న ఈ కుట్రలు చూస్తున్నారు. కాంగ్రెస్ పార్టీ కాళేశ్వరం ప్రాజెక్ట్ పై కుట్రలకు పాల్పడుతున్నదని తాండూరు యువనేత, బీ ఆర్ ఎస్వీ జిల్లా అధికార ప్రతినిధి దత్తాత్రేయ రావు అన్నారు. సోమవారం కాళేశ్వరం ప్రాజెక్ట్ను విచారణను రాష్ట్ర ప్రభుత్వం సీబీఐకు అప్పగిండాన్ని తీవ్రంగా వ్యతిరేకించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ వరప్రదాయిని కాళేశ్వరం ప్రాజెక్ట్ను శాశ్వతంగా మూసేసి, నదీ జలాలను ఆంధ్రాకు తరలించేందుకు సీఎం రేవంత్ పిలుపునిచ్చారు. ఇది కేసీఆర్ పైన చేస్తున్న కుట్ర మాత్రమే కాదన్నారు. తెలంగాణ నదీ జలాలను పక్క రాష్ట్రాలకు తరలించి, కాళేశ్వరాన్ని ఎండబెట్టే ప్రయత్నంలో భాగంగానే జరుగుతున్నదన్నారు. ఇది కచ్చితంగా కాంగ్రెస్ బీజేపీ ఆడుతున్న నాటకం, వాళ్లు చేస్తున్న కుట్రే అని సీనియర్ నాయకులు బీ ఆర్ ఎస్వీ జిల్లా అధికార ప్రతినిధి దత్తాత్రేయ రావు తెలిపారు. కేంద్రంతో కలిసి కాంగ్రెస్ చేస్తున్న కుట్రలను ఎదుర్కొంటామన్నారు. ఓటుకు నోటు దొంగలు రేవంత్ రెడ్డి, చంద్రబాబు, బీజేపీ డైరెక్షన్లో కేసీఆర్ గారి పైన కుట్ర చేస్తున్నరూ,కాళేశ్వరంపై ఎలాంటి అవినీతి జరగలేదన్నారు. కేసీఆర్ పై విచారణ అంటేనే తెలంగాణ రైతాంగాన్ని అవమానించినట్లే అన్నారు. బడే భాయ్.. చోటే భాయ్ లు కలిసి కేసీఆర్ను తట్టుకోలేక కుట్రలు పన్నుతున్నారన్నారు. తెలంగాణ కోసం చావు నోట్లో తలపెట్టి పోరాడిన కేసీఆర్ పై కుట్రలు చేస్తే ఊరుకునేది లేదని దత్తాత్రేయ రావు హెచ్చరించారు. కమిషన్ నివేదికపై మాట్లాడేందుకు సమయం ఇవ్వకుండా ప్రభుత్వం గొంతు నొక్కిందన్నారు.తెలంగాణ కోసం ఏనాడు జైలుకు వెళ్లని వ్యక్తి, జై తెలంగాణ నినాదం చేయని వ్యక్తి,



తెలంగాణ ద్రోహి రేవంత్ రెడ్డి అన్నారు. ప్రజలంతా గమనిస్తున్నారని, ప్రజాక్షేత్రంలో రేవంత్ రెడ్డికి తగిన గుణపాఠం తప్పదని సర్వోదే దత్తాత్రేయ రావు హెచ్చరించారు.



# మాజీ డి ఎస్ పి కేదాసు నర్సయ్యకు సన్మానం

**అక్షర విజేత ఖమ్మం:-** జాతీయ షటిల్ పోటీలలో నెగ్గి అంతర్జాతీయ షటిల్ పోటీలలో సెలక్ట్ అయ్యి ఖమ్మం ఖ్యాతిని మరింతగా పెంచిన మున్నూరు కాపు ముద్దు బిడ్డ కేదాసు నర్సయ్యను వారి ఇంటి వద్ద కలిసి సత్కరించిన మున్నూరు కాపు జిల్లా నాయకత్వం.. 75 సంవత్సరాల వయసులో పట్టుదలతో ఎదిగిన నవ యువకుడు మన కేదాసు నర్సన్న అని వారిని సన్మానించుకోవడం మాకు ఆనందం కలిగిందని కాంగ్రెస్ జిల్లా నాయకులు మున్నూరు కాపు రాష్ట్ర కార్యదర్శి శెట్టి రంగారావు అన్నారు..తను ఉన్నతమైన పోలీసు ఉద్యోగం చేసి పట్టుదలతో ఈనాడు అంతర్జాతీయ స్థాయిలో ఎదగడం మాములువిషయం కాదనిశెట్టికొనియాడారు..ఇంటర్నేషనల్ స్థాయిలో థాయిలాండ్ లో జరిగే షటిల్ టోర్నమెంట్లలో గెలిచి రావాలని మనస్ఫూర్తిగా కోరుకుంటు అభినందిస్తూ ఆల్ ది బెస్ట్ చెప్పడం జరిగింది..ఈ కార్యక్రమంలో మున్నూరు కాపు ట్రస్ట్ బోర్డు చైర్మన్ కనిశెట్టి నర్సయ్య, సి హెచ్ విప్లవ్ కుమారు, తాళ్ళూరి సోమయ్య, దేవిశెట్టి వెంకటేశ్వర్లు, ఆకుతోట ఉపేందర్, ఎర్రా అప్పారావు, మాటేటి రవి, కర్నాటి సోమయ్య, తిరుమల శెట్టి జయప్రకాశ్ కోనేటి నారాయణ మరియు నాగయ్య తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులను శరవేగంగా పూర్తి చేయాలి

## కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి





**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** జిల్లాలో వివిధ శాఖల ఆధ్వర్యంలో చేపట్టాల్సిన అభివృద్ధి పనులను తక్షణమే ప్రారంభించి శరవేగంగా పూర్తి చేయించాలని కలెక్టర్ టి వినయ్ కృష్ణారెడ్డి అధికారులను ఆదేశించారు. నిజామాబాద్ నగర పాలక సంస్థతో పాటు బోధన్, ఆర్మూర్, భీమ్గల్ మున్సిపల్ పట్టణాలలో డబుల్ బెడ్ రూం ఇళ్లకు సంబంధించిన పెండింగ్ పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని అన్నారు సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో మంగళవారం అదనపు కలెక్టర్లు అంకిత్, కిరణ్ కుమార్ లతో కలిసి అధికారులతో ఇందిరమ్మ ఇళ్లు, డబుల్ బెడ్ రూం ఇళ్ల అసంపూర్తి పనులు, ఇతర పెండింగ్ లో ఉన్న అభివృద్ధి పనులపై కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, స్థానిక సంస్థల ఎన్నికల కోడ్ అమలులోకి వచ్చే నాటికే సాధ్యమైనంత వరకు పెండింగ్ పనులను పూర్తి చేసి, ప్రారంభోత్సవాలకు సిద్ధం చేయాలని సూచించారు. అర్బన్ ఏరియాలలో పెండింగ్‌లో ఉన్న రెండు పడక గదుల ఇళ్ల సదుపాయాల కల్పన పనులను పూర్తి చేసేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. విద్యుత్ కనెక్షన్లు, మంచినీటి సరఫరా, రోడ్లు, డ్రైనేజీ వంటి మౌలిక సదుపాయాల కల్పన పనులను త్వరగా పూర్తి చేయాలని సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. అలాగే, ఇందిరమ్మ ఇళ్ల గ్రౌండింగ్ పై ప్రత్యేక దృష్టిని కేంద్రీకరించాలని అన్నారు. మంజూరీ తెలుపబడిన లబ్ధిదారులు అందరూ తక్షణమే మార్కింగ్ చేసుకుని ఇంటి నిర్మాణం చేపట్టేలా చొరవ చూపాలని అన్నారు. లబ్ధిదారులకు ఐకేపీ, మెప్మా ద్వారా విరివిరిగా రుణాలు మంజూరయ్యేలా చూడాలన్నారు. అదేవిధంగా అసంపూర్తిగా ఉన్న ఆరోగ్య ఉప కేంద్రాలు, అంగన్వాడీ సెంటర్ల భవనాల నిర్మాణాలు యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయించాలని సూచించారు. ఈ సందర్భంగా ఒక్కో శాఖ వారీగా పనుల ప్రగతిని కలెక్టర్ సమీక్షిస్తూ, అధికారులకు సూచనలు చేశారు. సమీక్షలో జెడ్పీ సీఈఓ సాయాగౌడ్, హౌసింగ్ పీ.డీ పవన్ కుమార్, డీపీఓ శ్రీనివాస్, డీఎంహెచ్ఓ డాక్టర్ రాజశ్రీ తదితరులు పాల్గొన్నారు.

# యూరియా కూపన్ల పంపిణీలో తన మార్కు
# రాజకీయం చూపిస్తున్న వ్యవసాయ శాఖ అధికారి





రైతు ఖాజామైనోద్దీన్

**అక్షర విజేత నర్సింహులపేట :** తెలంగాణ రాష్ట్రంలో యూరియా నిలువలు నిండుకొని, యూరియా కొరత ఏర్పడి యూరియా దొరకక రైతులు అల్లకల్లోలం అవుతుంటే మహబూబాబాద్ జిల్లా నర్సింహులపేట మండల వ్యవసాయ శాఖ అధికారి మండలంలోని రైతుల అమాయకత్వాన్ని ఆసరాగా చేసుకొని కూపన్ల పంపిణీ పేరుతో రైతులను మానసిక ఇబ్బందులకు గురి చేస్తున్నాడని, రైతులు 15 రోజుల నుండి యూరియా బస్తాల కొరకు పి.ఎ.సి.ఎస్ కార్యాలయానికి ప్రతిరోజు ఉదయం నాలుగున్నర గంటలకు వచ్చి రాత్రి 9 గంటల వరకు కూపన్ల కోసం పడిగాపులు కాస్తూ ఉంటే యూరియా బస్తాల కొరకు వచ్చిన రైతులకు కాకుండా భూమి లేనటువంటి కొంతమంది రాజకీయ నాయకులకు, మరియు వారు సిఫారసు చేసిన వ్యక్తులకు కూపన్ కావాలని ఫోన్ల ద్వారా చెప్పగానే వారికి కావలసినన్ని కూపన్లు సీక్రెట్ గా పంపిస్తూ, అన్న పానీయాలు లేకుండా క్యూలైన్లో నిలుచున్నటువంటి రైతులకు కూపన్లు దొరకకపోగా, నిరాశ నిస్పృహలతో మాకు కూపన్లు ఇవ్వండి అని రైతులు అడగగా ఈరోజు వరకు కూపన్ల పంపిణీ అయిపోయింది మరల రేపు ఇస్తాము అని చెప్పి రైతులకు పంగనామాలు పెట్టి, తను నియమించుకున్న ఏజెంట్లకు కూపన్లు పంపిణీ చేస్తూ యూరియా కృత్రిమ కొరతను సృష్టిస్తున్నాడు అని, కూపన్లు తీసుకున్నటువంటి ఒక రంగానికి చెందినటువంటి ఒకఏజెంట్ అందాదా 30 నుండి 40 బస్తాల వరకు తీసుకున్నాడని, ఈ విధంగా తీసుకున్నటువంటి ఇంకా కొంతమంది ఏజెంట్లు అ యూరియా బస్తాలని తీసుకొని బ్లాకు మార్కెట్లో రహస్యంగా ఒక్క బస్తా యూరియా సంచిని రెట్టింపు ధరకు అమ్ముతున్నారని, సాయంకాలం వ్యవసాయ శాఖ అధికారిని బైకుల మీద హైవే రోడ్డుకు తీసుకు వెళ్లే వ్యక్తులకు, తను ప్రత్యేకంగా నియమించుకున్న కొంతమంది ఏజెంట్లకు కూపన్లు పంపిణీ చేస్తూ రైతులకు కూపన్లు ఇవ్వడంలో మండల వ్యవసాయ శాఖ అధికారి రైతులను ఇబ్బందులకు గురు చేస్తున్నాడని, రైతులు బహిరంగంగానే చర్చించుకోవడం ప్రధాన చర్చ నీయాంశమైనది. ఇదంతా తెలిసిన ఒక మండల అధికారి మీ విధానం కరెక్ట్ కాదని వ్యవసాయ శాఖ అధికారికి కితాబు ఇవ్వగా మీ పని మీరు చేసుకోండి మా పని మేము చేసుకుంటామని చెప్పాడని లైన్ లో ఉన్నటువంటి రైతులు గుసగుసలాడుతున్నారని, ఇప్పటికైనా దళారి వ్యవస్థను దూరం పెట్టి నిజమైన రైతులకు మాత్రమే యూరియా పంపిణీ చేసి రైతులకు న్యాయం చేయాలని మండల కేంద్రానికి చెందిన రైతు మహమ్మద్ ఖాజామైనోద్దీన్ మండలరైతుల పక్షాన తన ఆవేదన వ్యక్తం చేశారు. చూడాల మరి ఇకనైనా వ్యవసాయ శాఖ అధికారి పనితీరు మారుతుందో లేదో మండల ప్రజలు రైతులు వేచి చూడాల్సిందే.

# త్రీ టౌన్ గాంధీనగర్ లో మొట్టమొదటి జనసేన పార్టీ గద్దె నిర్మాణం





**అక్షర విజేత ఖమ్మం:-** ఖమ్మం నియోజకవర్గ ఇంచార్జీ మిరియాల రామకృష్ణ ఆధ్వర్యంలో జనసేన పార్టీ అధినేత ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ పుట్టిన రోజు సందర్భంగా త్రీ టౌన్ 33వ డివిజన్ గాంధీనగర్ లో మొట్టమొదటి జనసేన పార్టీ గద్దె నిర్మించడం జరిగింది జెండాను ఆవిష్కరించారు . అనంతరం శ్రీ బాల గణేష్ నవరాత్రి ఉత్సవ కమిటి 8వ వార్షికోత్సవం ఆధ్వర్యంలో నిర్వహించిన అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు . ఈ కార్యక్రమంలో లయ దేవేందర్ , తుడు ఉత్తమ రాజ్ , రమణ కుమార్ , మణికంఠ , గంగాధర్ , భరత్ , ఖయ్యూం , రాకేశ్ చారి , విజయ్ , విజయ్ కుమారి , సుంకర్ బిక్షం , ఈదుల వీరభద్రం , ఆత్మకూరి నరసింహారావు తదితరులు పాల్గొన్నారు .

# అన్నదానానికి మించినదానం మరొకటి లేదు

## గ్రామ తాజా మాజీ సర్పంచ్ రజిత రమేష్




**అక్షర విజేత గజ్వేల్ :** అన్నదానానికి మించిన దానం మరొకటి లేదని తిగుల్ నర్సాపూర్ గ్రామ మాజీ తాజా సర్పంచ్ గర్నేపల్లి రజిత రమేష్ అన్నారు. జగదేవపూర్ మండల పరిధిలోని తిగుల్ నర్సాపూర్ గ్రామంలోని శ్రీ కొండపోచమ్మ దేవాలయం వద్ద గణపతి అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన గణేష్ విగ్రహం వద్ద మంగళవారం స్థానిక గ్రామ మాజీ తాజా సర్పంచ్ రజిత రమేష్ దంపతుల ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అంతకు ముందు స్వామివారికి హోమం కుంకుమార్చన నిర్వహించి ప్రత్యేక పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు. వినాయక నవరాత్రుల్లో భాగంగా గణపతి అసోసియేషన్ సభ్యులు స్వామివారి శేష వస్త్రంతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వినాయక చవితి పండుగను ప్రజలంతా భక్తి శ్రద్ధలతో ఆనందంగా జరుపుకోవాలని తెలిపారు. అన్ని దానాల కన్నా అన్నదానం గొప్పది అన్నారు. గణేష్ ఆశీస్సులతో గ్రామ ప్రజలందరూ ఆయురారోగ్యాలతో పడి పంటలతో పిల్ల పాపలతో సుభిక్షంగా ఉండాలని విగ్నేశ్వరుని కోరుకున్నట్లు చెప్పారు. మనం సంపాదించిన దాంట్లో లేని తృప్తి ఇలాంటి సేవ కార్యక్రమాలు చేయడంలోనే సంతృప్తి ఆనందం కలుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ స్థానిక బి అర్ఎస్ పార్టీ అధ్యక్షులు స్వామి, కొండపోచమ్మ డైరెక్టర్ నర్సింలు, దేవాలయం సిబ్బంది కనకయ్య తిరుపతి, హరిబాబు,సుధాకర్, గ్రామ పెద్దలు యువకులు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# వన మహెూత్సవం లో భాగంగా ప్రతీ ఒక్కరు మొక్కలు నాటి సంరక్షించాలి కమిషనర్ రవీందర్




**అక్షరవిజేత, కోరుట్ల ప్రతినిధి:** కోరుట్ల పురపాలక సంఘం ఆధ్వర్యంలో వన మహెూత్సవం కార్యక్రమంలో భాగంగా మున్సిపల్ కమిషనర్ రవీందర్ మొక్కలు నాటారు. మార్కండేయ వీధి స్కూల్ విద్యార్థులు, ఉపాధ్యాయులు ఈ కార్యక్రమంలో పాల్గొని మనిషికి ఒక మొక్క అనే నినాదం తో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమం ను ఉద్దేశించి మున్సిపల్ కమిషనర్ రవీందర్ మాట్లాడుతూ వన మహెూత్సవం -2025 కార్యక్రమంలో భాగంగా ప్రతి ఆడబిడ్డ ఇంట్లో కనీసం రెండు మొక్కలైనా నాటాలని పిలుపునిచ్చారు. ప్రతి ఆడబిడ్డ రెండు మొక్కలు నాటితే రాష్ట్రం ఆకుపచ్చ తెలంగాణగా మారుతుందని అన్నారు. అమ్మ పేరు మీద పిల్లలు మొక్కలు నాటాలన్న తరహాలోనే పిల్లల కోసం అమ్మ కూడా రెండు మొక్కలు నాటాలి అలా చేస్తే తెలంగాణ మొత్తం హరితవనంగా మారుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రవీందర్, మున్సిపల్ మేనేజర్ శ్రీనివాస్, డి.ఈ సురేష్, ఇంచార్జ్ సానిటరీ ఇన్స్పెక్టర్ అశోక్, ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ మహేష్, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# చేబర్తి గ్రామంలో అన్నదాన కార్యక్రమం

## మాజీ ఆత్మ కమిటీ డైరెక్టర్ బబ్బూరి రాములు గౌడ్



**అక్షర విజేత గజ్వేల్ :** సిద్దిపేట జిల్లా మర్కూక్ మండలం చేబర్తిలో బిసి పోచమ్మ టెంపుల్ వద్ద ఏర్పాటు చేసిన గణపతి మండపంలో మంగళవారం ప్రత్యేక పూజలు చేసి దర్శించుకున్న మాజీ ఆత్మ కమిటీ డైరెక్టర్ బబ్బూరి రాములు గౌడ్, అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎస్ ఐ దామోదర్,తాజా మాజీ వైస్ ఎంపీపీ మంద బాలరెడ్డి, పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అందరికీ గణపతి నవరాత్రి ఉత్సవాల శుభాకాంక్షలు తెలిపి, స్వామివారి కరుణాకటాక్షాలు అందరిపై ఉండాలని,గణపతి నిమర్జనం సాంప్రదాయ పద్ధతిలో నిర్వహించాలని డీజేలు, వినియోగించరాదని,మద్యపానం సేవించి నిమర్జనం చేయరాదని, జాగ్రత్తలు పాటిస్తూ గణేష్ నిమర్జనం నిర్వహించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ ఉప ఉప సర్పంచ్ గుర్రాల స్వామి,గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

# నవరాత్రి ఉత్సవాలు శోభయ మానంగా జరుపుకోవాలని



**అక్షర విజేత యాదాద్రి :** గణేష్ నవరాత్రి ఉత్సవాలను శోభయమానంగా జరుపుకోవాలని మంగళవారం రోజున తాళ్ళగూడెం గ్రామంలో వివేకానంద యూత్ వారి ఆధ్వర్యంలో గత నాలుగు సంవత్సరాల నుండి అన్న ప్రసాద వితరణ కార్యక్రమం చేపడుతున్న బత్తిని అంజమ్మ కృష్ణ వారికి కుటుంబ సభ్యులందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు వివేకానంద యూత్ సభ్యులు అన్ని దానాల కన్నా అన్నదానం గొప్పది అని వివేకానంద యూత్ వారు అన్నారు ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు భక్తులు యూత్ సభ్యులు భక్తులు తదితరులు పాల్గొన్నారు

# కోడి గ్రుడ్లు పంపిణీ స్టాక్ పాయింట్ పరిశీలించిన జాయింట్ కలెక్టర్ పి.ధాత్రిరెడ్డి



**అక్షరవిజేత., ఏలూరు:-** ఏలూరు లోని ఐసిడిఎస్ ప్రాజెక్ట్ భీమడోలు పరిధి లోగల సూరప్పగూడెంలో అంగన్వాడి కేంద్రాలకు సరఫరా చేసే కోడి గ్రుడ్లు స్టాక్ పాయింట్ ను మంగళవారం జాయింట్ కలెక్టర్ పి.ధాత్రిరెడ్డి ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్వాడీ కేంద్రములకు పంపిణీ చేసే కోడిగ్రుడ్లు నాణ్యతను పరిశీలించారు.గ్రుడ్డు యొక్క బరువు 50 గ్రాములు ఉన్నవో లేవో బరువు తీయుట స్వయంగా పరిశీలించారు. కోడిగ్రుడ్డు లోపలపదార్థం యొక్క నాణ్యత ను పగలగొట్టి పరిశీలించారు.కోడి గ్రుడ్లులను నీటిలో వేసి నాణ్యతను పరిశీలించారు. పిమ్మట కోడిగుడ్లు పరిమాణం, నాణ్యత పై సంతృప్తి వ్యక్తం చేశారు. ఎక్కువ రోజులు గోడౌన్ నందు నిల్వ ఉంచకుండా ఎప్పటికప్పుడు కోడి గ్రుడ్లు సరఫరా చేయాలన్నారు.లబ్దిదారులకు అందించే పోషకాహారం నాణ్యత తగ్గకుండా గట్టి చర్యలు తీసుకోవాలన్నారు.ప్రభుత్వం ద్వారా అంగన్వాడీ కేంద్రములకు పంపిణీ చేసే పోషకాహారం ప్రమాణాలు నాణ్యతగా ఉండాలని ఆదేశించారు. జిల్లాలో ప్రతి ప్రాజెక్ట్ లోను సంబంధిత సిడిపిఓలు క్రమం తప్పక ప్రతి నెల స్టాక్ పాయింట్ లు తనిఖీ చేయాలనీ ఆ వివవరాలు రికార్డు చేయాలనీ ఆదేశించారు. కార్యక్రమంలో జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ పి.శారద, భీమడోలు ప్రాజెక్ట్ సిడిపిఓ యం.యస్. రాజశేఖర్ పాల్గొన్నారు.

# వర్షం లో సహకార సంఘం ముందు యూరియా కొరకు రైతుల ఎదురు చూపులు




**అక్షర విజేత, చొప్పదండి :** చొప్పదండి మండలంలోని రైతులు తమ పంట పొలాల్లో రక్షించుకునేందుకు యూరియా కొరకు పడే కష్టాలు అంతా ఇంకా కాదు సోమవారం వర్షం లో కూడా తెల్లవారు జాము నుండి మండల రైతులు చొప్పదండి సహకార సంఘము ముందు భారీ సంఖ్యలో లైన్ లొ తడుస్తూ నిల్చున్నారు. పంటను రక్షించు కోవడానికి యూరియా సకాలంలో వేయాలని లేకపోతే పంట దిగుబడి రాదని ఆందోళన లొ ఉన్న అన్నదాత లకు సోమవారం చొప్పదండి సహకార సంఘానికి యూరియా వస్తుందని తెలియడంతో వర్షం ను సైతం లెక్కచేయకుండా ఉదయం నుండే లైన్ లో పడిగాపులు పడ్డారు రైతులు వృద్ధులు మహిళలు పట్టాదారు పసుపుస్తకాలు ఆధార్ కార్డు లు పట్టుకొని అష్ట కష్టాలు పడ్డారు. అధికారులు స్పందించి రైతులకు సరిపడా యూరియా సకాలంలో అందించాలని అన్నదాత లు కోరారు

# ఆశా వర్కర్స్ కు కనీస వేతనం 20వేల రూపాయలు ఇవ్వాలి..

## ఆశా యూనియన్ జిల్లా గౌరవ అధ్యక్షులు వెంపటి గురూజీ...



**అక్షర విజేతసూర్యాపేట ప్రతినిధి :** ఆశా వర్కర్స్ కు కనీస వేతనం 20వేల రూపాయలు ఇవ్వాలని బి ర్ టి యు సూర్యాపేట జిల్లా అధ్యక్షులు,ఆశా యూనియన్ జిల్లా గౌరవ అధ్యక్షులు వెంపటి గురూజీ అన్నారు.మంగళవారం సూర్యాపేట జిల్లా కేంద్రం అంబేద్కర్ నగర్, గిరినగర్ అర్బన్ హాస్పిటల్ ముందు ఆశా వర్కర్స్ ఆందోళన చేశారు కనీస వేతనం 20 వేల రూపాయలు పెంచాలని ధర్నా చేసి వైద్యాధికారికి ఆశా వర్కర్లు మెమోరాండం అందజేశారు.అనంతరం బి ర్ టి యు సూర్యాపేట జిల్లా అధ్యక్షులు ఆశా యూనియన్ జిల్లా గౌరవ అధ్యక్షులు వెంపటి గురూజీ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం లోకి వస్తే ఆశ వర్కర్స్ కు 18వేల రూపాయలు వేతనం ఇస్తామని ఎన్నికల మ్యానిపేస్టోలో పేర్కొన్నారు. ఇచ్చిన మాట ప్రకారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెంటనే కనీస వేతనం అమలు చేయాలని డిమాండ్ చేశారు.ఉద్యోగ భద్రత కల్పించి అధికారుల వేధింపులు ఆపాలని ఏపి ప్రభుత్వం ఇచ్చిన ప్రకారం ఆరోగ్య బీమా,ప్రమాద భీమా,ఇన్సూరెన్స్ సౌకర్యం 50 లక్షలు ఇవ్వాలని, ఆశా చనిపోతే మట్టి ఖర్చులకు ముప్పై వేలు ఇవ్వాలని, రిటైర్ మెంట్ బెనిఫిట్స్ అయిదు లక్షలు ఇవ్వాలని, అర్హులైన ఆశాలకు వెయిటేజీ ఇచ్చి ఏఎన్ఎం పోస్టుల్లో భర్తీ చేయాలని, ఆశా వర్కర్స్ కు 6 నెలల వరకు వేతనంతో కూడిన ప్రసూతి సెలవులు ఇవ్వాలని, ఫిక్సడ్ వేతనం నిర్ణయి%శీ%చాలని ప్రభు త్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఆశా యూనియన్ సూర్యాపేట పట్టణ అధ్యక్షురాలు జి. సక్కుబాయి,నాగలక్ష్మి, వెంకటరమణ,ఉమ,విజయలక్ష్మి, రెహానా, పర్విన్, మరియమ్మ, బైనాబాయి, నవ్య,వసంత, కవిత, బుజ్జి నాగపూర్ణిమ,ఉమా నాగమణి, సైదమ్మ,రజిత,సునీత శైలజ, పారిజాత,భవాని తదితరులు పాల్గొన్నారు.

# 28 వారాలకే పుట్టిన పసిబిడ్డకు వైద్యుల అద్భుత పోరాటం ఆరోగ్యంగా డిశ్చార్జ్




**అక్షర విజేత, హైదరాబాద్ బ్యూరో:** ప్రీ బర్త్ బేబీ 860 గ్రాముల బరువుతో జన్మించిన పసిబిడ్డను శ్రీ శ్రీ హెూలిస్టిక్ హాస్పిటల్స్ వైద్యులు రక్షించారు. కేవలం 28 వారాలకే జన్మనివ్వడంత విజయవంతంగా చికిత్స చేసి, ఆరోగ్యంగా డిశ్చార్జ్ చేసినట్లు వైద్యులు తెలిపారు. 860 గ్రాములతో పుట్టిన శిశువుకు తీవ్రమైన ఇన్ఫెక్షన్, షాక్, శ్వాసకోశ సమస్యలు తలెత్తడంతో వెంటిలేటర్ సపోర్ట్ తీసునట్లు స్పష్టం చేశారు. బిడ్డను ఇన్క్యుబేటర్‌లో ఉంచి అత్యవసర వైద్య సంరక్షణ అందించామని, ఆధునిక యాంటీబయాటిక్స్, ఊపిరితిత్తుల కోసం సర్ఫాక్టంట్ థెరపీ, గుండె స్థిరీకరణ కోసం మందులు వాడటం ద్వారా బిడ్డ పరిస్థితి క్రమంగా మెరుగుపడిందన్నారు. మెకానికల్ వెంటిలేషన్ నుంచి మొదలుకొని, నాన్-ఇన్వేసివ్ వెంటిలేషన్ ఆపై హై-ఫ్లో నాజల్ కాన్యులా, చివరికి సహజ శ్వాస వరకు దశలవారీగా తగ్గించామని వివరించారు. 50 రోజులపాటు ఎన్ ఐ సి యు సంరక్షణ అనంతరం, బిడ్డ 1.57 కిలోల బరువుతో ఆరోగ్యంగా డిశ్చార్జ్ చేశినట్లు వెల్లడించారు. సమయానికి సరైన చికిత్స,నిపుణుల కృషి, కరుణతో కూడిన వైద్యము ఉంటే అతి చిన్న పసిబిడ్డలు కూడా ఆరోగ్యంగా ప్రాణాలు కాపాడగలం అన్నారు.. ఇది హెూలిస్టిక్ వైద్య విధానానికి నిదర్శనమని పేర్కొన్నారు.

# అన్న ప్రసాద వితరణ



**అక్షర విజేత ఖమ్మం 3టౌన్:** ఖమ్మం నగరంలోని 3 టౌన్ ప్రాంతం లో 46 వ డివిజన్ నందు శ్రీ సాయి గణేష్ ఉత్సవ కమిటీ వారు ఏర్పాటు చేసిన వినాయక మండపం వద్ద నేడు అన్న ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించబడినది. ఈ కార్యక్రమంన ముఖ్య అతిథిగా విచ్చేసిన రాష్ట్ర ఆర్ టీ ఏ మెంబర్ గజ్జల వెంకన్న, జిల్లా కాంగ్రెస్ సేవాదళ్ అధ్యక్షులు గౌస్,సిటీ కాంగ్రెస్ ఓబీసీ చైర్మన్ బాణాల అనిత లక్ష్మణ్ దంపతులు, సీనియర్ నాయకులు తొగరు భాస్కర్ చేతుల మీదుగా నిర్వాహకులు ప్రారంభింప చేశారు. గత 25 సంవత్సరాలుగా ఈ మండపం వద్ద గణపతి నవరాత్రి ఉత్సవాలు తూముల నాగ భూషణం, దశరథ్ వారి మిత్ర బృందం ఆధ్వర్యంలోఘనంగా నిర్వహించటం చాలా సంతోషకరం గా ఉంది. ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించి ప్రజలలో భక్తి భావం, క్రమశిక్షణ పెంపొందిస్తున్నందుకు వారిని అభినందించారు.

# పసాద్ మృతి నాకు వ్యక్తిగతంగా తీరని లోటు

### మాజీ ఎమ్మెల్యే, బీజేపీ రాష్ట్ర నాయకులు శానంపూడి సైదిరెడ్డి

### హుజూర్నగర్ మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కడియం వెంకట్ రెడ్డి





**అక్షర విజేత గరిడేపల్లి :** గరిడేపల్లి మండలం కొత్తగూడెం గ్రామ టిఆర్ఎస్ పార్టీ మాజీ సర్పంచ్ నకిరేకంటి ప్రసాద్ అంత్యక్రియల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నకిరేకంటి ప్రసాద్ అకాలమరణం నాకు వ్యక్తిగతంగా తీరని లోటు అన్నారు. కొత్తగూడెం గ్రామ అభివృధి కి ప్రసాద్ నిరంతరం శ్రమించారు, ఒక మంచి మిత్రుడిని కోల్పోయిన బాధ ఉన్నది అన్నారు.వారి కుటుంబానికి అన్నివేళలా అండగా ఉంటానని తెలిపారు గరిడేపల్లి మండల టిఆర్ఎస్ నాయకులు ప్రసాద్ అంత్యక్రియల్లో పాల్గొని నివాళులు అర్పించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రసాద్ కు యాక్సిడెంట్ అయి నాలుగు నెలల గా చికిత్స పొందుతూ చనిపోవడం చాలా బాధాకరమని ప్రసాదు చనిపోవడం టిఆర్ఎస్ పార్టీకి తీరని లోటు అన్నారు ఆయన గత ఐదు సంవత్సరాలుగా కొత్తగూడానికి ఎన్నో అభివృద్ధి పనులు చేశారు అన్నారు ఈ కార్యక్రమంలో గరిడేపల్లి మండల అధ్యక్షులు గుగులోతు కృష్ణా నాయక్ హుజూర్నగర్ మాజీ మార్కెట్ చైర్మన్ కడియం వెంకట్ రెడ్డి కొత్తగూడెం మాజీ ఎంపీటీసీ కడియం వెంకట్ రెడ్డి గరిడేపల్లి పీఎస్ఎస్ మాజీ చైర్మన్ వీరం రెడ్డి సెంబిరెడ్డి మాజీ రైతు సమన్వయ కమిటీ అధ్యక్షుడు మాశెట్టి శ్రీహరి మండల ప్రధాన కార్యదర్శి పార్థసారధి మండల అధికార ప్రతినిధి రామ్ సైదులు మాజీ డైరెక్టర్ పెరమర్తి అంజి టిఆర్ఎస్ నాయకులు మాజీ సర్పంచులు రామకృష్ణ వెంకన్న కర్నాటి నాగిరెడ్డి పార్టీ నాయకులు కార్యకర్తలు గ్రామస్తులు పాల్గొన్నారు

# అంతర్జాతీయ ప్రో కబడ్డీ టెక్నీకల్ ఆఫీసియల్ (అంపైర్) గా కొంపెల్లి వీరస్వామి

### ఇంటర్నేషనల్ స్థాయి లో జరుగుతున్న ప్రో కబడ్డీ పోటీలకు (అంపైర్) గా ఎన్నికైన కొంపెల్లి వీరస్వామి



**అక్షర విజేత గరిడేపల్లి :** గరిడేపల్లి మండలం రంగాపురం గ్రామం ని కి చెందిన కొంపెల్లి వీరస్వామి ఎన్నికైనట్లు సూర్యాపేట జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్ష,కార్యదర్శిలు ప్రభాకర్ రెడ్డి నామా నరసింహ రావు మంగళవారం ఒక ప్రకటనలో తెలపడం జరిగింది ఈ ఎంపిక కు సహకరించినతెలంగాణా రాష్ట్ర అసోసియేషన్ పెద్దలు కాసాని వీరేష్ మహేందర్ రెడ్డి రెఫరీస్ బోర్డు చైర్మన్ సత్యనారాయణ, కన్వీనర్ అనిల్ కుమార్, టెక్నికల్ కమిటీ చైర్మన్ శ్రావణ్,ఇంటర్నేషనల్ ప్రో కబడ్డీ కోచ్ శ్రీనివాస్ రెడ్డి,రెఫరీస్ బోర్డు కో కన్వినర్ ఇంటర్నేషనల్ ప్రో కబడ్డీ రెఫరీ %ు%.శ్రీనివాస్ అభినందనలు తెలిపారు

# ముద్దునూరు తండా పాఠశాలలో బెంచీలు కుర్చీలు పంపిణీ

### విద్యార్థులకు విరాళంగా అందించిన మడత రమేష్, శ్రీనివాస్, అశోక్.






**అక్షర విజేత ములుగు ప్రతినిధి:** ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థుల శ్రేయస్సు కోసం ఆలోచించి సహాయ సహకారాలు అందించడం అనేది చాలా గొప్ప విషయం అని ములుగు మండల విద్యాశాఖ అధికారి వజ్జ తిరుపతి అన్నారు. ఈ సందర్భంగా ముద్దునూరు తండా ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు జ్యోతి రెడ్డి అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో విద్యార్థులకు 20000/రూ. విలువ చేసే బెంచీలు మరియు కుర్చీలు విరాళంగా అందించిన హన్మకొండ వాస్తవ్యులు మడత రమేష్, శ్రీనివాస్, అశోక్ గార్లకు మండల విద్యాశాఖ తరపున కృతజ్ఞతలు తెలియ చేయడం జరిగింది. ఇట్టి విరాళం అందించిన దాతలకు ,విరాళం అందించడంలో సహకారం అందించిన వేలూరి నారాయణ రెడ్డి, సానికొమ్ము వెంకటేశ్వర్ రెడ్డి గార్లకు కూడా ప్రధానోపాధ్యాయురాలు జ్యోతి రెడ్డి కృతజ్ఞతలు తెలియచేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏ ఏ పి సి చైర్మన్ ఉపాధ్యాయురాలు సునీత ,అంగన్వాడీ టీచర్, గ్రామస్తులు ,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా కుంకుమర్చన కార్యక్రమం



**అక్షర విజేత ఇల్లంతకుంట:** మండల కేంద్రంలోని వివేకానంద కాలనీలో కొలువైన గణనాథుడి సన్నిధిలో మంగళవారం రోజున కుంకుమార్చన కార్యక్రమం భక్తి శ్రద్ధల మధ్య ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సుమారు 30 మంది మహిళలు పాల్గొని గణనాథునికి కుంకుమార్చన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మహిళలంతా ఉపవాస దీక్షతో పాల్గొని, భక్తిపార్వశ్యంతో గణనాథుని ఆరాధించారు. వేద మంత్రాల ఘోష మధ్య భక్తులు కుంకుమార్చన జరిపి గణనాథుని ఆశీస్సులు పొందారు. తదనంతరం అన్నప్రసాద కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండప నిర్వాహకులు, కాలనీ వాసులు, యువజన సంఘాల సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

# ఆలిండియా వర్కింగ్ ఉమెన్ సమావేశాలను జయప్రదం చేయండి

### సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కర్ పిలుపు






**అక్షర విజేత ఖమ్మం:-** ఆలిండియా వర్కింగ్ ఉమెన్ జాతీయ సదస్సు నవంబర్ 1,2తేదీల్లో హైదరాబాదులో జరగనున్నవని,అదేవిధంగా రాష్ట్ర సదస్సు సిర్పూర్ కాగజ్ నగర్ లో అక్టోబర్ 5,6 తేదీల్లో జరుగుతుందని ఆర్టీసీ రంగంలో పనిచేస్తున్న వర్కింగ్ ఉమెన్ మహిళలందరూ సదస్సు జయప్రదం కావడానికి సహకరించాలని సిఐటియు తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి భాస్కర్ విజ్ఞప్తి చేశారు. మంగళవారం ఖమ్మం లోని సిఐటియు జిల్లా కార్యాలయంలో గుండు మాధవరావు అధ్యక్షతన ఏర్పాటు అయిన స్టాఫ్ %డ% వర్కర్స్ ఫెడరేషన్ రీజియన్ కమిటీ సమావేశంలో పాలడుగు భాస్కర్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ ఆర్టీసీ ఎస్ డబ్ల్యూ రాష్ట్ర మహాసభలు ఖమ్మంలో ఘనంగా నిర్వహించారని మహాసభల నిర్వహణకు సహకరించిన ఆర్టీసీ ఉద్యోగులందరుకు ఆయన ధన్యవాదాలు తెలిపారు.వర్కింగ్ ఉమెన్ సమావేశాల్లో మహిళా ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలన్నిటినీ వెలుగులోకి తెస్తామని,వాటి పరిష్కారం కోసం ఆందోళనా కార్యక్రమాలు రూపొందిస్తామని అందుకని సమావేశాలు జయప్రదం కోసం అందరూ సహకరించాలని సిఐటియు తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి భాస్కర్ పిలుపునిచ్చారు. "సెప్టెంబర్ 12న సేవ్ ఆర్టీసీ డే" గా పాటించండి - బ్యాడ్జీలు ధరించి విధులకు హాజరుకండి ఆర్టీసీ అధికారులూ సంయమనం పాటించండి కార్మికులను వేధించకండిఆర్టీసీ ఎస్ డబ్ల్యూ ఎఫ్ ప్రధాన కార్యదర్శి విఎస్ రావు విజ్ఞప్తి దేశవ్యాప్తంగా ఉన్నటువంటి ప్రజా రవాణా రంగం ఆర్టీసీలను రక్షించడం కోసం అఖిలభారత రోడ్డు రవాణా కార్మికుల సమాఖ్య (ఎఐఆర్ టిడబ్ల్యూఎఫ్) పిలుపుమేరకు జరుగునున్న ఆందోళనా కార్యక్రమాల్లో భాగంగా "సెప్టెంబర్ 12వ తేదీన సేవ్ ఆర్టీసి డే" గా పాటించి ఆర్టీసీ కార్మికులు, ఉద్యోగులందరూ విధులకు హాజరుకావాలని విఎస్ రావు పిలుపునిచ్చారు.ఖమ్మంలోని సిఐటియు జిల్లా కార్యాలయంలో గుండు మాధవరావు అధ్యక్షతన ఏర్పాటైన స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్( సిఐటియు అనుబంధం) ఖమ్మం రీజియన్ కమిటీ సమావేశంలో విస్ రావు మాట్లాడుతూ,ఆర్టీసీల రక్షణ,ఆర్టీసీ కార్మికుల వేతనాల పెంపు పని పరిస్థితుల మెరుగు దల తదితర సమస్యల పరిష్కారం కోసం జరిగే దేశవ్యాప్త ఆందోళన కార్యక్రమంలో ఆర్టీసీ కార్మికులందరూ పాల్గొని జయప్రదం చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు.ఖమ్మం రీజియన్ లో ప్రత్యేకించి మణుగూరు డిపోలో మహిళా కండక్టర్ మరియు మరొక డ్రైవర్ పట్ల యాజమాన్యం అనుసరించిన వైఖరి సరిగా లేదన్నారు.ఆర్టీసీ ఉద్యోగులను ఆందోళనకు గురిచేయొద్దని,వారిపై వేధింపులు చేయొద్దని,వారికి సరైన పని పరిస్థితులు కల్పించాలని,వారి సమస్యలను సానుభూతితో పరిశీలించి పరిష్కరించాలన్నారు.రీజినల్ యాజమాన్యం డిపో అధికారులను సమన్వయం చేసి ఖమ్మం రీజియన్ లో ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాలని విఎస్ రావు విజ్ఞప్తి చేశారు. సమావేశంలో ముందుగా రీజియన్ సహాయ కార్యదర్శి చింతలచెరువు వెంకటకృష్ణారెడ్డి సంతాప తీర్మానం ప్రవేశ పెట్టగా సభ్యులందరూ మౌనం పాటించి మృతులకు నివాళులర్పించారు.రీజియన్ కోశాధికారి పగిళ్లపల్లి నరసింహారావు వందన సమర్పణతో ముగిసిన ఈ కార్యక్రమంలో డిప్యూటీ జనరల్ సెక్రటరీ గడ్డం లింగమూర్తి,రాష్ట్ర ఉపాధ్యక్షులు బాణాల రాంబాబు,వేము జాకబ్ రీజియన్ కమిటీ నాయకులు కూరపాటి వెంకట రామారావు,బత్తుల నాగేశ్వరరావు,భూక్యా బాలకృష్ణ,యాకయ్య,గుగ్గిళ్ళ రోశయ్య,తోకల బాబు,సరిత పర్వీనా,ఐ.వెంకటేశ్వర్లు,జె.ఉపేంద్రాచారి తదితరులు పాల్గొన్నారు.

# గణేష్ నిమజ్జనం ప్రశాంతంగా జరిగేలా పటిష్ట ఏర్పాట్లు





### ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా ముందుగా ప్రణాళికలను సిద్ధం చేసుకోవాలి

### జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్, ఎస్పీ అశోక్ కుమార్

### జగిత్యాల, కోరుట్ల, మెట్ పల్లిలలో గణేష్ నిమజ్జన ప్రాంతాలను పరిశీలించిన కలెక్టర్, ఎస్పీ

**అక్షరవిజేత,కోరుట్ల ప్రతినిధి:** గణేష్ నిమజ్జనం ప్రశాంతంగా జరిగేలా చూడాలని, ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా పటిష్ట ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్, ఎస్పీ అశోక్ కుమార్ అధికారులను ఆదేశించారు. మంగళవారం గణేష్ నిమజ్జన ప్రాంతాలైన జగిత్యాలలోని చింతకుంట చెరువు, కోరుట్లలోని అంబేద్కర్ కాలనీ దగ్గర పెద్ద వాగు, మెట్ పల్లిలోని వట్టి వాగును పరిశీలించారు. గణేష్ నిమజ్జన ప్రాంతాల్లో చేస్తున్న ఏర్పాట్లను క్షేత్ర స్థాయి లో పరిశీలించి సమర్ధవంతంగా నిర్వహించుటకు అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిమజ్జనానికి వచ్చే భక్తుల సౌకర్యార్థం గణేష్ నిమజ్జమం సులభంగా జరుగుటకు నిమజ్జన ప్రాంతాల్లో బారికేడింగ్ ను ఏర్పాటు చేయాలని, అవసరమైన క్రేన్లను, విగ్రహాల నిమజ్జనానికి సరిపోను తెప్పలను సిద్ధంగా ఉంచాలని తెలిపారు. నిమజ్జనం సమయంలో రద్దీని నియంత్రించడం, ప్రజల భద్రత వంటి అంశాలపై దృష్టి సారించాలని అధికారులకు వారు సూచించారు. ఆయా నిమజ్జన ప్రాంతాల్లో శానిటేషన్, తగినంత హై మాస్ట్ లైటింగ్, మంచినీటి సౌకర్యం, ఏర్పాట్లు ఉండేలా చూడాలని మున్సిపల్ అధికారులను ఆదేశించారు. మున్సిపల్, నీటిపారుదల, విద్యుత్, అగ్నిమాపక పోలీసు శాఖల అధికారుల సమన్వయంతో ఎలాంటి అవాంచనీయ ఘటనలు జరుగకుండా చూడాలని అన్నారు. విగ్రహాల తరలింపు సమయంలో ఎక్కడ విద్యుత్ షాక్ గురికాకుండా తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. గణేష్ నిమజ్జనం చేసుకునేందుకు అవసరమైన రూట్ మ్యాప్ ను సిద్ధం చేసుకోవాలని, నిమజ్జనం రూట్ లో అవసరమైన రోడ్డు మరమ్మతుల పనులను వెంటనే పూర్తి చేయాలని ఆదేశించారు. జిల్లాలో ఎత్తైన విగ్రహాల తరలింపు ప్రత్యేకంగా పర్యవేక్షించాలని అన్నారు. విగ్రహాల తరలింపుకు అడ్డు వచ్చే విద్యుత్ వైర్లను సరిచేయాలని తెలిపారు. నిమజ్జనం ప్రశాంత వాతావరణం లో జరిగే విధంగా చూడాలని, చెరువులో నీటి మట్టం ఎక్కువగా ఉన్నందున గజ ఈతగాళ్లు అందుబాటు లో ఉండేలా సంసిద్ధం గా ఉండాలని అన్నారు. అధికారులు సమన్వయంతో నిమజ్జన ప్రాంతాలలో ఏర్పాట్లను పూర్తి చేసి విధులను నిర్వర్తించాలన్నారు. నిమజ్జన ప్రదేశాలలో తగిన బందోబస్తు ఏర్పాటు చేయాలన్నారు. వాహనాల రాకపోకలకు పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని పేర్కొన్నారు. ఎక్కడ కూడా ఇబ్బందులు తలెత్తకుండా ప్రశాంతంగా నిమజ్జనం జరిగేలా అన్ని చర్యలు తీసుకోనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల, కోరుట్ల, మెట్ పల్లి ఆర్డీఓలు మధు సుధన్, శ్రీనివాస్, జీవాకర్ రెడ్డి, డిఎస్పీ రఘు చందర్, రెవెన్యూ, మున్సిపల్, నీటిపారుదల, విద్యుత్, పోలీసు సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# జువ్వాడి భవన్ లో రాజశేఖర్ రెడ్డి వర్ధంతి వేడుకలు...

### రాజశేఖర్ రెడ్డి తో తమకు ప్రత్యేక అనుబంధం ఉండేది...

### రాజశేఖర్ రెడ్డి మరణం కాంగ్రెస్ పార్టీకే కాదు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రజలకు తీరని లోటు...

### కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు



**అక్షరవిజేత కోరుట్ల ప్రతినిధి:** కోరుట్ల పట్టణంలో గల జువ్వాడి కృష్ణారావు స్వగృహం జువ్వాడి భవన్ మెట్పల్లి పట్టణంలో గల జువ్వాడి నర్సింగరావు స్వగృహం జువ్వాడి భవన్ లలో దివంగత నేత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి వేడుకలను కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు కృష్ణారావు ఆధ్వర్యంలో పట్టణ మండల కాంగ్రెస్ పార్టీ నేతలు నిర్వహించారు ముందుగా వైయస్ రాజశేఖర్ రెడ్డి చిత్రపటానికి పూలమాలు వేసి నివాళులర్పించారు అనంతరం జువ్వాడి కృష్ణారావు మాట్లాడుతూ మహానేత పేదల పెన్నిధి పేద ప్రజల అభ్యున్నతి కోసం అహర్నిశలు కృషి చేసిన మహనీయుడు డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి అన్నారు రాజశేఖర్ రెడ్డి కుటుంబంతో తమకు ప్రత్యేక అనుబంధం ఉండేదని గుర్తు చేశారు వారు నిరంతరం పేద ప్రజల శ్రేయస్సు కోసమే ఆలోచించే వారన్నారు అలాంటి మహా నేతని కోల్పోవడం తెలుగు ప్రజలకు బాధాకరమైన విషయం అన్నారు ముఖ్యమంత్రిగా పనిచేసినప్పుడు వారి పనితనంలో యావత్ భారతదేశం చూపు తన వైపు చూసేలా చేశారన్నారు జనం కష్టాలను తెలుసుకునేందుకు చేపట్టిన ప్రజాప్రస్థానం పాదయాత్రలో ప్రజలు రైతుల కష్టాలను చూసి చలించి పోయారన్నారు ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయడానికి ఎంతో నిజాయితీ భద్రతతో కృషి చేసిన వ్యక్తి వైయస్సార్ అన్నారు పేద ప్రజలకు కార్పొరేట్ వైద్యం కల అనుకుంటే ఆరోగ్యశ్రీ పథకాన్ని ప్రవేశపెట్టి వారి కలను నిజం చేశారన్నారు ఉన్నత పదవులు కొనలేమని భావించిన సరస్వతి పుత్రులకు ఫీజు రీయంబర్స్మెంట్ వరం కల్పించిన ఘనత వైఎస్ రాజశేఖర్ రెడ్డి కే దక్కుతుందన్నారు నిరుపేద ముస్లిం యువతకు విద్య ఉద్యోగ అవకాశాల్లో ప్రత్యేక రిజర్వేషన్లు ఆయన తీసుకున్న విప్లవాత్మక నిర్ణయం పండు టాకులకు పింఛను ఇచ్చి వారి ఆకలి తీర్చారు తినే అన్నం మెతుకుల్లో ఆయన కట్టించిన ఇందిరమ్మ మహిళలను తమకు పునర్జన్మ ప్రసాదించిన వైయస్ రాజశేఖర్ రెడ్డిని తలుచుకొని నేటికీ కన్నీరు పెడుతున్నారని కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు కృష్ణారావు అన్నారు దేశానికి వెన్నుముక వ్యవసాయమేనని బలంగా విశ్వసించి సాగునీటి ప్రాజెక్టులకు శ్రీకారం చుడుతూ జయ యజ్ఞం ఆరంభించారు ఆత్మహత్యలు చేసుకున్న రైతులకు అండగా నిలిచారు రైతు రుణాలు మాఫీ చేసి లక్షల రైతుల కుటుంబాల్లో వెలుగులు నింపారు పాదయాత్ర అనంతరం జరిగిన ఎన్నికల్లో విజయం సాధించి 2004 మే నెలలో ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన వైయస్ రాజశేఖర్ రెడ్డి రెండు రూపాయలకే కిలో బియ్యం రైతులకు ఉచిత విద్యుత్ 18 అంబులెన్స్ సర్వీస్ ట్రిబుల్ ఐటీ ల ఏర్పాటు సహా ఎన్నో ప్రజా ప్రయోజన కార్యక్రమాలకు శ్రీకారం చుట్టాలు ఇలా తన ప్రజా రంజక పాలనలో ప్రత్యేక స్థానం సంపాదించారన్నారు ఈ కార్యక్రమంలో కోరుట్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొంతం రాజం మెట్పల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జెట్టి లింగం మండల అధ్యక్షులు తిప్పిరెడ్డి అంజిరెడ్డి కోరుట్ల పట్టణంలో గల శ్రీ వెంకటేశ్వర దేవాలయ అధ్యక్షులు ఎతిరాజం నర్సయ్య ధర్మకర్తలు నేతి శ్రీనివాస్ కటకం దివాకర్ నాయకులు లక్ష్మణ్ తుమ్మనపల్లి రాంప్రసాద్ యామరాజయ్య నాయిని సురేష్ పాడెపు రమణ మాధవరెడ్డి ముఖీమ్ షకీల్ జాకీర్ బుర్ర మహేందర్ తదితరులు పాల్గొన్నారు

# లయన్స్ క్లబ్ ములుగు ఆధ్వర్యంలో వ్యాసరచన పోటీలు

### గెలుపొందిన వారికి మెమొంటోల బహుకరణ.





**అక్షర విజేత ములుగు ప్రతినిధి:** ములుగు లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ములుగు బాలుర హైస్కూల్, జడ్పీ బాలుర హైస్కూల్, జడ్పీ బాలికల హై స్కూల్ విద్యార్థులకు పర్యావరణ పరిరక్షణ అంశంపై వ్యాస రచన పోటీలు నిర్వహించారు. ఒక్కొక్క పాఠశాల నుండి గెలుపొందిన ముగ్గురు విద్యార్థినీ విద్యార్థుల ను ఎంపిక చేసి ప్రథమ,, ద్వితీయ,తృతీయ మొమెంటో లతో పాటు ప్రశంసాపత్రాలు అందజేశారు.ఈ కార్యక్రమానికి జడ్పీ బాలికల ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యా యురాలు పుష్ప హాజరై విద్యార్థినీ విద్యార్థులకు ప్రశంసా పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..పర్యావరణ పరిరక్షణ అంటే మన చుట్టూ ఉండే పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని, మన ఇండ్లలో చెట్లను నాటుకోవాలని,ప్లాస్టిక్ ను వాడకూడదని అన్నారు. పాఠశాల విద్యార్థినీ విద్యార్థుల కు పర్యావరణ పరిరక్షణ అవగాహన కోసం ములుగు లయన్స్ క్లబ్ వారు మంచి కార్యక్రమం చేశారని అభినందించారు. ఈ కార్యక్రమంలో ములుగు లైన్స్ క్లబ్ ప్రెసిడెంట్ లయన్ దొంతిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, కార్యదర్శి లయన్ చుంచు రమేష్,లయన్ దొంతిరెడ్డి బలరాం రెడ్డి,లయన్ సానికొమ్మ రవీందర్ రెడ్డి, లయన్ కొండి రవీందర్, లయన్ జగన్,లయన్ ఉదయ్ తో పాటు పాఠశాలల ఉపాధ్యాయునీ, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచ పర్యావరణ దినోత్సవ గా 350 మొక్కలను నాటడం జరిగింది




**అక్షర విజేత గరిడేపల్లి :** ప్రపంచ పర్యావరణ దినోత్సవం 5 -6 -2024న లాంచనంగా భారత ప్రధానమంత్రి చే ప్రారంభించబడిన ఏక్ పేడ్ మాకే నామ్ క్యాంపెయిన్-2 లో భాగంగా మంగళవారం గరిడేపల్లి జడ్.పి.హెచ్.ఎస్ లో ప్రధానోపాధ్యాయులు/ఎం.ఈ.ఓ పి .చత్రు నాయక్ ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు ,విద్యార్థిని విద్యార్థులు వారి తల్లితో సహా కలిసి 350 మొక్కలను వనమహోత్సవం లా నాటడం జరిగింది.. నాటిన మొక్కలను విద్యార్థులకు దత్తతనిచ్చి వాటి సంరక్షణ బాధ్యతలు విద్యార్థులకు అప్పగించడం జరిగింది.. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు చత్రు నాయక్ సీనియర్ ఉపాధ్యాయులు సాయిలు , నాగరాజు,ఎకో క్లబ్ సభ్యులు శోభన, హుస్సేన్ మరియు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు ఫీల్డ్ అసిస్టెంట్ సరిత, విద్యార్థిని విద్యార్థులు పాల్గొనడం జరిగింది

# ప్రభుత్వ ఆసుపత్రిని ఆకస్మిక తనిఖీ చేసిన డి,ఎం,హెచ్,ఓ





ప్రతి రోజు గర్భిణీ స్త్రీ ఇంటికి వెళ్లి ప్రత్యేక ఆరోగ్య సూచనలు





**అక్షర విజేత, తాండూరు :** బషీరాబాద్ మండల కేంద్రంలో ప్రభుత్వ ఆసుపత్రిని ఆకస్మిక తనిఖీ చేశారు. వికారాబాద్ జిల్లా వైద్య అధికారి డి ఎం హెచ్ ఓ డాక్టర్,లాలితా దేవి మంగళవారం ఆకస్మిక తనిఖీ చేశారు. బషీరాబాద్ మండల కేంద్రం లోని ప్రభుత్వ ఆరోగ్య కేంద్రంలో, అదేవిధంగా నవల్గా ఆరోగ్య కేంద్రంలోఆకస్మిక తనిఖీ చేశారు. ఆరోగ్య కేంద్రం లో పనిచేస్తున్న సిబ్బందిని పనితీరును ప్రజలను అందిస్తున్న వైద్య సేవలను క్షుణంగా పరిశీలించారు. బషీరాబాద్ మండల కేంద్రం లోని ప్రభుత్వ ఆసుపత్రిలో వార్డులో ఉన్న పేషంట్ల దగ్గర వెళ్లి ట్రీట్మెంట్లు మంచిగా చేస్తున్నారా ఇంజక్షన్లు మందులు ఇస్తున్నారా లేదని అడిగి తెలుసుకున్నారు, ప్రతిరోజు ఇన్ పేషెంట్ ఔట్ పేషెంట్ ఎంతమంది వస్తున్నారని డాక్టర్స్ నుఅడిగి తెలుసుకున్నారు. అనంతరం మాట్లాడుతూ...వైద్యులు ఎల్లప్పుడూ రోగులకు అందుబాటులో ఉండాలని అన్నారు.ప్రతి గర్భిణీ స్త్రీ ఇంటికి వెళ్లి ప్రత్యేకంగా కలిసి ఆరోగ్య సూచనలు అందించాలని అన్నారు. గర్భిణీ స్త్రీలకు ప్రత్యేకంగా ఒక బుక్లెట్ తయారు చేయడం జరుగుతుందని వారు మంత్లీ చెక్ అప్ చేయించుకునే రికార్డ్స్ దాంట్లోనే నమోదవు చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. కుక్క కాటు, పాముకాటు, తేలుకాటుకు మందులు అందుబాటులో ఉండేలా చూసుకోవాలని అన్నారు. వర్షాకాలం ఉంది కాబట్టి ఇండ్లలో వీధులలో పరిశుభ్రంగా ఉండేటట్లు ప్రజలకు తెలియజేయాలి సూచించారు.గ్రామీణ ప్రాంతంలో ఉన్న నిరుపేదలు నమ్మకంతోని ప్రభుత్వ ఆసుపత్రికి వస్తారు కాబట్టి వారికి మంచి వైద్యాన్ని అందించాలన అన్నారు ఈ కార్యక్రమంలో డాక్టర్ రవి శంకర్, డాక్టర్ గోపాల్, హాస్పిటల్స్ సిబ్బంది నర్స్ తదితరులు పాల్గొన్నారు

# ఐ.ఎం.ఏ అధ్యక్షులు డాక్టర్ రేగొండ రాజేష్ ఆధ్వర్యంలో డెంగ్యూ జ్వరాలపై అవగాహన

## కోరుట్ల నియోజకవర్గ ఇన్చార్జ్ జువాడి నర్సింగరావు చేతులమీదుగా కరపత్ర ఆవిష్కరణ

**అక్షరవిజేత, కోరుట్ల ప్రతినిధి:** కోరుట్ల విజయ హాస్పిటల్ ఐఎంఏ అధ్యక్షులు డాక్టర్ రాజేష్ రేగొండ ప్రియాంక ఆధ్వర్యంలో డెంగ్యూ జ్వరాలపై వ్యాధి నివారణకు ముందు జాగ్రత్తలు డెంగ్యూ వ్యాధి గురించి అనవసరమైన అపోహలు భయాలు పెట్టుకోకుండా సరైన సమయానికి సరైన ట్రీట్మెంట్ తీసుకోవడమే ముఖ్యం డాక్టర్ రాజేష్ మాట్లాడుతూ డెంగ్యూ వ్యాధి లక్షణాలు ఎలా ఉంటాయంటే ఉన్నట్టుండి జ్వరం ఉధృతంగా వస్తుంది నోసలు పై ఎక్కువ నొప్పితో తలనొప్పి కండరాలు కీళ్ల నొప్పులు ఉంటాయి అలాగే దోమకాటుకు గురికాకుండా చూసుకోవాలి వ్యాధి నివారణకు ముందు జాగ్రత్తలు పాటించాలని కోరారు అసలే వర్షాకాలం అందులో సీజనల్ వ్యాధులు డెంగ్యూ వ్యాధికి గురికాడకుండా ప్రజలు జాగ్రత్తలు పాటించాలి ఇట్టి కార్యక్రమంలో డాక్టర్ రేగొండ ప్రియాంక, రేగొండ శిరీష్,డాక్టర్ అనుపరావ్,కాంగ్రెస్ నాయకులు మండల అధ్యక్షుడు కొంతం రాజం మాజీ కౌన్సిలర్లు ఆడేపు మధు, నాగభూషణం, బద్ది మురళి,ఏ ఆర్ అక్బర్, ఎలేటి మైపాల్ రెడ్డి, మరియు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు



# వన మహోత్సవం లో భాగంగా ప్రతీ ఒక్కరు మొక్కలు నాటి సంరక్షించాలి కమిషనర్ రవీందర్

**అక్షరవిజేత, కోరుట్ల ప్రతినిధి:** కోరుట్ల పురపాలక సంఘం ఆధ్వర్యంలో వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా మున్సిపల్ కమిషనర్ రవీందర్ మొక్కలు నాటారు. మార్కండేయ వీధి స్కూల్ విద్యార్థులు, ఉపాధ్యాయులు ఈ కార్యక్రమంలో పాల్గొని మనిషికి ఒక మొక్క అనే నినాదం తో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమం ను ఉద్దేశించి మున్సిపల్ కమిషనర్ రవీందర్ మాట్లాడుతూ వన మహోత్సవం -2025 కార్యక్రమంలో భాగంగా ప్రతి ఆడబిడ్డ ఇంట్లో కనీసం రెండు మొక్కలైనా నాటాలని పిలుపునిచ్చారు. ప్రతి ఆడబిడ్డ రెండు మొక్కలు నాటితే రాష్ట్రం ఆకుపచ్చ తెలంగాణగా మారుతుందని అన్నారు. అమ్మ పేరు మీద పిల్లలు మొక్కలు నాటాలన్న తరహాలోనే పిల్లల కోసం అమ్మ కూడా రెండు మొక్కలు నాటాలి అలా చేస్తే తెలంగాణ మొత్తం హరితవనంగా మారుతుందన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రవీందర్, మున్సిపల్ మేనేజర్ శ్రీనివాస్, డి.ఈ సురేష్, ఇంచార్జ్



సానిటరీ ఇన్స్పెక్టర్ అశోక్, ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ మహేష్,



పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# అసలు చేపలను తింటే ఎలాంటి లాభాలు కలుగుతాయి..? వారంలో ఎంత మోతాదులో తినాలి..?



మాంసాహారం తినేవారు చాలా మందికి చేపలు అంటే ఇష్టమే. చేపలను తినేవారు సీఫుడ్ ప్రియులు ప్రత్యేకంగా ఉంటారు. చేపలతో ఎలాంటి వంటకాలు చేసినా సరే లాగించేస్తారు. అయితే ఆరోగ్యకరమైన మాంసాహారం ఏది.. అని అడిగితే అందులో చేపలు కచ్చితంగా ముందు వరుసలో నిలుస్తాయని చెప్పవచ్చు. ఆరోగ్యంగా ఉండాలంటే తరచూ చేపలను తినాలని వైద్యులు, పోషకాహార నిపుణులు సైతం చెబుతుంటారు. అయితే చేపలను తినడం వల్ల మనకు ఎలాంటి లాభాలు కలుగుతాయి, వారంలో చేపలను ఎన్ని సార్లు తినవచ్చు. ఎంత మోతాదులో తినాలి.. అన్న వివరాలను ఇప్పుడు తెలుసుకుందాం. ప్రపంచ వ్యాప్తంగా అత్యధిక శాతం మంది నాన్ వెజ్ ప్రియులు తింటున్న ఆహారాల్లో చేపలు ముఖ్య పాత్ర పోషిస్తాయి. వీటిల్లో మన శరీరానికి కావల్సిన అనేక పోషకాలు ఉంటాయి. అనేక విటమిన్లతోపాటు ప్రోటీన్లు అధికంగా ఉంటాయి. కనుక చేపలను తరచూ తింటే ఎన్నో లాభాలను పొందవచ్చు.

**గుండె, మెదడు ఆరోగ్యానికి..**

చేపల్లో ఒమెగా 3 ఫ్యాటీ యాసిడ్లు అధికంగా ఉంటాయి. ముఖ్యంగా సముద్రపు లేదా మంచినీటి చేపల్లో ఇవి ఇంకా ఎక్కువగా ఉంటాయి. ఇవి బీపీని నియంత్రించేందుకు సహాయం చేస్తాయి. రక్తంలో అధికంగా ఉండే ట్రై గ్లిజరైడ్ స్థాయిలను తగ్గిస్తాయి. దీంతో గుండె జబ్బులు, గుండె పోటు వచ్చే ప్రమాదం తగ్గుతుంది. చేపల్లో ఉండే డీహెచ్ఏ మెదడు, కంటి రెటీనా కణాలను రక్షిస్తుంది. మెదడు ఎదుగుదలకు సహాయం చేస్తుంది. దీని వల్ల వయస్సు మీద పడుతున్నప్పటికీ మెదడు యాక్టివ్‌గా పనిచేస్తుంది. ఉత్సాహంగా ఉంటారు. మతిమరుపు తగ్గుతుంది. జ్ఞాపకశక్తి, ఏకాగ్రత పెరుగుతాయి. వృద్ధాప్యంలో వచ్చే అల్జీమర్స్ రాకుండా చూసుకోవచ్చు. చేపల్లో ఉండే ఒమెగా 3 ఫ్యాటీ యాసిడ్లు యాంటీ ఇన్ ఫ్లామేటరీ గుణాలను కలిగి ఉంటాయి. ఇవి శరీరంలోని నొప్పులు, వాపులను తగ్గిస్తాయి. దీని వల్ల ఆర్థరైటిస్ నుంచి బయట పడవచ్చు. కీళ్ల నొప్పులు, వాపులు తగ్గిపోతాయి. ఆటోఇమ్యూన్ వ్యాధుల నుంచి రక్షణ లభిస్తుంది.

**విటమిన్ డి కోసం..**

చేపల్లో హై క్వాలిటీ ప్రోటీన్లు ఉంటాయి. మన శరీరానికి కావల్సిన 9 ముఖ్యమైన అమైనో యాసిడ్లు చేపల ద్వారా మనకు లభిస్తాయి. ఇవి కండరాల మరమ్మత్తుకు సహాయపడతాయి. కణజాలం వృద్ధి చెందేలా చేస్తాయి. శరీరంలో పలు జీవక్రియలు సక్రమంగా నిర్వహించబడేందుకు దోహదం చేస్తాయి. కండరాలు ప్రశాంతంగా మారి ఆరోగ్యంగా ఉంటాయి. కండరాల నొప్పులు తగ్గుతాయి. శారీరక శ్రమ, వ్యాయామం చేసే వారికి ఎంతో మేలు జరుగుతుంది. చేపలను తినడం వల్ల విటమిన్ డి మనకు సహజసిద్ధంగా లభిస్తుంది. సాధారణంగా మనకు విటమిన్ డి సూర్యరశ్మి ద్వారా లభిస్తుంది. కానీ విటమిన్ డి లోపం ఉన్నవారు చేపలను తింటుంటే ఆ లోపం నుంచి బయట పడవచ్చు. దీని వల్ల ఎముకలు దృఢంగా మారి ఆరోగ్యంగా ఉంటాయి. రోగ నిరోధక శక్తి పెరుగుతుంది.

**ఎంత తినాలి..?**

చేపలను తింటే విటమిన్ బి12 కూడా సహజసిద్ధంగా లభిస్తుంది. చాలా మందికి విటమిన్ బి12 లోపం ఉంటుంది. అలాంటి వారు చేపలను తింటుంటే మేలు జరుగుతుంది. విటమిన్ బి12 వల్ల నాడీ మండల వ్యవస్థ ఆరోగ్యంగా ఉంటుంది. మెడ, భుజాల నొప్పులు, కండరాల నొప్పులు తగ్గిపోతాయి. ఎర్ర రక్త కణాలు ఉత్పత్తి అవుతాయి. దీంతో రక్తం వృద్ధి చెందుతుంది. రక్తహీనత తగ్గుతుంది. చేపల్లో అయోడిన్ అధికంగా ఉంటుంది. ఇది థైరాయిడ్ ఉన్నవారికి మేలు చేస్తుంది. థైరాయిడ్ గ్రంథి పనితీరు మెరుగు పడేలా చేస్తుంది. చేపలను తినడం వల్ల సెలీనియం అధికంగా లభించి రోగ నిరోధక శక్తి పెరుగుతుంది. సీజనల్ గా వచ్చే దగ్గు, జలుబు వంటి వ్యాధులకు చెక్ పెట్టవచ్చు. చేపల్లో ఉండే డీహెచ్ఏ కంటి ఆరోగ్యానికి సహాయం చేస్తుంది. కంటి చూపును మెరుగు పరుస్తుంది. చేపలు ఆరోగ్యకరమే అయినప్పటికీ మోతాదులోనే తినాలి. వారంలో కనీసం 100 నుంచి 200 గ్రాముల మేర చేపలను తినవచ్చని అమెరికా ఎఫ్‌డీఏ సూచిస్తోంది. ఇలా చేపలను తరచూ ఆహారంలో భాగం చేసుకుంటే అనేక లాభాలను పొందవచ్చు.

# బాచుపల్లి జడ్పీహెచ్ స్కూల్ భవన నిర్మాణానికి ల్యాండ్ సమస్య పరిష్కారం దిశగా ముందడుగు





**అక్షర విజేత, దుండిగల్ :-** మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యులు ఈటెల రాజేంద్ర ఆగస్టు 30వ తేదీన బాచుపల్లి జడ్పీహెచ్ స్కూల్ ను సందర్శించి, కొత్త భవన నిర్మాణానికి అడ్డంకిగా ఉన్న ల్యాండ్ కేటాయింపు సమస్యపై సమగ్రంగా తెలుసుకున్నారు. అనంతరం ఈ సమస్యను జిల్లా కలెక్టర్ మను చౌదరి మరియు వాటర్ వర్క్స్ మేనేజింగ్ డైరెక్టర్ అశోక్ రెడ్డి వారి దృష్టికి తీసుకెళ్లి, త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు.తదనంతరం మంగళవారం కలెక్టర్ మను చౌదరి స్వయంగా ఎమ్మార్వో పూల్ సింగ్, డిఈఓ విజయకుమారి, వాటర్ వర్క్స్ ఏఈ సౌమ్య, హెడ్ మాస్టర్ రామకృష్ణ, ఎడ్యుకేషన్ డిపార్ట్మెంట్ ఈ ఈ రామ్‌కుమార్ లతో కలిసి స్కూల్‌ను సందర్శించారు. సమస్య వివరాలు తెలుసుకొని, భవన నిర్మాణానికి ఆటంకం లేకుండా తక్షణం రాక్ కటింగ్ చేయాలని ఈఈ రామ్‌కుమార్‌కి ఆదేశించారు. అలాగే, ల్యాండ్ అలాట్మెంట్ మరియు బౌండరీలు ఫిక్స్ చేయాలని ఎమ్మార్వో ని ఆదేశించారు.ఎన్నో రోజులుగా స్కూల్ భవన నిర్మాణానికి ఎదురవుతున్న సమస్య పరిష్కారం దిశగా ముందడుగు పడటంతో, మాజీ కార్పొరేటర్ విజయలక్ష్మి సుబ్బారావు ఎంపీ ఈటెల రాజేంద్రకి మరియు కలెక్టర్ మను చౌదరి కి కృతజ్ఞతలు తెలిపారు.

# మర్రికుంట వరద ఉధృతి తట్టుకోవడం కొరకు రోడ్డం ఇరువైపులా స్కిన్ వాల్ సైడ్ డ్రైనేజీ నిర్మించాలి

## తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం ములుగు మండల కార్యదర్శి. బానోతు నారాయణ సింగ్ డిమాండ్.





**అక్షర విజేత ములుగు ప్రతినిధి:** ములుగు మండలంలోని, అన్నంపెల్లి శివారులోని మర్రికుంట మత్తడి వరద ఉధృతిని తట్టుకోవడం కొరకు. శివారులోని ఇరువైపులా స్కిన్ వాల్ , డ్రైనేజీ నిర్మించాలని. రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం డిమాండ్ చేసినారు తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం ములుగు మండల కార్యదర్శి. బానోతు నారాయణ సింగ్. ములుగు మండలంలోని అన్నంపెల్లి శివారులోని మర్రికుంట మత్తడి వరద ఉధృతి వలన అన్నంపెల్లి శివారులోని రోడ్డుకి ఇరువైపులా సుమారు 50 ఎకరాల పంట చేనులు వరద తాకిడికి దెబ్బతిని పంట పంట చేనులు కోతకు గురై రైతాంగం నష్టపోతున్నారన్నారు. తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం బృందం ఆధ్వర్యంలో మర్రికుంట మత్తడి వరద వృద్ధిని పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా నారాయణ సింగ్ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంను ములుగు జిల్లా అధికారులు స్పందించి మర్రికుంట వరద వృద్ధిని తట్టుకోవడం కొరకు స్కిన్ వాల్ మరియు డ్రైనేజీని అధికారులు పరిశీలించి నిధులు మంజూరు చేయాలని డిమాండ్ చేసినారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు బంక ప్రభాకర్, బంక ఐలయ్య, బానోత్ బాలాజీ దాస్, బానోత్ పూర్ణచందర్, భూక్య స్వామి తదితరులు పాల్గొన్నారు.

# పరకాలలో బీజేపీ ఆధ్వర్యంలో అన్నప్రసాదం



**అక్షర విజేత/పరకాల ప్రతినిధి :** పరకాల పట్టణంలోని శక్తి స్తల్ వద్ద వినాయక నవరాత్రుల సందర్భంగా బీజేపీ ఆధ్వర్యంలో భక్తి శ్రద్ధలతో అన్నప్రసాద కార్యక్రమం ఘనంగా జరిగింది. భారతీయ జనతా పార్టీ మహిళా మోర్చా నాయకురాలు వేముల సదారాణి ఆంజనేయులు నిర్వహించిన ఈ కార్యక్రమంలో భక్తులు విశేషంగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ముఖ్య అతిథులుగా విచ్చేసిన బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి, జిల్లా అధ్యక్షులు కొలను సంతోష్ రెడ్డి, పరకాల నియోజకవర్గ కాంటెస్టెంట్ ఎమ్మెల్యే డాక్టర్ పగడాల కాళీ ప్రసాద్ రావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ పెసరు విజయచందర్ రెడ్డి భక్తులకు అన్నప్రసాద వితరణ చేసి వినాయకుడి ఆశీస్సులు అందుకున్నారు.కార్యక్రమంలో బీజేపీ పట్టణ అధ్యక్షుడు గాజుల నిరంజన్, పట్టణ కమిటీ సభ్యులు, పార్టీ నాయకులు మరియు స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని వేడుకలను మరింత వైభవోపేతంగా మార్చారు.

# గణేష్ నవరాత్రి ఉత్సవాలలో పాల్గొన్న ఏఐసీసీ రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి






**అక్షర విజేత :** శ్రీశ్రీశ్రీ గణేష్ నవరాత్రోత్సవాలలో భాగంగా సూర్యాపేట పట్టణంలోని 39వ వార్డు (సందు బావి బజార్) లో జిల్లా కాంగ్రెస్ నాయకులు గడ్డం వెంకన్న మాజీ మున్సిపల్ కౌన్సిలర్ గాజుల రాంబాయమ్మ ఆహ్వానం మేరకు అన్నప్రసాదం వితరణ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ లికొప్పుల వేణారెడ్డి ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు యం.డి. అంజద్ అలి,మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కక్కిరెని శ్రీనివాస్, పిసిసి ఎస్సి సెల్ వైస్ చైర్మన్, మాజీ జెడ్పిటిసి చింతమళ్ళ రమేష్, జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు, మాజీ మున్సిపల్ కౌన్సిలర్ ఎలిమినేటి అభినయ్ నాయుడు, శ్రీ దండు మైసమ్మ దేవస్థానం చైర్మన్ తంగేళ్ళ కరుణాకర్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ నాయకులు పందిరి మల్లేష్ గౌడ్, యువజన కాంగ్రెస్ నాయకుడు కోల నాగరాజు ముదిరాజ్ అనపర్తి రాణి కోల మంగ తదితరులు పాల్గొన్నారు.

## గాజాకు తిరిగి వచ్చే హక్కు పాలస్తీనియన్లకు ఉండదు

**అమెరికా అధ్యక్షుడు ట్రంప్ వ్యాఖ్య**



యుద్ధభూమిగా మారిన గాజాను అమెరికా స్వాధీనంలోకి తెచ్చుకుంటుందని గతంలో చెప్పిన అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తాజాగా మరో ఆసక్తికర ప్రకటన చేశారు. గాజా అమెరికా ఆధీనంలోకి వచ్చిన తరువాత ఆ ప్రాంతంలోకి తిరిగి వచ్చే హక్కును పాలస్తీనావాసులకు ఇవ్వబోమని చెప్పారు. ఓ టీవీ చానెల్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆయన ఈ విషయాన్ని వెల్లడించారు. భవిష్యత్తులో తాము నివాసముండే స్థలం గాజాయేనని పాలస్తీనావాసులు భావిస్తుండగా, వారిలో ఆ భావన తొలగేలా కృషిచేయాలని ట్రంప్ తన మిత్రదేశాలైన జోర్డాన్, ఈజిప్టపై ఒత్తిడి తెస్తున్నారు. ఆయన మాట్లాడుతూ "పాలస్తీనియన్లకు ప్రస్తుతం ఉన్న ప్రదేశం నుంచి కొంచం దూరంలో సురక్షితమైన ఆవాసాలను నిర్మిస్తాం. ఈలోగా ఈ ప్రాంతాన్ని నేను తీసుకుంటాను. భవిష్యత్తులో దీన్నొక రియల్ ఎస్టేట్ ప్రాజెక్టుగా చూడండి. ఇది చాలా అందమైన ప్రదేశం. పెద్దగా సొమ్ము కూడా అవసరం లేదు" అని వ్యాఖ్యానించారు. మరోవైపు, పాలస్తీనాను సౌదీ అరేబియాలో ఏర్పాటు చేసుకోవాలంటూ ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహూ వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. అందుకు తగినంత భూమి సౌదీలో ఉందన్నారు. 'సౌదీ ప్రజలు సౌదీ అరేబియాలో పాలస్తీనాను ఏర్పాటు చేసుకోవచ్చు. అక్కడ చాలా భూమి ఉంది. అక్టోబరు 7 ఘటనల తర్వాత ఇక్కడ పాలస్తీనా ఏర్పాటును మేం అనుమతించం' అని తేల్చిచెప్పారు. నెతన్యాహూ వ్యాఖ్యలను సౌదీ తీవ్రంగా ఖండించింది.

## ఇలా కాళ్ల మధ్య దిండు పెట్టుకుని పడుకుంటే ఊహించని లాభాలు ఆరోగ్య ప్రయోజనాలు తెలిస్తే



వైద్య నిపుణుల అభిప్రాయం ప్రకారం, కాళ్ల మధ్య దిండు పెట్టుకుని నిద్రపోవడం ఆరోగ్యానికి మేలు చేస్తుంది. అది ఎడమ వైపున అయినా లేదా కుడి వైపున అయినా మంచిదే అంటున్నారు. మీ ఎడమ లేదా కుడి వైపు పడుకునేటప్పుడు మీ కాళ్ళ మధ్య దిండును ఉంచుకోవడం మీ వెన్నెముకకు చాలా మంచిదని చెబుతున్నారు. ఈ అలవాటు మీ వెన్నెముకను నిటారుగా ఉంచడానికి సహాయపడుతుంది. నిటారుగా నిద్రపోవడం వల్ల తుంటి, దిగువ వెన్నెముకలో సమస్యలు వస్తాయి. ఇలా దిండుతో నిద్రపోతే మీకు ఎలాంటి సమస్యలు ఉండవని సూచిస్తున్నారు. ఎక్కువసేపు కూర్చుని పనిచేసే వారికి వెన్నెముక వంగిపోయే అవకాశం ఉంది. అందుకే మీరు మీ కాళ్ళ మధ్య దిండు పెట్టుకుని నిద్రపోయినప్పుడు అది మీ వెన్నెముకపై ఒత్తిడిని తగ్గిస్తుంది. అంతేకాకుండా, ఇది వెన్నునొప్పి వంటి సమస్యలను కూడా తగ్గిస్తుంది. మీ కాళ్ళ మధ్య దిండు పెట్టుకుని నిద్రపోవడం వల్ల శరీర స్థితిని నిర్వహించడానికి సహాయపడుతుంది. వెన్నునొప్పి, కీళ్ల నొప్పులు వంటి సమస్యలు ఉన్నవారికి దిండ్లు చాలా ఉపయోగకరంగా ఉంటాయని ఆరోగ్య నిపుణులు కూడా చెబుతున్నారు. మన దినచర్యలో నిద్ర ఒక ముఖ్యమైన భాగం. ఇది మన శరీరానికి విశ్రాంతినిస్తుంది. అలసట నుండి కోలుకోవడానికి సహాయపడుతుంది. రోజూ తగినంత నిద్ర రాకపోవడం వల్ల డిప్రెషన్, డయాబెటిస్, ఊబకాయం, గుండెపోటు, అధిక రక్తపోటు, స్ట్రోక్ వంటి సమస్యలు వస్తాయి. ఇంకా, నిద్ర లేమి వల్ల కళ్ళు ఉబ్బడం, నల్లటి వలయాలు, చిరాకు, జ్ఞాపకశక్తి కోల్పోవడం, గందరగోళం, త్వరగా నిర్ణయాలు తీసుకోలేకపోవడం, సమాచారాన్ని విశ్లేషించలేకపోవడం, ఆకలి లేకపోవడం వంటి ఆరోగ్య సమస్యలు వస్తాయి.

## దేశ అత్యున్నత పురస్కారం.. అది బంగారు పతకం కాదట దేంతో చేస్తారంటే




వివిధ రంగాల్లో అసాధారణమైన విశిష్ట సేవలను అందించిన వారి గౌరవార్థం భారత ప్రభుత్వం ఈ భారతరత్న అవార్డులను ప్రకటిస్తుంది. ఇది దేశంలో అత్యున్నత పౌరపురస్కారం. గతేడాది రికార్డు స్థాయిలో ఐదుగురికి కేంద్ర ప్రభుత్వం భారత రత్న పురస్కారాలను ప్రకటించింది. కర్పూరి ఠాకూర్, లాల్ కృష్ణ అద్వానీ, చౌదరి చరణ్ సింగ్, మన తెలుగు మాజీ ప్రధాని పీవీ నరసింహారావు, ఎంఎస్ స్వామినాథన్‌ను భారతరత్న వరించింది. ఈ ఏడాది కూడా కొందరికి భారత రత్న ప్రకటించే అవకాశముందన్న ప్రచారం జరుగుతోంది. రతన్ టాటా, మన్మోహన్ సింగ్‌తో పాటు టీడీపీ వ్యవస్థాపకుడు ఎన్టీఆర్, బీఎస్పీ వ్యవస్థాపకుడు కాన్షీరాం తదితరులు భారత రత్న రేసులో ఉన్నట్లు ప్రచారం జరుగుతోంది. ఈ నేపథ్యంలో భారత రత్న పతకం గురించి ఈ ఆసక్తికరమైన విషయాలు మీ కోసం..

### అది బంగారు పతకం కాదు..

ఈ పురస్కారంతో అందుకునే వారికి ప్రశంసాపత్రం, మెడల్ తో పాటు ప్రభుత్వం మరెన్నో సౌకర్యాలను కూడా కల్పిస్తుంది. కొన్ని ప్రాధాన్యతలను కూడా ఇస్తుంది. ప్రత్యేక ప్రభుత్వ కార్యకలాపాలకు కూడా వారికి ఆహ్వానం అందుతుంది. ఈ పురస్కారం వేడుకలో పాల్గొనడమే గర్వకారణంగా భావిస్తారు. ఇక రాష్ట్రపతి చేతుల మీదుగా భారత రత్న పతకాన్ని మెడలో ధరించిన సమయం ఎంతో ఉద్విగ్నతకు లోనవుతారు. ఇందులో అందించే మెడల్ ను పలువురు తమ సామాజిక మాధ్యమాల్లో షేర్ చేసి తమ సంతోషాన్ని వ్యక్తపరుస్తుంటారు. అయితే దీనిని చూడగానే సహజంగా అంతా అనుకునేది ఇది బంగారు పతకం అయ్యుంటుందని.. కానీ అది నిజం కాదు.

### రాగికి మెరుగులద్ది..

భారత రత్న పతకం తయారీకి వెండి, బంగారం వంటి విలువైన లోహాలను అసలే వాడరట. ఈ మేరకు సమాచార మరియు ప్రసార మంత్రిత్వ శాఖ వెబ్ సైట్ లో అందించిన సమాచారం మేరకు తెలుస్తోంది. భారత రత్నకు ఎంపికైన వారికి రాష్ట్రపతి సంతకం చేసిన సర్టిఫికెట్ ను ఇస్తారు. అలాగే దీంతో పాటు ఇచ్చే మెడల్ రావి ఆకు ఆకారంలో ఉండి దానిపై సూర్యుడి ఆకారం మరోవైపు మూడు నాలుగు సింహాల గుర్తు దాని కింద సత్యమేవ జయతే అని హిందీలో రాసి ఉంటుంది. అయితే దీని తయారీకి స్వచ్ఛమైన రాగి లోహాన్ని వాడటం విశేషం. దీని పొడవు 5.8 సెం.మీ, వెడల్పు 4.7 సెం.మీ, 3.1 సెం.మీ మందంతో తయారు చేస్తారు. పైపూతగా ఆకుపై ఉన్న సూర్యుడి చిత్రానికి ప్లాటినంతో తయారు చేస్తారు.

### దేశంలో ఒక్కచోటే తయారీ..

భారత రత్న పతకాలను దేశంలో ఒకే చోట తయారు చేస్తారు. ఈ బాధ్యతను భారత ప్రభుత్వం కోల్ కతా మింట్ కు అప్పగించింది. అనుభవజ్ఞులైన కళాకారులతో దీనిని తయారు చేయిసతారు. 1757లో కోల్ కతా మింట్ ను స్థాపించగా అప్పటి నుంచే దీని తయారీని ఇక్కడే చేస్తున్నారు. భారత రత్న ఒక్కటే కాదు పద్మ భూషణ్, పద్మ విభూషణ్, పద్మ శ్రీ, పరమవీరచక్ర వంటి అన్ని ఇతర అవార్డులను కూడా మింట్ లోనే తయారు చేయిస్తుంది భారత ప్రభుత్వం.

## వెల్ కం టూ మై ఫ్రెండ్ మోదీకి స్వాగతం పలికిన ఫ్రాన్స్ అధ్యక్షుడు



భారత ప్రధాని మోదీకి ఫ్రాన్స్ అధ్యక్షుడు మాక్రాన్ ఘన స్వాగతం పలికారు. పారిస్‌లో ఏఐ సమ్మిట్‌కు సహ అధ్యక్షత వహించే ముందు జరిగిన విందులో మోదీని ఫ్రెంచ్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మాక్రాన్ ఆప్యాయంగా కౌగిలించుకున్నారు. వెల్ కం టూ మై ఫ్రెండ్.. మోదీకి స్వాగతం పలికిన ఫ్రాన్స్ అధ్యక్షుడు ప్రధాని నరేంద్ర మోదీ కి ఫ్రాన్స్ లో ఘన స్వాగతం లభించింది. ఫ్రెంచ్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మాక్రాన్(%జుఎమ్మిఅబవశ్రీ మీుఎతీశీఅ%).. వెల్ కం టూ మై ఫ్రెండ్ మోదీ అంటూ స్వాగతం పలికారు. ఈ క్రమంలో పారిస్‌లో జరుగుతున్న ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ సమ్మిట్ మూడో ఎడిషన్‌కు మోదీ సహ అధ్యక్షత వహించనున్నారు. ఈ సమ్మిట్‌లో ప్రధానంగా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, అణుశక్తి సహా ఇతర ఆధునిక సాంకేతికతలపై చర్చలు జరగనున్నాయి. ఈ సమ్మిట్ ప్రపంచవ్యాప్తంగా ఉన్న ఏఐ టెక్నాలజీ సీఈఓలు సహా పలువురు నాయకులకి కీలక వేదికగా మారింది.

### ద్వైపాక్షిక సంబంధాలపై..

దీంతోపాటు భారత్, ఫ్రాన్స్ దేశాల మధ్య ద్వైపాక్షిక సంబంధాల బలోపేతంపై ప్రధాని మోదీ, ఫ్రెంచ్ అధ్యక్షుడితో కలిసి చర్చించనున్నారు. ఈ చర్చల్లో ప్రధానంగా అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న సాంకేతికతను సురక్షితంగా అభివృద్ధి చేయడంపై ఫోకస్ చేయనున్నారు. అలాగే ఈ సమ్మిట్ యూకే, దక్షిణ కొరియా వంటి దేశాల్లో గతంలో జరిగిన సమ్మిట్లలో కొనసాగుతున్న ఆవిష్కరణలపై మరింతగా చర్చిస్తారు. ఈ సమ్మిట్ కైవలం సాంకేతికతపై మాత్రమే ఫోకస్ చేయకుండా, అంతర్జాతీయ స్థాయిలో జరుగుతున్న రంగంలోని సవాళ్లు, అవకాశాల గురించి కూడా చర్చించేందుకు వేదికగా ఉంటుంది.

### మోదీ ప్రసంగం..

ఈ శిఖరాగ్ర సమావేశంలో ప్రధానంగా నైతిక, బాధ్యతాయుతమైన వినియోగంపై చర్చిస్తారు. ఈ సమ్మిట్‌లో భాగంగా ప్రధానమంత్రి మోదీ.. ఏఐ టెక్నాలజీ భవిష్యత్తులో అందించే అవకాశాలపై ప్రపంచ నాయకులతో కలిసి చర్చించనున్నారు. ప్రధాని మోదీ, ఫ్రెంచ్ అధ్యక్షుడు మాక్రాన్ ఇద్దరూ కూడా ఫోరంలో ప్రసంగిస్తారు. ఈ ఫోరం భారతదేశం, ఫ్రాన్స్ వ్యాపార రంగం మధ్య అనుసంధానాన్ని మరింత బలపరుస్తుంది. ప్రపంచ నాయకులు, టెక్నాలజీ ల సమావేశానికి సహ అధ్యక్షత వహించడం గౌరవంగా ఉందని ఈ సందర్భంగా ప్రధాని మోదీ అన్నారు.

### ఇటర్ వ్యవస్థ..

ఇటర్ సైట్ సందర్శన తర్వాత ప్రధాని మోదీ తన ఫ్రాన్స్ పర్యటన పూర్తవుతుంది. (అంతర్జాతీయ థర్మోన్యూక్లియర్ ఎక్స్‌పెరిమెంటల్ రియాక్టర్) ఒక ముఖ్యమైన ప్రాజెక్ట్. ఇది క్లీన్ న్యూక్లియర్ ఫ్యూజన్ ఎనర్జీని అభివృద్ధి చేసే లక్ష్యంతో రూపొందించబడింది. భారత్ ప్రాజెక్టులో కీలక భాగస్వామిగా ఉంది. ద్వారా ప్రపంచానికి సురక్షితమైన శక్తి వనరులను అందించేందుకు ఇరు దేశాలు కృషి చేస్తున్నాయి.

## రాబోయే నాలుగేళ్లలో 63లక్షల ఎయిడ్స్ మరణాలు!



**అనాథలవ్వనున్న 34 లక్షల చిన్నారులు**
**ఐరాస ఎయిడ్స్ విభాగం ఆందోళన**
**ట్రంప్ సాయం నిలిపివేయడమే కారణం!!**

ఎయిడ్స్ మహమ్మారి 2029కల్లా విశ్వరూపం చూపే ప్రమాదముందని ఐక్య రాజ్య సమితి(ఐరాస) ఎయిడ్స్ విభాగం ఆందోళన వ్యక్తం చేస్తోంది. అమెరికా ఇస్తున్న అంతర్జాతీయ సాయాన్ని తాత్కాలికంగా నిలిపివేస్తున్నట్లు అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తీసుకున్న నిర్ణయమే ఇందుకు కారణమని ఐరాస ఆరోపిస్తోంది.

మూడు దశాబ్దాలకు పైగా ఐరాస 160కి పైగా దేశాల్లో ఎయిడ్స్ నియంత్రణ కార్యక్రమాలను చేపడుతోంది. ఐరాసకు అమెరికా ఏటా పేదరిక నిర్మూలన, వ్యాధుల నిర్మూలన, మానవతాసాయానికి రూ.3,83,160 కోట్లను విరాళంగా అందజేస్తోంది. ఈ విరాళాలను యూఎసఎయిడ్ ఫండ్ నుంచి పంపిణీ చేస్తారు. ఈ ఎయిడ్‌లో పనిచేసే 13 వేల మంది సిబ్బందిని తొలగించడమే కాకుండా.. గ్రాంట్లపై 90 రోజుల పాటు తాత్కాలికంగా నిలిపివేస్తూ ట్రంప్ ఉత్తర్వులిచ్చారు. దాంతో.. యూఎన్‌ఎయిడ్స్‌కు అందే విరాళాలు కూడా నిలిచిపోయాయి. ఎయిడ్స్ కేసులు ఎక్కువగా ఉన్న ఇథియోపియా, ఉగాండా, మొజాంబిక్ వంటి దేశాలకు అమెరికా నుంచి ఏటా రూ.3,498 కోట్ల సాయం అందుతుందని, ఈ సాయం ఆగిపోతే.. ఎయిడ్స్ కేసులు ఏ స్థాయిలో పెరుగుతాయో ఊహించలేమని ఐరాస ఎయిడ్స్ విభాగం ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ విన్నీ బయాన్‌యిమా ఆందోళన వ్యక్తం చేశారు. "2029 కల్లా 63 లక్షల ఎయిడ్స్ మరణాలు సంభవిస్తాయి. కొత్తగా 87 లక్షల మంది ఎయిడ్స్ బారిన పడే ప్రమాదముందని అంచనా. అంతేకాదు.. ఎయిడ్స్ బాధితుల పిల్లలు సుమారు 34 లక్షల మంది అనాథలుగా మారుతారు" అని ఆమె ఆమె వాపోయారు. కాగా, యూఎసఎయిడ్‌కు నిధులను నిలిపివేయడానికి కారణాలను అమెరికా అధ్యక్షుడు ట్రంప్, టెస్లా అధినేత ఈలాన్ మస్క్ ఇప్పటికే పలు వేదికలపై వివరించారు. యూఎన్‌ఎయిడ్‌లో పనిచేస్తున్న వారు ఉగ్రవాదులు/తీవ్రవాదులకు సహకరిస్తున్నారని ఆరోపించారు. అందుకే.. ఆ సంస్థలో పనిచేస్తున్న వారిని తొలగించామన్నారు.

## కిడ్నీ ఆరోగ్యాన్ని కాపాడే 5 అద్భుతమైన డ్రింక్స్ ఇవి రోజూ తాగి చూడండి

శరీరంలో యూరిక్ యాసిడ్ ఎక్కువగా ఉండటం వల్ల కిడ్నీలో రాళ్లు, కిడ్నీ ఫెయిల్యూర్ వంటి సమస్యలు వస్తాయి. కాబట్టి ఇలాంటి తీవ్రమైన పరిస్థితులు రాకుండా ఉండాలంటే శరీరంలో యూరిక్ యాసిడ్ స్థాయిని నియంత్రించడం చాలా ముఖ్యం. యూరిక్ యాసిడ్ స్థాయిలను సహజంగా నియంత్రించడంలో సహాయపడే 5 ఆయుర్వేద డ్రింక్స్ గురించి ఇప్పుడు తెలుసుకుందాం.

### అల్లం-పసుపు టీ

ఈ రెండు సుగంధ ద్రవ్యాలు ఔషధ ప్రయోజనాల కోసం ఉపయోగిస్తారు. పసుపులో కర్కుమిన్ యాంటీ ఇన్ఫ్లమేటరీ యాంటీ ఆక్సిడెంట్స్ ఉంటాయి. అల్లంలో కూడా అనేక పోషకాలు పుష్కలంగా ఉన్నాయి. అల్లం-పసుపు టీ కిడ్నీ ఆరోగ్యానికి మంచిది. ఈ టీని తాగడం వల్ల యూరిక్ యాసిడ్ తగ్గి కీళ్ల నొప్పులు తగ్గుతాయి.

### గుమ్మడికాయ రసం

గుమ్మడికాయలో పోషకాలు అధికంగా ఉంటాయి. ప్యూరిన్లు తక్కువగా ఉంటాయి. అందువల్ల ఇది యూరిక్ యాసిడ్ స్ఫటికాల ప్రమాదాన్ని తగ్గించడంలో సహాయపడుతుంది.

### గిలోయ్ జ్యూస్

ఇది ఒక సాధారణ ఆయుర్వేద ఔషధం. ఇది యాంటీ ఇన్ఫ్లమేటరీ యాంటీఆక్సిడెంట్. ఇది నిర్విషీకరణ యూరిక్ యాసిడ్ నిర్వహణలో సహాయపడుతుంది.

### తేనె-నిమ్మ నీరు



నిమ్మకాయల్లో విటమిన్ సి పుష్కలంగా ఉంటుంది. ఇది అదనపు యూరిక్ యాసిడ్‌ను బయటకు పంపే యాంటీ ఆక్సిడెంట్. తేనెలో యాంటీ ఇన్ఫ్లమేటరీ గుణాలు ఉన్నాయి. ఇవి మంటను తగ్గించడంలో సహాయపడతాయి. ఉదయాన్నే ఖాళీ కడుపుతో ఈ నీటిని తాగడం వల్ల మొత్తం ఆరోగ్యానికి మేలు జరుగుతుంది.

### సెలెరీ రసం

ఆకుకూరల నీటిని క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల కిడ్నీలు శుభ్రపడతాయి. ఇది యూరిక్ యాసిడ్‌తో సహాయపడే శోథ నిరోధక లక్షణాలను కూడా కలిగి ఉంది. ఈ డ్రింక్స్ యూరిక్ యాసిడ్ స్థాయిలను నియంత్రించడానికి సహాయపడతాయి.



## చెల్లెలితో స్పీకర్ ఆన్ చేసి ఫోన్ సంభాషణ.. ఏకంగా రూ.18 వేల జరిమానా!

మన దేశంలో వాహనాలు, ఊరేగింపుల రణగొణ ధ్వనులు సర్వసాధారణంగా మారిపోయాయి. విసిగించేలా ఉన్న శబ్దాలు వింటూ ఏమీ చేయలేక అనేక మంది మౌనంగానే ఇబ్బంది పడుతుంటారు. శబ్ద కాలుష్యం విషయంలో ప్రభుత్వాలు ప్రజల్లో అవగాహన కల్పించేందుకు తమ వంతు ప్రయత్నాలు చేస్తున్నాయి. అయితే, ప్రజల్లో ఇంకా పూర్తి స్థాయి మార్పు రాకపోవడంతో శబ్దకాలుష్యం తప్పట్లేదు. అయితే, పాశ్చాత్య దేశాలు శబ్ద కాలుష్యం, బహిరంగ ప్రదేశాల్లో ప్రజల నడవడికి సంబంధించి ఎంత నిక్కచ్చిగా ఉంటాయో చెప్పే ఘటన ఒకటి తాజాగా వెలుగులోకి వచ్చింది (%ఎఱతీఝశ్రీ) వామ్మో.. కుంభమేళాకు ఇంత క్రేజా.. సీటు దొరక్క రైలు ఇంజన్‌లోకి ఎక్కేసిన ప్రయాణికులు! ఫ్రాన్స్‌లో ఈ ఘటన వెలుగు చూసింది. డేవిడ్ అనే వ్యక్తి నాంటెస్ రైల్వే స్టేషన్‌లో తన సోదరితో స్పీకర్ ఆన్ చేసి ఫోనులో మాట్లాడం ప్రారంభించారు. ఈ క్రమంలో రైల్వే అధికారి ఒకరు సమీపించి స్పీకర్ ఆన్ చేయకుండా మాట్లాడాలని తెలిపాడు. లేకపోతే జరిమానా విధించాల్సి వస్తుందని హెచ్చరించాడు. ఇది విని డేవిడ్ కాస్త తికమక పడ్డాడు. సదరు అధికారి జోక్ చేస్తున్నాడని అనుకున్నాడు. స్పీకర్ ఆన్ చేసి మాట్లాడంపై కూడా ఆంక్షలు ఉన్నట్టు అతడు గతంలో ఎప్పుడూ వినలేదు. దీంతో, అధికారి హెచ్చరికను లైట్ తీసుకున్నాడు. యథాప్రకారం, తన సోదరితో కాల్ కొనసాగించాడు. ఇది చూసిన అధికారికి కోపం నషాళానికి అంటింది. వెంటనే మరో ఆలోచన లేకుండా డేవిడ్ వద్దకు వచ్చి ఏకంగా 150 యూరోల చలానా విధించాడు. ఆ మేరకు రిసీట్ కూడా ఇచ్చాడు. దీంతో, షాకవ్వడం డేవిడ్ వంతయ్యింది. అయితే, ఈ జరిమాన టైం ప్రకారం చెల్లించకపోవడంతో అది 200 యూరోలకు పెరిగింది. ఇలాగైతే లాభం లేదనుకున్న డేవిడ్ విషయాన్ని కోర్టులో తేల్చుకునేందుకు డిసైడ్ అయ్యాడు. ఈ మేరకు ఓ లాయర్ సాయం కూడా తీసుకున్నాడు. అయితే, స్మార్ట్ వినియోగం పెరిగిన నేపథ్యంలో శబ్ద కాలుష్యానికి సంబంధించి పలు దేశాల్లో నిబంధనలు మారుతున్నాయని నిపుణులు చెబుతున్నారు. స్పీకర్ ఆన్ చేసి వీడియోలు చూడటం లేదా ఇతరులతో ఫోన్‌లో మాట్లాడటం కొన్ని ప్రాంతాల్లో అస్సలు అనుమతించట్లేదని కొందరు చెబుతున్నారు. మన వ్యక్తిగత విషయాలు బిగ్గరగా మాట్లాడితే శబ్దకాలుష్యంతో పాటు ఇతరులకు ఇబ్బందికరంగా ఉంటుందని చెబుతున్నారు.

## భారత్‌లో ప్రపంచంలోనే అతి పొడవైన, అత్యంత శక్తివంతమైన హైడ్రోజన్ రైలు



మన భారత రైల్వేలో సరికొత్త ట్రైన్స్ అందుబాటులోకి వస్తున్నాయి. అత్యంత శక్తివంతమైన రైళ్లను పట్టాలపై ప్రవేశపెడుతోంది కేంద్రం. ప్రయాణికులకు మెరుగైన ప్రయాణాన్ని అందించేందుకు ఎన్నో రైళ్లను తీసుకురాగా, ఇప్పుడు హైడ్రోజన్ రైలును అందుబాటులోకి తేనుంది. హైడ్రోజన్ రైలు పూర్తిగా కాలుష్య రహిత రవాణా వాహనం. ప్రపంచంలోనే అత్యంత పొడవైన, శక్తివంతమైన హైడ్రోజన్ రైలును ప్రారంభించేందుకు భారత రైల్వేలు సన్నాహాలు చేస్తున్నాయి. ఈ రైళ్లను చెన్నైలోని ఇంటిగ్రల్ కోచ్ ఫ్యాక్టరీలో తయారు చేస్తున్నారు. త్వరలో ట్రయల్ ఆపరేషన్‌లో ఉంచనున్నారు. కేంద్ర రైల్వే మంత్రి డా. అశ్విని వైష్ణవ్ వారాంతంలో రాజ్యసభకు లిఖితపూర్వకంగా దీని గురించి సమాచారాన్ని పంచుకున్నారు. హైడ్రోజన్ రైలు పూర్తిగా కాలుష్య రహిత రవాణా వాహనం. ఈ రైలు ఇంజిన్‌ను భారత రైల్వేల పరిశోధన రూపకల్పన, ప్రమాణాల సంస్థ పూర్తిగా దేశీయంగా నిర్మించింది. భారతదేశపు మొట్టమొదటి హైడ్రోజన్ రైలును జింద్, సోనెపట్ సెక్షన్‌లోని 89 కి.మీ మార్గంలో పరీక్షించనున్నారు. జర్మనీ, చైనా, ఫ్రాన్స్, బ్రిటన్ తర్వాత హైడ్రోజన్ రైలును అభివృద్ధి చేసిన ఏకైక దేశం భారతదేశం. అయితే, పైన పేర్కొన్న దేశాలలోని హైడ్రోజన్ రైళ్లు 500 నుండి 600 హార్స్‌పవర్ సామర్థ్యాన్ని మాత్రమే కలిగి ఉంటాయి. భారతదేశ హైడ్రోజన్ రైలు సామర్థ్యం 1,200. ఇది ప్రపంచంలోనే అతి పొడవైన హైడ్రోజన్ రైలు అని చెబుతారు.

**హైడ్రోజన్ రైళ్లు ఎలా పని చేస్తాయి?**

హైడ్రోజన్ రైళ్లలో ఇంధన కణాలు అమర్చబడి ఉంటాయి. ఇక్కడ, హైడ్రోజన్, ఆక్సిజన్ రెండూ కలిసినప్పుడు విద్యుత్ ఉత్పత్తి అవుతుంది. ఈ విద్యుత్తు మోటారుకు శక్తినిచ్చి రైలును కదిలిస్తుంది. ఈ ప్రక్రియలో కాలుష్యం బయటకు రాదు. నీరు ఒక ఉప ఉత్పత్తి. డీజిల్‌తో నడిచే రైలుతో పోలిస్తే దీని శబ్ద కాలుష్యం కూడా తక్కువ. అందువలన హైడ్రోజన్ రైలు దృష్టిని ఆకర్షిస్తుంది. ఇంధనం నింపడానికి ఎక్కువ సమయం పట్టదు. 20 నిమిషాల్లో ఇంధనం నింపుకుంటే 18 గంటలు ప్రయాణిస్తుందని నిపుణులు చెబుతున్నారు.

## మీ జీతం ప్యాకేజీ రూ.14 లక్షలు ఉన్నా.. జీరో ట్యాక్స్.. ఎలాగో తెలుసా?




ఒకవైపు దేశంలో కొత్త ఆదాయపు పన్ను చట్టాన్ని తీసుకురావడానికి పని జరుగుతుండగా, మరోవైపు బడ్జెట్ 2025లో, ప్రభుత్వం కొత్త పన్ను విధానంలో రూ. 12 లక్షల ఆదాయాన్ని పన్ను రహితంగా చేసింది. అయితే, అనేక భిన్నమైన లెక్కలు వెలువడ్డాయి. అటువంటి పరిస్థితిలో జీతం పొందే వ్యక్తులు తమ జీతం ప్యాకేజీ రూ. 14 లక్షల కంటే ఎక్కువగా ఉన్నప్పటికీ, వారి పన్ను జీరో. ఉద్యోగాలలో కంపెనీలు ఉద్యోగులకు %జుజ%ని అందిస్తాయి. ఇందులో మీ జీతంతో పాటు, కంపెనీ మీ కంపెనీకి అయ్యే ఖర్చులో ?సహకారం, బీమా, గ్రాట్యుటీ మొదలైన వాటిపై చేసే ఖర్చును కూడా చేర్చుతుంది. ఈ విధంగా మీ మొత్తం జీతం ప్యాకేజీ తెలుస్తుంది.

**ఆదాయపు పన్నును ఇలా లెక్కిస్తారు**

మీరు గరిష్ట ఆదాయపు పన్నును ఎలా ఆదా చేసుకోవాలో తెలుసుకోవాలనుకుంటే, మీ లో కి కంపెనీ చేసే సహకారం మీ ప్రాథమిక జీతంలో 12 శాతం అని మీరు తెలుసుకోవాలి. మీ బేసిక్ సాలరీ మీ మొత్తం జీతంలో దాదాపు 50 శాతానికి సమానం. అటువంటి పరిస్థితిలో మీ రూ. 14 లక్షల కంటే కొంచెం ఎక్కువ, అంటే దాదాపు రూ. 14.65 లక్షలు అని అనుకుందాం. ఇందులో, మీ కంపెనీ కి 12 శాతం వాటా దాదాపు రూ. 87,900 అవుతుంది. దీనిపై మీరు ఎలాంటి పన్ను చెల్లించాల్సిన అవసరం లేదు. దీనితో పాటు, మీ కంపెనీ %చీూ% సహకారాన్ని కూడా అందించినట్లయితే, అది మీ ప్రాథమిక జీతంలో 14 శాతానికి సమానంగా ఉంటుంది. ఈ విధంగా, ప్రతి సంవత్సరం మీ రూ. 1.02 లక్షల ఆదాయం కూడా పన్ను రహితంగా మారుతుంది. అదనంగా, జీతం పొందే తరగతికి రూ. 75,000 ప్రామాణిక మినహాయింపు ప్రయోజనం కూడా లభిస్తుంది. ఈ క్లెయిమ్‌లు, తగ్గింపుల తర్వాత మీ పన్ను విధించదగిన ఆదాయం రూ. 11.99 లక్షలు అవుతుంది. ఇంత ఆదాయంపై, మీరు ఆదాయపు పన్ను చట్టంలోని సెక్షన్ 87 కింద పన్ను రాయితీ పొందుతారు. మీ పన్ను బాధ్యత సున్నాగా ఉంటుంది.

**ఆదాయపు పన్ను చట్టం మారబోతోంది:** దేశంలో త్వరలో కొత్త ఆదాయపు పన్ను చట్టాన్ని ప్రవేశపెడతామని ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ తన బడ్జెట్ ప్రసంగంలో ప్రకటించారు. ఇది గత బడ్జెట్‌లో ప్రభుత్వం చేసిన ప్రకటనకు అనుగుణంగా ఉంది. దేశంలో ఆదాయపు పన్ను చట్టాన్ని సరళీకృతం చేయడానికి, పునరుద్ధరించడానికి ఒక కమిటీని ఏర్పాటు చేశారు. దాని సిఫార్సుల ఆధారంగా ప్రభుత్వం ఈ బడ్జెట్ సమావేశాల్లో కొత్త ఆదాయపు పన్ను బిల్లును ప్రవేశపెట్టబోతోంది. ఆదాయపు పన్ను చట్టాన్ని సరళీకృతం చేయడమే ప్రభుత్వ లక్ష్యం.

## పీఎఫ్ ఖాతా ఉన్నవారికి అలెర్ట్.. మరో వారం రోజులే ఆ గడువు



భారతదేశంలోని ఉద్యోగులకు ఆర్థిక భరోసా కల్పించేందుకు కేంద్రం ఎంప్లాయి ప్రావిడెంట్ ఫండ్ ద్వారా ప్రత్యేక చర్యలు తీసుకుంది. పీఎఫ్ ద్వారా ఉద్యోగి ప్రాథమిక జీతంలో 12 శాతం, అలాగే యజమాని కూడా అంతేమొత్తంలో ఇచ్చే వాటాతో కలిపి పీఎఫ్ ఖాతాలో పొదుపు చేస్తూ ఉంటారు. అయితే మారుతున్న టెక్నాలజీ ప్రకారం ఈపీఎఫ్ఓ ఖాతాదారులకు మెరుగైన సేవలను అందించేందుకు చర్యలు తీసుకుంది. దీనికి అనుగుణంగా యూనివర్శల్ అకౌంట్ నంబర్(యూఏఎన్) ద్వారా ఒక వ్యక్తి ఒకే పీఎఫ్ అకౌంట్ ఉండేలా చర్యలు తీసుకుంది. అలాగే యూఏఎన్ ద్వారా నగదు విత్ డ్రా సేలను కూడా సులభతరం చేసింది. ఈ నేపథ్యంలో కొంత మంది ఖాతాదారులు యూఏఎన్ నంబర్ యాక్టివేషన్‌లో అలసత్వం చూపుతున్నారు. ఇలాంటి వారికి ఈపీఎఫ్ఓ షాక్ ఇచ్చింది. ఫిబ్రవరి 15లోపు యూఏఎన్‌ను యాక్టివేట్ చేసుకోకపోతే ఈపీఎఫ్‌లో కొన్ని సేవలు వారికి వర్తించవని పేర్కొంది. యూనివర్సల్ అకౌంట్ నంబర్ యాక్టివేట్ చేసుకోవడానికి గడువును ఫిబ్రవరి 15 వరకు మాత్రమే ఈపీఎఫ్ఓ ప్రతినిధులు చెబుతున్నారు. ఈపీఎఫ్ఓ ఫిబ్రవరి 2, 2025 నాటి తన సర్క్యులర్లో యూఏఎన్ యాక్టివేషన్‌తో పాటు ఆధార్ సీడింగ్ కోసం ఫిబ్రవరి 15 తర్వాత ఎలాంటి పొడగింపులు ఉండవని ఖాతాదారులు ఈ విషయాన్ని గమనించాలని పేర్కొంది. ముఖ్యంగా ఈపీఎఫ్ఓ ఈఎల్ఐ స్కీమ్ ప్రయోజనాలను పొందడానికి యూఏఎన్ యాక్టివేషన్‌తో పాటు ఆధార్ లింక్ చేయడం చాలా ముఖ్యమని నిపుణులు చెబుతున్నారు. యూఏఎన్ అంటే ఈపీఎఫ్ఓ కేటాయించే ఒక ప్రత్యేకమైన 12 అంకెల సంఖ్య. ఇది ప్రావిడెంట్ ఫండ్ ఖాతాలను నిర్వహించడానికి అవసరం. ఇది వివిధ యజమానుల నుంచి అన్ని ఈపీఎఫ్ ఖాతాలను ఒకే ఖాతాలోకి లింక్ చేస్తుంది. ముఖ్యంగా ఉద్యోగాలు మారేటప్పుడు నిధులను సులభంగా బదిలీ చేయడంలో సహాయపడుతుంది. యూఏఎన్‌ను జనరేట్ చేయడానికి పాన్ కార్డ్, ఆధార్ కార్డ్, గుర్తింపు రుజువు (పాస్‌పోర్ట్, ఓటరు ఐడీ, డ్రైవింగ్ లైసెన్స్ వంటి వాటితో పాటు చిరునామా రుజువు, బ్యాంక్ ఖాతా వివరాలు మొదలైనవి అవసరం అవుతాయి. 2024 బడ్జెట్‌లో ప్రవేశ పెట్టిన ఎంప్లాయీ లింక్డ్ ఇన్సెంటివ్ (ఈఎల్ఐ) పథకాలు ఉపాధిని పెంచడం లక్ష్యంగా పెట్టుకున్నాయి. ముఖ్యంగా యజమానులతో పాటు ఉద్యోగులు ఇద్దరికీ ప్రయోజనాలను అందిస్తాయి. ప్రయోజనాలను పొందడానికి ఈపీఎఫ్ఓ నమోదు కావాల్సి ఉంటుంది. ప్రస్తుతం మూడు ఎంప్లాయీ లింక్డ్ ఇన్సెంటివ్ (ఈఎల్ఐ) పథకాలు ఉన్నాయి. స్కీమ్ ఏ మొదటిసారి ఉద్యోగులకు వర్తిస్తుంది, స్కీమ్ బీ తయారీ రంగానికి, స్కీమ్ సీ యజమానులకు మద్దతు అందిస్తుంది.

## బ్యాంకుల్లో మూలుగుతున్న రూ.78 వేల కోట్ల అన్ క్లెయిమ్డ్ మనీ.. ఇంతకీ ఎవరి సొమ్ము..?



వెబ్‌సైట్‌ట్లో ఎక్కడైనా మీకు సంబంధించి, లేదా మీ కుటుంబ సభ్యులు సంబంధించి ఏదైనా అన్ క్లెయిమ్డ్ అమౌంట్ కనిపిస్తే అక్కడే కనిపించే ఆప్షన్ ద్వారా ఆ బ్యాంకును సంప్రదించి మీ డబ్బును పొందొచ్చు. ఇప్పుడే పరీక్షించుకోండి.. మీ డబ్బు ఏమైనా ఈ 78 వేల కోట్లలో ఉందేమో..! దేశంలోని వివిధ బ్యాంకుల వద్ద వేల కోట్ల రూపాయలు నిరుపయోగంగా ఉంది. అంటే ఈ డబ్బుకు హక్కుదారుడు లేడు. దేశంలోని ఎనిమిది రాష్ట్రాల్లో అత్యధికంగా క్లెయిమ్ చేయని డబ్బు నిల్వలు పేరుకుపోయాయి. దీంతో తాజాగా రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (%=దీ×%) ఈ విషయంలో ఒక ప్రచారాన్ని ప్రారంభిస్తోంది, తద్వారా ఖాతాదారులను గుర్తించి, క్లైమ్ చేసుకునే అవకాశాన్ని కల్పిస్తోంది. భారత ప్రజలకు రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఒక బంపర్ ఆఫర్ ఇచ్చింది. ఎవరు తీసుకుని చేయని ఒకవేళ కోట్ల డబ్బును క్లైమ్ చేసుకోమంటూ పిలుపునిచ్చింది. భారత పౌరులు ఈ డబ్బును తిరిగి పొందే అవకాశం ఉంటుంది. అసలు ఏంటి ఈ అన్ క్లెయిమ్డ్ మనీ చాలామంది ఫిక్స్‌డ్ డిపాజిట్లు చేసి ఆది క్లైమ్ చేయకుండానే చనిపోతారు. కుటుంబ సభ్యులకు కూడా ఆ ఫిక్స్‌డ్ డిపాజిట్ల విషయం కొన్నిసార్లు తెలియకుండా ఉంటుంది. ఇక కొంతమంది రకరకాలుగా బ్యాంకుల్లో స్కీముల రూపంలో డబ్బులు కట్టి మధ్యలో వదిలేస్తారు. ఇంకా కొంతమంది బ్యాంక్ అకౌంట్లు క్లోజ్ చేయకుండా అలాగే వదిలేస్తారు. కానీ అందులో ఎంతో కొంత నగదు ఉండి ఉంటుంది. ఉద్యోగాలు చేసేవారైతే కంపెనీ మారినప్పుడల్లా కొత్త బ్యాంక్ అకౌంట్ ఓపెన్ చేయాల్సి ఉంటుంది. పాత బ్యాంక్ అకౌంట్ కి ఎంతో కొంత డిపాజిట్ చెల్లించి ఉంటారు. కానీ సరైన పద్ధతిలో బ్యాంక్ అకౌంట్ క్లోజ్ చేయని కారణంగా ఆ డిపాజిట్ అక్కడే ఉండిపోతుంది. ఇంకొంతమంది బ్యాంకులో లాకర్లు తీసుకొని దానికి ఫిక్స్ డిపాజిట్ చేసి అలాగే మర్చిపోతారు. ఇలా చాలా రకాలుగా ప్రజల డబ్బు బ్యాంకుల్లో 78 వేల కోట్ల రూపాయలు ఉండిపోయాయి. తాజాగా ఈ సొమ్మునంత లెక్కకట్టిన రిజర్వ్ బ్యాంక్ ఆ డబ్బుకు సంబంధించిన యజమానుల వివరాలను అధికారిక వెబ్‌సైట్‌లో పొందుపరిచింది. వివిధ బ్యాంకుల్లో జమ చేసిన ఈ అన్‌క్లెయిమ్ చేయని మొత్తం సంవత్సరం తర్వాత సంవత్సరం పెరుగుతోంది. 2021 ఆర్థిక సంవత్సరంలో ఈ సంఖ్య రూ.39,264 కోట్లు ఉంటే 2022 ఆర్థిక సంవత్సరంలో ఇది రూ.48,262 కోట్లకు పెరిగింది. ప్రస్తుతం ఇది కాస్తా 78 వేల కోట్ల రూపాయలు చేరింది. తన ప్రచారం కింద, బ్యాంకుల్లో గరిష్ట మొత్తంలో డబ్బు జమ అయ్యే ఎనిమిది రాష్ట్రాలపై రిజర్వ్ బ్యాంక్ ఫోకస్ పెట్టింది. కేంద్ర బ్యాంకు వార్షిక నివేదిక ప్రకారం, క్లెయిమ్ చేయని డబ్బులో ఎక్కువ భాగం తెలంగాణ తోపాటు ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, పంజాబ్, గుజరాత్, మహారాష్ట్ర, బెంగాల్, కర్ణాటక, బీహార్‌లోని బ్యాంకుల్లో ఉంది. ఈ నేపథ్యంలోనే క్లైయిమ్ చేయని డిపాజిట్లకు సంబంధించి రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కీలక మార్గదర్శకాలు జారీ చేసింది.

**ఆ డబ్బును ఎలా క్లెయిమ్ చేయాలి**

సింపుల్‌గా కింద ఉన్న ఆర్‌బీఐ వెబ్‌సైట్ లింక్‌ను క్లిక్ చేస్తే మీకు విషయం సగం అర్థమవుతుంది. https://udgam.rbi.org.in/unclaimed-deposits/#/login. ఈ వెబ్‌సైట్ లో మీ మొబైల్ నెంబర్ ఓటిపి ద్వారా ముందుగా రిజిస్టర్ చేసుకోవాలి. ఆ తర్వాత మీ పూర్తి పేరు, పాన్ నెంబర్ ఇచ్చి మీకు సంబంధించిన డబ్బులేమైనా బ్యాంకుల్లో ఉండిపోయాయని చెక్ చేసుకునే అవకాశం ఉంది. మీ డబ్బులు మాత్రమే కాదు మీ తాతలు, ముత్తాతలు ఎవరైనా ఫిక్స్‌డ్ డిపాజిట్లు చేసి మీకు తెలియకుండా అలాగే బ్యాంకుల్లో మీ డబ్బు మూలుగుతుందేమో కూడా చూసుకోవచ్చు. అయితే అప్పట్లో తాతలకు, ముత్తాతలకు పాన్ కార్డు లేదు కదా అనే అనుమానం మీకు రావచ్చు. అందుకే రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా పాన్ కార్డుతో పాటు, ఓటర్ ఐడి కార్డ్, డ్రైవింగ్ లైసెన్స్, పాస్‌పోర్ట్ నెంబర్ ఇలా ఏదో ఒక ఆధారం ద్వారా ఆ వ్యక్తి డిపాజిట్లకు సంబంధించిన వివరాలను ఇస్తుంది. అయితే ఇది కేవలం బ్యాంకుల్లో బ్లాక్ అయిన అన్ క్లెయిమ్డ్ మనీ గురించి మాత్రమే వర్తిస్తుంది. ఇలా వెబ్‌సైట్‌ట్లో ఎక్కడైనా మీకు సంబంధించి, లేదా మీ కుటుంబ సభ్యులు సంబంధించి ఏదైనా అన్ క్లెయిమ్డ్ అమౌంట్ కనిపిస్తే అక్కడే కనిపించే ఆప్షన్ ద్వారా ఆ బ్యాంకును సంప్రదించి మీ డబ్బును పొందొచ్చు. ఇప్పుడే పరీక్షించుకోండి.. మీ డబ్బు ఏమైనా ఈ 78 వేల కోట్లలో ఉందేమో..!

## రూ.86 వేలు దాటిన బంగారం ధర హైదరాబాద్‌లో ఎంతో తెలుసా



ప్రతి రోజు బంగారం ధరల్లో మార్పులు చోటు చేసుకుంటాయి. ఒక రోజు తగ్గితే మరో రోజు పెరుగుతుంటుంది. తాజాగా ఫిబ్రవరి 10వ తేదీన దేశీయంగా బంగారం ధరలు స్వల్పంగా తగ్గుముఖం పట్టాయి. 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.79,440 ఉండగా, అదే 24 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.86,660 వద్ద ఉంది. ఈ ధరలు ఉదయం 6 గంటలకు నమోదైనవి మాత్రమే. రోజులో పెరగవచ్చు.. తగ్గవచ్చు..లేదా స్థిరంగా కొనసాగవచ్చు. ఆయా ప్రాంతాలను బట్టి బంగారం ధరల్లో తేడా ఉండవచ్చని గుర్తించుకోండి.

**దేశంలోని ప్రధాన నగరాల్లో బంగారం ధరలు:**

ఢిల్లీలో 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.79,590 ఉండగా, 24 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.86,810 వద్ద ఉంది.

ముంబైలో 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.79,440 ఉండగా, 24 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.86,660 వద్ద ఉంది.

చెన్నైలో 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.79,440 ఉండగా, 24 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.86,660 వద్ద ఉంది.

హైదరాబాద్‌లో 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.79,440 ఉండగా, 24 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.86,660 వద్ద ఉంది.

కోల్‌కతాలో 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.79,440 ఉండగా, 24 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.86,660 వద్ద ఉంది.

బెంగళూరులో 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.79,440 ఉండగా, 24 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.86,660 వద్ద ఉంది.

విజయవాడలో 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.79,440 ఉండగా, 24 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.86,660 వద్ద ఉంది.

కేరళలో 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.79,440 ఉండగా, 24 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.86,660 వద్ద ఉంది.

ఇక వెండి విషయానికొస్తే.. ఇక్కడ కూడా స్వల్పంగా తగ్గింది. ప్రస్తుతం కిలో వెండి ధర రూ.99,400 వద్ద ఉంది. అయితే కొన్ని రాష్ట్రాల్లో మాత్రం లక్ష రూపాయలకుపైనే ఉంది. చెన్నై, హైదరాబాద్, కేరళ ప్రాంతాల్లో రూ.1 లక్ష 6,900 ఉంది.

బడ్జెట్‌కు ముందే బంగారం ఎందుకు ఖరీదైనది?

బడ్జెట్‌కు ముందు బంగారం, వెండి ధరలు వేగంగా పెరుగుతున్నాయి. ఇన్వెస్టర్లు, సాధారణ కొనుగోలుదారుల నుంచి డిమాండ్ పెరగడంతో బంగారం ధరలు పెరుగుతున్నాయి. ముఖ్యంగా అంతర్జాతీయ మార్కెట్‌లో అస్థిరత మరియు అమెరికన్ విధానాల కారణంగా, ప్రజలు సురక్షితమైన పెట్టుబడిగా బంగారం కొనుగోలును పెంచుతున్నారు. దీని కారణంగా దాని ధర నిరంతరం పెరుగుతోంది. వడ్డీరేట్లను తగ్గించడంతోపాటు ప్రపంచ మార్కెట్‌లో అనిశ్చితి కొనసాగితే బంగారం, వెండి ధరలు మరింత పెరిగే అవకాశం ఉందని నిపుణులు చెబుతున్నారు. అలాగే, వివాహాలు మరియు పండుగ సీజన్లలో వారి డిమాండ్ ఎక్కువగా ఉండవచ్చు, దీని కారణంగా ధరలు అధిక స్థాయిలో ఉండవచ్చు.

భారతదేశంలో బంగారం ధర వేర్వేరు నగరాల్లో మారుతూ ఉంటుంది. ఎందుకంటే దేశంలో బంగారం కోసం ఒకే రేటు ఇంకా నిర్ణయించలేదు. ఆయా ప్రాంతాల ట్యాక్స్‌ను బట్టి మార్పులు ఉంటాయని గుర్తించుకోండి. వివిధ రాష్ట్రాలు, నగరాల స్థానిక పన్నులు, ఆభరణాల తయారీ ఛార్జీలు కాకుండా, మరికొన్ని అంశాలు కూడా బంగారం ధరను ప్రభావితం చేస్తాయి. సాధారణంగా దక్షిణాది నగరమైన చెన్నైలో బంగారం ధరలు వేగంగా పెరుగుతాయి లేదా తగ్గుతాయి. ఏ దేశంలో అత్యంత చౌకైన బంగారం లభిస్తుందో మీకు తెలుసా?

యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్‌లోని దుబాయ్‌లోని దియారాను బంగారు నగరం అని పిలుస్తారు. బంగారు షాపింగ్ కేంద్రంగా పరిగణిస్తారు. ప్రపంచంలోనే అత్యంత చౌకైన బంగారం ఇక్కడ లభిస్తుందని నమ్ముతారు.

## మోదీ సర్కార్ అద్భుత విజయం మరో చరిత్ర సృష్టించబోతున్న భారత్



భారతదేశ ఎగుమతులు గణనీయంగా పెరుగుతున్నాయి. ఎగుమతుల్లో చరిత్ర సృష్టించేందుకు సిద్ధమవుతోంది. 2024-25 ఆర్థిక సంవత్సరంలో భారత్ రికార్డు స్థాయిలో 800 బిలియన్ డాలర్లను సాధిస్తుందని వాణిజ్య, పరిశ్రమల మంత్రి పియూష్ గోయల్ అన్నారు. ఇది దేశ ఆర్థిక వ్యవస్థకు మంచి సంకేతమన్నారు. ఎగుమతుల పరంగా భారతదేశం చరిత్ర సృష్టించే దిశగా పయనిస్తోంది. ఈ విషయంలో వాణిజ్య, పరిశ్రమల మంత్రి పియూష్ గోయల్ సమాచారం ఇచ్చారు. 2024-25 ఆర్థిక సంవత్సరంలో భారత ఎగుమతులు తొలిసారిగా రికార్డు స్థాయిలో 800 బిలియన్ డాలర్లకు చేరువలో ఉంది. జూన్ 2025 తో ముగిసే ఆర్థిక సంవత్సరంలో భారతదేశంలో ఉల్లిపాయ, టమోటా, బంగాళాదుంపల ఉత్పత్తి పెరుగుతుందని భావిస్తున్న సమయంలో కేంద్ర ప్రభుత్వం ఈ సమాచారాన్ని అందించింది. భారత ఎగుమతులు పెరుగుతున్నాయని వాణిజ్య, పరిశ్రమల మంత్రి పియూష్ గోయల్ రాజ్యసభకు తెలిపారు. గత నాలుగు సంవత్సరాలలో ఎగుమతుల్లో మంచి పెరుగుదల నమోదు చేసింది. ఈ సంవత్సరం కూడా పెరుగుదల కొనసాగుతుంది. "భారతదేశ చరిత్రలో తొలిసారిగా, మన ఎగుమతులు 800 బిలియన్ డాలర్లను దాటుతాయి" అని గోయల్ ప్రశ్నోత్తరాల సమయంలో అన్నారు. కాంగ్రెస్ నాయకుడు రాజీవ్ శుక్లా అడిగిన ప్రశ్నకు సమాధానంగా, భారతదేశ ఎగుమతులు పెరుగుతున్నాయని స్పష్టం చేశారు. విదేశీ మారక నిల్వలు పడిపోవడంపై ఉన్న ఆందోళనలను గోయల్ తోసిపుచ్చారు. చాలా నెలలుగా ఇది స్థిరంగా 600 బిలియన్ డాలర్లపైన ఉందని ఆయన అన్నారు. అయితే, దేశీయ కొరత, అధిక డిమాండ్ కారణంగా కొన్ని దిగుమతులు అవసరమని మంత్రి అన్నారు. దిగుమతుల పెరుగుదల ఆర్థిక వ్యవస్థకు మంచి సంకేతం. దేశీయ వినియోగం పెరగడమే దీనికి కారణం. దిగుమతి చేసుకున్న వస్తువులలో పెట్రోలియం ఉత్పత్తులు, కోకింగ్ బొగ్గు, పప్పుధాన్యాలు, తినదగిన నూనెలు ఉన్నాయన్నారు. 'ఉత్పత్తి యూనిట్లను ఏర్పాటు చేసి ప్రారంభించడానికి కొన్ని సంవత్సరాలు పడుతుంది. ఈ కాలంలో, దిగుమతులు స్పష్టంగా పెరుగుతాయి. ఒక ప్రాంతంలో దిగుమతులు పెరిగినప్పుడు, పరిశ్రమలు ఆ ప్రాంతం వైపు ఆకర్షితులవుతాయి. దీనివల్ల ఉపాధి పెరుగుతుంది. పెట్టుబడి కూడా పెరుగుతుంది. 2025-26 బడ్జెట్ మధ్యతరగతికి పన్ను ఉపశమనం కల్పించడం ద్వారా వినియోగ వ్యయాన్ని కూడా పెంచిందని కేంద్ర మంత్రి తెలిపారు. రాజ్యసభలో ఎగుమతుల అద్భుతమైన పనితీరును పియూష్ గోయల్ వివరించారు. దిగుమతులు పెరగడానికి గల కారణాలను కూడా ఆయన వివరించారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం కూడా ఎగుమతుల వేగం చెక్కుచెదరకుండా ఉంటుందని ఆయన హామీ ఇచ్చారు. అదే సమయంలో, 2024-25లో ఉల్లిపాయలు, టమోటా, బంగాళాదుంపలు సహా అనేక ఉద్యానవన పంటల ఉత్పత్తి పెరుగుతుందని వ్యవసాయ మంత్రిత్వ శాఖ తెలిపింది. ఉల్లిపాయ ఉత్పత్తిలో గరిష్ట పెరుగుదల 19% ఉంటుంది. దీనితో పాటు, పండ్లు, తోటల పంటలు మరియు సుగంధ ద్రవ్యాల ఉత్పత్తి కూడా పెరుగుతుంది. అయితే, మొత్తం సాగు విస్తీర్ణం గత సంవత్సరం కంటే కొంచెం తక్కువగా ఉంది. ఉల్లిపాయల విషయానికొస్తే, ఈ సంవత్సరం దాని ఉత్పత్తి 288.77 లక్షల టన్నులుగా ఉంటుందని అంచనా. ఇది గత సంవత్సరం 242.67 లక్షల టన్నుల కంటే చాలా ఎక్కువ. టమోటా ఉత్పత్తి కూడా 215.49 లక్షల టన్నులుగా అంచనా వేశారు. బంగాళాదుంప ఉత్పత్తి 595.72 లక్షల టన్నులకు చేరుకుంటుంది. పండ్లలో, మామిడి, ద్రాక్ష, అరటి మంచి ఉత్పత్తి కారణంగా మొత్తం పండ్ల ఉత్పత్తి 1132.26 లక్షల టన్నులుగా ఉంటుందని అంచనా. తోటల పంటల ఉత్పత్తి 179.37 లక్షల టన్నులుగా, సుగంధ ద్రవ్యాల ఉత్పత్తి 119.96 లక్షల టన్నులుగా అంచనా వేశారు. వెల్లుల్లి, పసుపు ఉత్పత్తిలో కూడా పెరుగుదల నమోదైంది. మొత్తంమీద, ఉద్యానవన ఉత్పత్తి 2024-25లో 362.09 మిలియన్ టన్నులకు చేరుకుంటుందని అంచనా, ఇది గత సంవత్సరం కంటే 2.07% ఎక్కువ. అయితే, సాగు విస్తీర్ణం గత సంవత్సరం 29.09 మిలియన్ హెక్టార్ల నుండి ఈ సంవత్సరం 28.84 మిలియన్ హెక్టార్లకు తగ్గింది.

printed , published and owned by DR.B.ANILKUMAR ,@ 407 THARNAKA , HYDERABAD , Telangana state.published at DAIWIK PUBLICATIONS pvt.ltd.printed at SNEHITHA PRINTERS H.NO : 2-6 , Warangal Dist.Telangana state ,EDITOR DR.B.ANILKUMAR ,RNI NO TELTEL/2021/ 81079 , cell : 7702866885 ,vijethatelugudaily@gmail.com